జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




కృష్ణ | శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 22 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ఒక కప్పు టీ కంటే ఎక్కువ తీసుకున్నట్టు నిరూపిస్తే ఏ చర్యకైనా సిద్ధం

- పరిశ్రమలకు భూ కేటాయింపులపై శాసనమండలిలో వాడీవేడి చర్చ
- విశ్వసనీయత ఉన్న 5 కంపెనీలకే 99 పైసలకు భూములిచ్చామన్న మంత్రి లోకేశ్
- విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ
- ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని వైసీపీకి హితవు
- పారిశ్రామికవేత్తల నుంచి కప్ టీ, కేక్ తప్ప ఏమీ తీసుకోలేదని వెల్లడి

**అమరావతి**

"నాపై విమర్శలు చేయాలనుకుంటే ఒక్క విషయంలో చేయవచ్చు. టాటా సన్స్ ఛైర్మన్‌ను కలిసినప్పుడు ఆయన బాంబే హౌస్‌లో ఒక కప్పు టీ ఇచ్చారు. దావోస్‌లో నా పుట్టినరోజున కాగ్నిజెంట్ వారు ఒక కేక్ ఇచ్చారు. అంతకుమించి - మిగతా3లో

## స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా సచివాలయాల

# పేరు మార్పునకు పచ్చజెండా

- సచివాలయాల పేరు స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా మార్పు
- కేబినెట్ ఆమోదించిన అంశాలు ఇవే!
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- పలు కీలక నిర్ణయాలకు ఆమోదం
- నీటిపారుదలశాఖలోని 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం



**అమరావతి**

సోలార్ ఎనర్జీ కింద తీసుకునే అసైన్డ్ భూములను ఎకరాకు ఏడాదికి 30 వేలు కౌలు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా సచివాలయాల పేరు మార్పునకు పచ్చజెండా ఊపింది. అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో ఇళ్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో24 అజెండా అంశాలకు ఆమోదం లభించింది. సోలార్ ఎనర్జీ కోసం తీసుకునే అసైన్డ్ భూములకు ఎకరాకు ఏడాదికి 30 వేలు రూపాయలు, 2 ఏళ్లకు 5 శాతం పెంచేలా మంత్రివర్గం అనుమతి ఇచ్చింది. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా సచివాలయాల పేరు మార్పునకు పచ్చజెండా ఊపింది. నీటిపారుదల వనరులకు 7 వేల 189 నిర్వహణ పనులకు కేబినెట్ పరిపాలనా ఆమోదం తెలిపింది. భూములు బదిలీకి సంబంధించి చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు ఆమోదం లభించింది. గాజువాక రెవెన్యూ పరిధిలో వెయ్యి చదరపు గజాల వరకూ క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును మరో 6 నెలలు పొడిగించేందుకు - మిగతా3లో

## సవాళ్లు-ప్రతిసవాళ్లతో

# దద్దరిల్లిన మండలి



- గవర్నర్ ప్రసంగంపై వాడీవేడి చర్చ
- గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శాసనమండలిలో వాడీ వేడీ చర్చ
- తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడిన టీడీపీ ఎమ్మెల్సీలు
- గవర్నర్‌పై దాడి చేయాలని ప్రయత్నించడం క్షమించరాని చర్య అని వెల్లడి

**అమరావతి**

గవర్నర్ ప్రసంగంపై ధన్యాదాలు తెలిపే తీర్మానంపై శాసన మండలిలో అధికార, విపక్షాల మధ్య వాడీ వేడీ చర్చ జరిగింది. పరస్పరం సవాళ్లు ప్రతిసవాళ్లతో సభ దద్దరిల్లింది. గవర్నర్ ప్రసంగంలోని అంశాలపై వైఎస్సార్సీపీ సభ్యులు విమర్శలు చేయగా ఆరోపణలను అధికారపార్టీ సభ్యులు దీటుగా తిప్పి కొట్టారు. ఆరోపణలు నిరూపించేందుకు తాము సిద్ధమని వైఎస్సార్సీపీ సభ్యులు సవాల్ విసరగా, దమ్ముంటే నిరూపించాలని దీనికి తాముసైతం సిద్ధమని అధికారపార్టీ నేతలు ప్రతిసవాల్ విసిరారు. ప్రశ్నోత్తరాల అనంతరం శాసన మండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజు చర్చ చేపట్టారు. తొలుత ప్రసంగించిన ప్రభుత్వ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీర్మానాన్ని బలపరుస్తూ ప్రసంగించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన చేస్తోందని గవర్నర్ ప్రసంగంలోనూ ఇది ప్రస్ఫుటమైందని తెలిపారు. 20 లక్షల ఉద్యోగాల సాధన, పెట్టుబడుల సాధన లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించి దాడులు నిత్యకృత్యంగా చేశారని. వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులు వేధింపులకు పాల్పడేవారని ఇంకా దళితులను చంపి - మిగతా3లో



## ఏపీలో సరికొత్త వైద్య సేవలు!

- అడవుల్లోని గిరిజన గ్రామాలకు 'సంజీవని' డ్రోన్లు..
- సరైన రవాణా సదుపాయం లేని గ్రామాలకు ప్రాణదాతలుగా డ్రోన్లు
- 20 నిమిషాల్లోపే అత్యవసర మందుల సరఫరా
- రెడ్ వింగ్ సంస్థతో కలిసి ఏపీ ప్రభుత్వం సరికొత్త సేవలు

**అమరావతి**

గిరిజన ప్రాంతాల్లోని పేదలకు ఆధునిక వైద్య సేవలను చేరువ చేసే దిశగా సరికొత్త సాంకేతిక విప్లవానికి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 'సంజీవని' మెడికల్ డ్రోన్ల పైలట్ ప్రాజెక్టును అల్లూరి సీతారామరాజు జిల్లాలో విజయవంతంగా నిర్వహించారు. వాగులు, వంకలు, కొండలు, కోనలు దాటుకుని ఆసుపత్రులకు వెళ్లే గిరిజన గ్రామాల ప్రజలకు ఇప్పుడు ఈ డ్రోన్లు ప్రాణదాతలుగా మారాయి. అల్లూరి జిల్లాలోని 2,191 గిరిజన గ్రామాలకు సరైన రవాణా సదుపాయాలు లేకపోవడంతో... అత్యవసర పరిస్థితుల్లో రోగులను, గర్భిణులను డోలీల ద్వారా కిలోమీటర్ల దూరం - మిగతా3లో

## 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు రక్షణ శాఖ పచ్చజెండా



- కొత్తగా 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు పచ్చజెండా ఊపిన రక్షణ శాఖ
- కాంబాట్ క్షిపణుల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్
- కాంబాట్ క్షిపణులు, ఎయిర్‌షిప్ ఆధారిత హై ఆల్టిట్యూడ్ సూడో శాటిలైట్ల కొనుగోలుకు అనుమతి



## ఆదాయ పన్ను వసూళ్లు పెరగడం అంటే మధ్యతరగతి ప్రజలను అణచివేస్తున్నట్లు కాదు

- నిర్మలా సీతారామన్
- 2026-27 బడ్జెట్‌పై రాజ్యసభలో చర్చించిన కేంద్ర ఆర్థిక మంత్రి
- బడ్జెట్‌పై విపక్షాల విమర్శలను దీటుగా తిప్పికొట్టిన నిర్మలా
- పన్ను వసూళ్ల పెరుగుదల ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతకు నిదర్శనమని వెల్లడి



## అమెరికా ట్రేడ్ డీల్ ఫ్యాక్ట్‌షీట్‌లో మార్పులు

- వాణిజ్య ఒప్పందంపై భారత్ కీలక ప్రకటన
- భారత్- యూఎస్ ట్రేడ్ డీల్ ఫ్యాక్ట్‌షీట్‌లో మార్పులు
- దీనిపై స్పందించిన భారత్
- ఈ వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్ అమలుకు ఇరుదేశాలు కలిసి పనిచేస్తున్నాయని వెల్లడి

# సవాళ్లు-ప్రతిసవాళ్లతో దద్దరిల్లిన మండలి

-మొదటిపేజీ తరువాయి

డోర్ డెలివరీ చేసే వారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో ల్యాండ్, శాండ్, మైనింగ్ మాఫియాలు విచ్చలవిడిగా చెలరేగాయని అన్నారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక శాంతి భద్రతలను పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక సాయం చేస్తున్నామని, అమరావతిని గత ప్రభుత్వం నిర్వీర్యం చేయగా కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అభివృద్ధి చేస్తోందన్నారు.

కనీసం లాయర్‌నూ నియమించలేదు: కూటమి ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధి సంక్షేమాన్ని గవర్నర్ ప్రసంగంలో స్పష్టంగా తెలియజేశారని, గవర్నర్‌పై దాడి చేయాలని వైఎస్సార్సీపీ సభ్యులు ప్రయత్నించడం క్షమించరాని చర్య అని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగాన్ని వినలేని వారు వారానికోసారి ఆయన వద్దకు ఎందుకు వెళ్తున్నారో వైఎస్సార్సీపీ నేతలు చెప్పాలని నిలదీశారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి కుప్పం నియోజకవర్గానికి నీరిచ్చి చిరకాల వాంఛ నెరవేర్చిందన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోనే ఎన్జీటీ స్టే ఇచ్చిందని, ప్రాజెక్టు స్టే ఎత్తేందుకు కనీసం మంచి లాయర్‌ను కూడా వైఎస్సార్సీపీ ప్రభుత్వం నియమించ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అనంతరం వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ పర్వతనేని చంద్రశేఖరరెడ్డి పలు ఆరోపణలు, విమర్శలు చేయడంతో శాసన మండలి వేడెక్కింది. అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య పరస్పరం మాటల యుద్ధం, సవాళ్లు ప్రతి సవాళ్లకు దారి తీసింది. తల్లికి వందనం కింద విద్యార్థి తల్లికి ఏటా రూ.15,000 జమ



చేస్తామని చెప్పి ఇప్పుడు మోసం చేశారన్న చంద్రశేఖరరెడ్డి ఆరోపణలపై మంత్రి పార్థసారథి తప్పు పట్టారు. గవర్నర్ ప్రసంగంలో అపద్దాలు చెప్పించారని, రైతులకు ఎవ్వరికీ రూ.20,000 పూర్తి మొత్తం చెల్లించలేదని ఒక్క ఏడాదైనా రూ.20,000 ఇచ్చినట్లు రుజువు చేస్తే తాము క్షమాపణలు చెబుతామని మంత్రి పార్థసారథి అన్నారు.

అన్ని అబద్దాలు చెబుతూ సభను, ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని మంత్రి పార్థసారథి అన్నారు. మాట తప్పం మడమ తిప్పమన్న గత ప్రభుత్వం ఇద్దరికి ఇస్తామని ఒక్కరికే అమ్మఒడి ఇచ్చిన సంగతి గుర్తు చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం ఇస్తున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఏటా రూ.20,000 ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రైతులకు రూ.7,000 మాత్రమే ఇచ్చిందన్న మంత్రి, రైతులకు ధాన్యం డబ్బులు ఎగ్గొట్టినందుకు వైఎస్సార్సీపీ నేతలు సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు.

**ఏ శిక్షకైనా సిద్ధం**

చర్చ సందర్భంగా విపక్ష నేత బొత్స జోక్యం చేసుకోవడంతో మంత్రి పార్థసారథి దీటుగా జవాబిచ్చారు. బొత్స, మంత్రి పార్థసారథి మధ్య మాటకు మాట దారి తీసింది. పరస్పరం సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకున్నారు. తల్లికి వందనం కింద ప్రభుత్వం ఎవరికీ పూర్తిగా రూ.15,000 ఇవ్వలేదని, 63 లక్షల మందిలో కేవలం 15 శాతం మందికే తల్లికి వందనం కింద కేవలం రూ.7 నుంచి 8 వేలు మాత్రమే చెల్లించారని బొత్స ఆరోపించారు. నియోజకవర్గంలోనూ తల్లికి వందనం కింద పూర్తి డబ్బు చెల్లించలేదని సవాల్ చేసిన బొత్స సభను తాను తప్పుదోవ పట్టించినట్లు రుజువు చేస్తే మాటలు విత్ డ్రా చేసుకుని క్షమాపణ చెబుతానన్నారు. బొత్స ఆరోపణలను దీటుగా తిప్పికొట్టిన మంత్రి పార్థసారథి ఆరోపణలను ఖండించారు. బొత్స చేసిన చేసిన ఛాలెంజ్‌ను స్వీకరించేందుకు మేము సిద్ధమని 15 శాతం మందికే చెల్లించినట్లు తేలిస్తే ఏ శిక్షకైనా సిద్ధమన్నారు.

సభ రేపటికి వాయిదా: అనంతరం ప్రసంగాన్ని కొనసాగించిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ చంద్రశేఖరరెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరు మార్చారని, రద్దు చేయలేదని అన్నారు. ఈ వ్యాఖ్యలను మంత్రి అనగాని సత్యప్రసాద్ తప్పుపట్టారు. వైఎస్సార్సీపీ సభ్యులు చాలా తేలిగ్గా అబద్దాలు చెబుతున్నారన్న మంత్రి, వైఎస్సార్సీపీ సభ్యులు సభలో అబద్దాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ని పూర్తిగా రద్దు చేసిన విషయాన్ని తెలుసుకుని మాట్లాడాలన్నారు. సభ్యుల మధ్య వాద-ప్రతివాదనలు, సవాళ్లు-ప్రతి సవాళ్లు కొనసాగుతుండగానే సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు మండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజు ప్రకటించారు. రేపు ప్రశ్నోత్తరాల అనంతరం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ కొనసాగనుంది.

# వైసీపీ మౌనం - వ్యూహమా? వైఫల్యమా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగడానికి సమయం దగ్గరపడుతుండటంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మార్చి 9 నాటికి ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించడంతో రాజకీయ పార్టీలు అలర్ట్ అయ్యాయి. ఈ తరుణంలో ప్రధాన ప్రతిపక్షం వైఎస్సార్ కాంగ్రెస్ పా అనుసరిస్తున్న మౌనం, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను కలవరపెడుతోంది. ఎన్నికలకు సిద్ధమవుతున్న దాఖలాలు కనిపించకపోవడంతో, గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరించినట్లే.. ఇప్పుడు కూడా అదే బాటలో నడుస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. సాధారణంగా ఎన్నికల షెడ్యూల్ సూచనలు రాగానే అభ్యర్థుల ఎంపిక, కమిటీల నియామకంపై పార్టీలు కసరత్తు చేస్తాయి. కానీ వైసీపీలో ప్రస్తుతం అటువంటి సందడి ఎక్కడా కనిపించడం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత క్యాడర్‌ను తిరిగి సమీకరించడంలో నాయకత్వం కొంత తడబడుతున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో అధికార కూటమి దూకుడుగా ఉండటం, పోలీసులు , అధికార యంత్రాంగంపై తమకు నమ్మకం లేదని గతంలోనే పార్టీ ప్రకటించినందున , పోటీకి దూరంగా ఉండటమే మేలనే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు సంకేతాలు వస్తున్నాయి. ఎన్నికలను బహిష్కరిస్తే పరువు దక్కుతుందనేది ఒక వాదన అయితే, అది పార్టీ మనుగడకే ముప్పు అనే సంకేతాలు క్షేత్రస్థాయి నుంచి అందుతున్నాయి. స్థానిక ఎన్నికలు అంటే కేవలం పార్టీ గెలుపోటములే కాదు, గ్రామాల్లో నాయకులు తమ ఉనికిని కాపాడుకునే అవకాశం. ఒకవేళ పార్టీ పోటీ చేయకపోతే, దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు రాజకీయంగా అనాథలయ్యే ప్రమాదం ఉంది. పోటీలో లేకపోతే క్యాడర్ నిరుత్సాహపడి, తమ రాజకీయ భవిష్యత్తు కోసం అధికార కూటమి వైపు లేదా ఇతర ప్రత్యామ్నాయాల వైపు చూసే అవకాశం ఉంది. రాజకీయాల్లో మైదానం వదిలి వెళ్లడం ఎప్పుడూ సరైన సంకేతం కాదు. 2024 ఎన్నికల తర్వాత వైసీపీ గ్రాఫ్ తగ్గుతూ వస్తోందని ప్రత్యర్థులు ప్రచారం చేస్తున్న తరుణంలో, స్థానిక ఎన్నికల నుంచి తప్పుకోవడం ఆ ప్రచారానికి బలం చేకూర్చినట్లు అవుతుంది. ఎన్నికల్లో ఓడినా పోరాడామనే ముద్ర ఉంటే భవిష్యత్తుపై ఆశ ఉంటుంది, కానీ పోటీనే చేయకపోతే పార్టీ బలహీనపడిందనే ముద్ర శాశ్వతంగా పడిపోయే ప్రమాదం ఉంది. ఇది పార్టీ నుంచి వలసలను ప్రోత్సహించడమే కాకుండా, వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీ యంత్రాంగాన్ని దెబ్బతీస్తుందన్న ఆందోళన ఆ పార్టీ క్యాడర్‌లో వ్యక్తమవుతోంది. వైసీపీ నాయకత్వం ఈ ప్రచారాన్ని ఖండించి, కేడర్‌లో ధైర్యం నింపాల్సిన అవసరం ఉంది. అధికార పార్టీ అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపిస్తూనే, ప్రజాక్షేత్రంలో పోరాటం చేయడం ద్వారానే కోల్పోయిన



వైభవాన్ని తిరిగి తెచ్చుకోవచ్చు. పరీక్షల లోపే ఎన్నికలు పూర్తి చేయాలనే ప్రభుత్వ ఆలోచనకు తగ్గట్టుగా, పార్టీ తన వ్యూహాన్ని మార్చుకోవాల్సి ఉంటుంది. లేనిప క్షంలో, ఈ స్థానిక ఎన్నికలు వైసీపీ ఉనికికి పెద్ద పరీక్షగా మారే అవకాశం ఉందన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది.

**ఎమ్మెల్సీ ఎన్నికలు బాయ్ కాట్**

ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీకాలం మార్చి 17తో, గ్రామ పంచాయతీల గడువు ఏప్రిల్ 2తో ముగియనుంది. ఈ నేపథ్యంలో మార్చిలోనే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం, ఎన్నికల సంఘం కసరత్తు వేగవంతం చేశాయి. సాధారణంగా ఎన్నికల షెడ్యూల్ సంకేతాలు రాగానే పార్టీల్లో అభ్యర్థుల ఎంపిక, కమిటీల నియామకంతో సందడి నెలకొంటుంది. కానీ, వైసీపీ క్యాంపులో కనిపిస్తున్న నిశ్శబ్దం పలు అనుమానాలకు తావిస్తోందిగతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను వైసీపీ బహిష్కరించిన ఉదాహరణలు ఉన్నాయి. ఇప్పుడు స్థానిక ఎన్నికల విషయంలోనూ పార్టీ నాయకత్వం అదే ఆలోచనలో ఉందన్న ప్రచారం సాగుతోంది. ఇందుకు అనేక కారణాలు కూడా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం పోలీసులు, అధికార యంత్రాంగం అధికార కూటమికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, తమ అభ్యర్థులను నామినేషన్లు వేయనివ్వరని వైసీపీ ఆరోపిస్తోంది. 2024 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ద్వితీయ శ్రేణి నాయకత్వం ఇంకా కోలుకోలేదు. ఆర్థికంగా, సామాజికంగా దాడులు ఎదుర్కొంటున్న తరుణంలో ఎన్నికల బరిలోకి దిగడం సాహసమేనని కొందరు భావిస్తున్నారు. ఓడిపోతే వచ్చే పరాభవం కంటే, వ్యవస్థలపై నిరసనగా పోటీకి దూరంగా ఉన్నామని చెప్పడం ద్వారా పార్టీ పరువు కాపాడుకోవచ్చనేది కొందరి వాదన. రాజకీయాల్లో 'మైదానం వదిలి వెళ్లడం' అంటే ప్రత్యర్థికి వాకోవర్ ఇవ్వడమే. స్థానిక ఎన్నికలు కేవలం గెలుపోటములకే పరిమితం కావు, అవి పార్టీ గ్రామస్థాయి ఉనికిని చాటుకునే అవకాశం కల్పిస్తాయి. పార్టీ పోటీ చేయకపోతే దశాబ్దాలుగా జెండా మోసిన కార్యకర్తలు రాజకీయంగా అనాథలవుతారు. తమ ఉనికి కోసం వారు అధికార కూటమి వైపు లేదా ఇతర ప్రత్యామ్నాయాల వైపు చూసే ప్రమాదం ఉంది. ఇప్పటికే కీలక నేతలు పార్టీని వీడుతున్న తరుణంలో, ఎన్నికల నుంచి తప్పుకుంటే పార్టీ పూర్తిగా బలహీనపడిందనే ముద్ర పడుతుంది. ఇది పార్టీ నుంచి భారీ వలసలకు దారితీసే అవకాశం ఉంది. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. పోరాటం చేయకుండా తప్పుకోవడం వల్ల వైసీపీకి దీర్ఘకాలికంగా నష్టమే జరుగుతుంది. ఓడినా పోరాడామనే ముద్ర ఉంటేనే క్యాడర్‌లో భవిష్యత్తుపై ఆశ చిగురిస్తుంది. వైసీపీ నాయకత్వం అధికార పార్టీ అక్రమాలను ఎండగడుతూనే, ప్రజాక్షేత్రంలో గట్టిగా నిలబడాలి. మార్చిలో జరగబోయే ఈ స్థానిక ఎన్నికలు వైసీపీకి ఒక "లిట్మస్ టెస్ట్" లాంటివి. ఈ పరీక్షలో పోటీ చేసి ఉనికిని చాటుకుంటుందో లేక బహిష్కరణ పేరుతో వెనకడుగు వేస్తుందో వేచి చూడాలి. ఏదేమైనా, ఈ నిర్ణయం ఏపీ రాజకీయాల్లో వైసీపీ భవిష్యత్తును నిర్ణయించబోతోంది.

# పోర్టు రాకతో మచిలీపట్టణానికి మహర్దశ

**విజయవాడ :** మచిలీపట్నం రూపురేఖలు మారబోతున్నాయి. అక్కడ కొత్తగా షిప్ బిల్డింగ్, రిపేర్ల కోసం సెంటర్ ఏర్పాటు చేయడానికి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. ఏపీ ప్రభుత్వం మారిటైమ్ బోర్డుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు మచిలీపట్నంలో షిప్‌బిల్డింగ్, రిపేర్ సౌకర్యాల ఏర్పాటు కోసం పలు సంస్థలతో సంప్రదింపులు జరుగుతున్నాయి. అనుకున్నట్లుగానే మచిలీపట్నం వాసుల కల నెరవేరనుందని జనసేన పార్టీ ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు.. ఈ ప్రాంత రూపురేఖలు మారిపోతాయంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధిపై ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా రాష్ట్ర రాజధానికి సమీపంలో ఉన్న మచిలీపట్నం పోర్టు పనుల్ని కేంద్రం సహకారంతో మరింత వేగవంతం చేసింది. తాజాగా మచిలీపట్నంలో నౌకా నిర్మాణం (షిప్ బిల్డింగ్), మరమ్మతుల కోసం కేంద్రం ఏర్పాటు దిశగా అడుగులు పడ్డాయి. మారిటైం బోర్డు సీఈవో ఆర్ఎఫ్‌పీ జారీ చేసేందుకు ప్రభుత్వాన్ని అనుమతి కోరగా.. గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఏపీ మారిటైం బోర్డు రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్ఎఫ్‌పీ) జారీ చేసేందుకు ప్రభుత్వం అనుమతించింది. మచిలీపట్నంలో ప్లాన్ చేస్తున్న నౌకా నిర్మాణం, మరమ్మతుల కేంద్రాన్ని డీబీఎఫ్‌వోటీ (డిజైన్, బిల్ట్, ఫైనాన్స్, ఆపరేటింగ్ అండ్ ట్రాన్స్‌ఫర్) విధానంలో ఏర్పాటు చేయనున్నారు. మచిలీపట్నంలో ప్లాన్ చేస్తున్న నౌకా నిర్మాణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఓ సంస్థ ప్రతిపాదించిందట. 200 ఎకరాలలో, సుమారు రూ.1,500 కోట్లతో గోవా షిప్‌యార్డు లిమిటెడ్ మచిలీపట్నంలో నౌకా నిర్మాణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని చెబుతోందట. ఈ మేరకు భూమిని కేటాయించాలని కూడా కోరింది. అయితే రూ.7,600 కోట్లతో ప్రాజెక్టు చేపట్టేందుకు యునైటెడ్ పెట్రో గ్రూప్ కూడా అధికారులతో సంప్రదింపులు జరుపుతోందట. త్వరలోనే దీనిపై కూడా క్లారిటీ వస్తుందని భావిస్తున్నారు. ఇదిలా ఉంటే.. మచిలీపట్నంలో పోర్టు నిర్మాణ పనులు రూ.4,735.18 కోట్ల వ్యయంతో జరుగుతున్నాయి. మచిలీపట్నం పోర్టులో 2026 డిసెంబరు నాటికి కార్యకలాపాలు ప్రారంభించాలని భావిస్తున్నారు. ఏపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి స్పందించారు. 'మచిలీపట్నంలో నౌకా నిర్మాణం, మరమ్మత్తుల సదుపాయాలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడం బందరు అభివృద్ధికి కొత్త అధ్యాయం. పోర్ట్ రూపురేఖలు మారి, ఉపాధి అవకాశాలు విస్తరించే చారిత్రాత్మక నిర్ణయం. ఈ అంశానికి సంబంధించిన జివోను జారీ చేసి అనుమతులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి నా కృతజ్ఞతలు' అంటూ మచిలీపట్నం ఎంపీ బాలశౌరి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## ఏపీలో సరికొత్త వైద్య సేవలు!

-మొదటిపేజీ తరువాయి

మోసుకెళ్లడం జరుగుతోంది. ఈ ప్రయాణంలో జరిగే ఆలస్యం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండటం కూడా తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరుకు చెందిన రెడ్ వింగ్ సంస్థతో కలిసి డ్రోన్ల సేవలను కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. ఆసుపత్రులకు వెళ్లడానికి గంటల సమయం పట్టే ప్రాంతాలకు కేవలం 15 నుంచి 20 నిమిషాల్లోనే అత్యవసర మందులను డ్రోన్లు అందజేస్తాయి. ఇవి సాధారణ డ్రోన్ల మాదిరి కాకుండా... శాటిలైట్ ట్రాకింగ్ తో ఆటోమేటెడ్ సాఫ్ట్ వేర్ తో పనిచేస్తాయి. 5 కేజీల బరువున్న మెడిసిన్స్, వ్యాక్సిన్స్, బ్లడ్ ప్యాకెట్స్, పాము కాటు మందులను చేరవేయడమే కాకుండా, అక్కడి రోగుల రక్త నమూనాలను పరీక్షల కోసం తిరిగి ఆసుపత్రికి తీసుకొస్తాయి. దీనివల్ల సకాలంలో వైద్యులు చికిత్స అందించడం సాధ్యమవుతుంది. పాడేరు డిగ్రీ కాలేజీని ప్రధాన హబ్ గా చేసుకుని ఈ డ్రోన్ ఆపరేషన్లను నిర్వహిస్తున్నారు.

## ఒక కప్పు టీ కంటే ఎక్కువ తీసుకున్నట్టు నిరూపిస్తే ఏ చర్యకైనా సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

మేం లాలూచీ పడాల్సిన అవసరం లేదు. ఒక కప్పు టీ కంటే నేను వారి వద్ద ఎక్కువ తీసుకున్నట్లు నిరూపిస్తే ఏ చర్యకైనా సిద్ధం" అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వైసీపీకి సవాల్ విసిరారు. పరిశ్రమలకు భూముల కేటాయింపుల్లో ఎలాంటి అవినీతికి తావులేదని, తమ ప్రభుత్వ ఏకైక లక్ష్యం యువతకు ఉద్యోగాలు కల్పించడమేనని ఆయన స్పష్టం చేశారు. శాసనమండలిలో వైసీపీ సభ్యుల ఆరోపణలకు ఆయన ఈ విధంగా ధీటుగా బదులిచ్చారు.

**మండలిలో భూ కేటాయింపులపై వాడీవేడి చర్చ**

శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో పరిశ్రమలకు 99 పైసలకే భూముల కేటాయింపు అంశంపై వాడీవేడి చర్చ జరిగింది. గత 20 నెలల్లో ప్రభుత్వం కేటాయించిన భూములు, కుదుర్చుకున్న ఒప్పందాలు (ఎంవోయూలు), వాటి ధరల వివరాలపై వైసీపీ సభ్యులు తూమాటి మాధవరావు, వరుదు కల్యాణి, పండుల రవీంద్రబాబు ప్రశ్నలు లేవనెత్తారు. విశాఖలో కోట్ల రూపాయల విలువైన భూములను ప్రైవేటు సంస్థలకు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు 99 పైసలకే ఎలా ఇస్తారని వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. ఈ ఆరోపణలపై మంత్రి లోకేశ్ సమగ్రంగా సమాధానమిచ్చారు.

**విశ్వసనీయత ఉన్న 5 కంపెనీలకే 99 పైసలకు భూమి**

రాష్ట్రంలో కేవలం ఐదు విశ్వసనీయమైన (క్రెడిబులిటీ) కంపెనీలకే 99 పైసలకు భూములు కేటాయించినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (ఁజూ), కాగ్నిజెంట్, ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్, రహేజా, మదర్సన్ ఇంటర్నేషనల్ కంపెనీలకు మాత్రమే ఈ ధరకు భూములు ఇచ్చామన్నారు. ఈ ఐదు కంపెనీల ద్వారా రాష్ట్రంలో సుమారు 65,000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు రానున్నాయని వివరించారు. ఉదాహరణకు, కాగ్నిజెంట్ మొదట 8,000 ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, భూమిపూజ సమయంలో ఆ సంఖ్యను 25,000కు పెంచిందని గుర్తుచేశారు.

**ఏపీకి పరిశ్రమలు రాకూడదన్నదే వైసీపీ లక్ష్యం**

వైసీపీ తీరుపై మంత్రి లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏపీకి పరిశ్రమలు రాకూడదని, పెట్టుబడులను తరిమేయాలనే ఏకైక లక్ష్యంతో వైసీపీ పనిచేస్తోందని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదం నడిచిందని, అమర్ రాజా వంటి సంస్థను రాష్ట్రం నుంచి తరిమేశారని విమర్శించారు. తాము 17 నెలల్లోనే ఆర్సెలర్ మిట్టల్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థను రాష్ట్రానికి తీసుకొచ్చామని, దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్రలో రాబోతోందని చెప్పారు. వాస్తవాలు తెలుసుకోకుండా వైసీపీ సభ్యులు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.

**హైదరాబాద్ మోడల్‌ను విశాఖలో పునరావృతం చేస్తాం**

విశాఖలో బలమైన ఐటీ ఎకోసిస్టమ్ లేదని, దాన్ని నిర్మించడానికే ప్రభుత్వం తక్కువ ధరకు భూములు కేటాయిస్తోందని లోకేశ్ వివరించారు. 1994-2004 మధ్య చంద్రబాబు హైదరాబాద్‌లో ఐఎస్‌బీ, మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్ వంటి సంస్థలకు తక్కువ ధరకే భూములు ఇవ్వడం వల్లే నేడు హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారిందన్నారు. గుజరాత్‌లో టాటా నానో ఫ్యాక్టరీకి అప్పటి సీఎం నరేంద్ర మోదీ 99 పైసలకే భూమి ఇచ్చి మొత్తం ఆటోమొబైల్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో విశాఖను ఐటీ, జీసీసీ హబ్‌గా మార్చాలనేది తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.

**ఆరోపణలు నిరూపించలేక వైసీపీ వాకౌట్**

చర్చ సందర్భంగా, అడ్రస్ లేని ఉర్సా కంపెనీకి ప్రభుత్వం భూములు కట్టబెట్టాలని చూస్తోందని వైసీపీ సభ్యులు ఆరోపించారు. ఈ ఆరోపణను మంత్రి లోకేశ్ తీవ్రంగా ఖండించారు. తాము కేవలం ఐదు కంపెనీలకే 99 పైసలకు భూములు ఇచ్చామని, ఆరో కంపెనీ అయిన ఉర్సాకు భూములు కేటాయించినట్లు ఆధారాలు బయటపెట్టాలని సవాల్ విసిరారు. నిరూపించలేకపోతే క్షమాపణ చెప్పాలని పట్టుబట్టారు. ఈ క్రమంలో వైసీపీ సభ్యులు, బొత్స సత్యనారాయణ నేతృత్వంలో నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశారు.

**విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలే మా లక్ష్యం**

విపక్ష సభ్యులు వాకౌట్ చేసిన అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ లక్ష్యాన్ని పునరుద్ఘాటించారు. 2029 నాటికి ఒక్క విశాఖలోనే ఐటీ రంగంలో 5 లక్షల ఉద్యోగాలు సృష్టించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఒక ఐటీ ఉద్యోగం ద్వారా పరోక్షంగా మరో ఐదారుగురికి ఉపాధి లభిస్తుందని, దీనివల్ల విశాఖ ఆర్థిక వ్యవస్థకు ఏటా 10 బిలియన్ డాలర్ల మేర మేలు జరుగుతుందని వివరించారు. ప్రభుత్వానికి రెండు రూపాయల ఆదాయం తగ్గినా పర్వాలేదు కానీ, యువతకు ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.

**ప్రతిపక్ష ఆరోపణలు సత్యదూరం**

వైసీపీ సభ్యులు సత్యదూరమైన మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఛాలెంజ్ చేస్తే సమాధానం చెప్పలేక పారిపోవడం వారికి అలవాటేనని లోకేశ్ ఎద్దేవా చేశారు. భూముల కేటాయింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని, అధికారుల కమిటీ, ఎస్ఐపీబీ, కేబినెట్ ఆమోదం తర్వాతే కేటాయింపులు చేస్తున్నామని తెలిపారు. క్లస్టర్ విధానంలో పరిశ్రమలను అభివృద్ధి చేస్తామని, ప్రతి పరిశ్రమ గ్రౌండింగ్ అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు

## స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా సచివాలయాల పేరు మార్పునకు పచ్చజెండా

-మొదటిపేజీ తరువాయి

అనుమతించింది. అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో అనధికార ఇళ్ల క్రమబద్ధీకరణ గడువును జూన్ 30 వరకు పెంపునకు ఆమోదం తెలిపింది. ఏలూరు జిల్లా తోటపల్లిలో 45.6 ఎకరాల ప్రభుత్వ భూమిని కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్‌కు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. నంద్యాల జిల్లా సంజామల మండలం నోస్సంలో 250 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్రాజెక్టు కోసం 1,500 ఎకరాలు భూమిని ఎకరాకు ఏడాదికి 31 వేల రూపాయల చొప్పున ఇచ్చేందుకు పచ్చజెండా ఊపింది. ఏపీ ఏఐ లివింగ్ ల్యాబ్స్ ప్రారంభానికి, తిరుపతిలో ఏపీఎస్‌డీసీ కోసం డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. అమరావతి మెరినా అభివృద్ధికి పీపీపీ విధానంలో 33 సంవత్సరాల లీజు ప్రాతిపదికన టెండర్లకు ఆహ్వానించాలని కేబినెట్ నిర్ణయించింది. యాగంటిలో 1000 మెగావాట్లు, రాజుపాలెంలో 800 మెగావాట్ల ప్రాజెక్టులకు ఏపీ జెన్కో స్వతంత్రంగా అమలు చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మంత్రివర్గం ముగిసిన తర్వాత తాజా రాజకీయ పరిణామాలు, వివిధ అంశాలపై సీఎం చంద్రబాబు మంత్రులతో మాట్లాడారు. సభలో మంత్రుల జవాబులు క్లుప్తంగా, అర్థమయ్యేలా ఉండాలని సూచించారు. శ్రీశైలంలో భక్తుల పట్ల పోలీసుల తీరుపైనా సీఎం స్పందించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారన్నారు. క్యూలైన్‌లో ఇబ్బందిపడుతున్న పెద్దవాళ్లను బయటకు తీసుకొస్తున్న సమయంలో వారిని వేరేదారిలో తీసుకెళ్తున్నట్లు భక్తులు భావించారని హోంమంత్రి అనిత వివరించారు. అటువంటప్పుడు పోలీసులు ముందే అనౌన్స్ చేస్తే బాగుండేది కదా అన్న సీఎం చంద్రబాబు విషయాన్ని భక్తులకు అర్థమయ్యే రీతిలో మైక్‌లో చెప్పి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. జలజీవన్ మిషన్ కింద ఏపీకి 12 వేల కోట్ల రూపాయలు విడుదలకు కేంద్రం అంగీకరించిందని చంద్రబాబు వెల్లడించారు. జలజీవన్ పనులు 3 ఏళ్లలో పూర్తి చేయాల్సి ఉంటుందని అన్నారు. జిల్లాల్లో జరుగుతున్న ప్రాజెక్టులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేసే విధంగా ఇంఛార్జ్ మంత్రులు చూడాలని దిశానిర్దేశం చేశారు.

## సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న యల్ ఐ సి అఫ్ ఇండియా మూడవ తరగతి ఉద్యోగులు.




**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.ఫిబ్రవరి 12.:** దేశ వ్యాప్తంగా గురువారం జరిగిన సార్వత్రిక సమ్మెలో భాగంగా యల్ ఐ సి అఫ్ ఇండియా పాలకొల్లు శాఖ నందలి మూడవ తరగతి ఉద్యోగులు సమ్మె లో పాల్గొన్నారు. యల్ ఐ సి కార్యాలయం ఎదుట ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని నూతన లేబర్ కోడ్ లను రద్దుచెయ్యాలని డిమాండ్ చేస్తూ నినాధాలు చేశారు. ఈ సందర్బంగా యూనియన్ అధ్యక్షులు మురళీ కృష్ణ మాట్లాడుతూ కార్మికుల హక్కులను హరిస్తున్న నూతన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలన్నారు. యూనియన్ కార్యదర్శి సురేంద్రన్ మాట్లాడుతూ 87శాతం సభ్యత్వం ఉన్న తమ ఉద్యోగుల సంఘానికి గుర్తింపును పునరుద్ధరించాలని కోరారు. యూనియన్ నాయకులు జగదీష్ మాట్లాడుతూ ఎల్ ఐ సీ లో ఖాళీ గా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. విజయకుమార్ మాట్లాడుతూ డిసిన్వెస్ట్మెంట్ ద్వారా ఎల్ ఐ సి ని ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలు తగదని వాటిని నిలిపివేయాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకులు ఎర్రమిల్లి నరసింహా రావు మాట్లాడుతూ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వంద శాతం పెంచడాన్ని నిరసిస్తున్నామన్నారు. గ్రూప్ ఇన్సూరెన్సు పాలసీలలోను జి ఎస్ టి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యల్ ఐ సి ఏజంట్ల యూనియన్ నాయకులు ఏలియా మాట్లాడుతూ ఏజెంట్ల వ్యవస్థ లో ఓపెన్ ఆర్చిటెక్చర్ విధానం తీసుకు వచ్చే ప్రయత్నాలు విరమించు కోవాలని కోరారు. కార్యక్రమంలో ఐ ఎస్ ఎన్ రాజు, బాలాజీ తదితరులు మాట్లాడారు. ఈ సార్వత్రిక సమ్మెలో యల్ ఐ సి మూడవ తరగతి ఉద్యోగులు పూర్తిగా పాల్గొనగా వారికి యల్ ఐ సి ఏజంట్లు, అధికారులు సంఘీ భావం తెలిపారు.

## నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి




**బుట్టాయగూడెం ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి):-** స్వాతంత్ర్య పోరాటం అనంతరం పోరాడి సాధించుకున్న 29కార్మిక చట్టాలను రద్దుచేసి,బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు మొడియం నాగమణి, రైతుకూలీ సంఘం మండల నాయకులు కారం రాఘవ డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో భాగంగా బుట్టాయగూడెంలో సిఐటియు మండల కన్వీనర్ తెల్లం రామలక్ష్మి, నాలుగు లేబర్ ఐఎఫ్టియు మండల నాయకులు కె మారమ్మ అధ్యక్షతన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం నాగమణి, రైతు కూలి సంఘం మండల నాయకులు కారం రాఘవ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులు స్వాతంత్ర్య పోరాటనంతరం పోరాడి సాధించుకున్న 29కార్మిక చట్టాలను రద్దుచేసి,నాలుగు లేబర్ కోడ్ లు తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి.వెంటనే లేబర్ కోడ్స్ లు రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ గొప్పవని ప్రచారం చేయడం కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న లేబర్ కోడ్స్ లో ఒక్కటంటే ఒక్కటి కార్మికులకు ఉపయోగపడే అంశాలు ఏవి లేవని అన్నారు.ప్రభుత్వ ప్రకటనలు 'అ' నుంచి 'క్ష' వరకు కూడా అన్ని అబద్ధపు ప్రచారాలు చేస్తూ కార్మికులను మోసం చేస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అమ్ముడు పోయిందని అంతేకాదు ఆంధ్ర రాష్ట్రంలోని టిడిపి జనసేన వైయస్సార్, కాంగ్రెస్ పార్టీలు పార్లమెంట్ లో లేబర్ కోడ్స్ లకు అనుకూలంగా ఓటు వేశాయని విమర్శించారు.పివైఎల్ నాయకులు తగరం బాబురావు మాట్లాడుతు గ్రామీణ పేదలకు పని హక్కుగా ఉన్న మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి విబిజీ రామ్ జీ స్కీమ్ పథకంగా మార్చారు. కానీ పథకం లో బడ్జెట్ పెంచలేదని ఈ స్కీమ్ రద్దు చేసి మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కోనసాగించాలని అన్నారు.200 రోజులు పనిదినాలు కల్పించాలని, రోజు వేతనం 600రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఉడత వెంకటేష్, సుజాత,సీత,కె పోసమ్మ,అనురాధ, భూదేవి,ఆకాశ, ఆశ,అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరి నిర్మూలన చట్టం 1976కు 50 సంవత్సరాలు

### అవగాహనతోనే వెట్టి చాకిరి నిర్ములన -- జడ్జి బి. రూపశ్రీ




**కనిగిరి ఫిబ్రవరి 12 ప్రజాజ్యోతి :** వెట్టి చాకిరి నిర్మూలన చట్టం--1976 అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి పౌరుడు ఈ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జడ్జి బి. రూపశ్రీ పిలుపునిచ్చారు. స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా గురువారం కనిగిరి కోర్టు ఆవరణలో ప్రభుత్వ శాఖల సమన్వయంతో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ,వెట్టి విమోచన కూటమి,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి బి. రూపశ్రీ మాట్లాడుతూ 1976లో కేంద్ర ప్రభుత్వం వెట్టి చాకిరి వంటి అమానవీయ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ఈ చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తుచేశారు.అప్పు పేరుతో బెదిరింపులతో బలవంతంగా పని చేయించడం చట్టవిరుద్ధమని అలాంటి చర్యలకు కఠిన శిక్షలు విధించే నిబంధనలు ఉన్నాయని తెలిపారు.50 సంవత్సరాలు పూర్తయిన ఈ సందర్భంలో సమాజం మరింత చైతన్యంతో ముందుకు రావాలని, ఎక్కడైనా వెట్టి చాకిరి కొనసాగుతున్నట్లు తెలిసినా వెంటనే సంబంధిత ప్రభుత్వ అధికారులకు, న్యాయ సేవాధికార సంస్థలకు సమాచారం ఇవ్వాలని అలాగే న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు 112 కు కాల్ చేయవచ్చునని సూచించారు.బాధితులు భయపడకుండా ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వం మరియు న్యాయ వ్యవస్థ వారికి పూర్తి రక్షణ కల్పిస్తాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు,పారా లీగల్ వాలెంటీర్లు,వెట్టి విమోచన కూటమి ప్రతినిధులు,కోర్టు సిబ్బంది,న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలంటూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ర్యాలీ కార్యక్రమం




**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి న్యూస్ :** సిపిఎం, సిపిఐ పార్టీలు మరియు సిఐటియు, ఏఐటీయూసీ కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ఏఐవైఎఫ్ యువజన సంఘం, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం, యుటిఎఫ్, సర్వ శిక్ష అభియాన్, కస్తూరిబా టీచర్ల విభాగం, మున్సిపల్, గ్రామ పంచాయతీ వర్కర్ల ఆధ్వర్యంలో ఆళ్లగడ్డలోని ఎమ్మార్వో కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు సుమారు 300 మంది కార్మికులు కేంద్ర ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలు నివసిస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు రోడ్ల కూడలిలో కార్మిక సంఘాల నాయకులు టి. శ్రీనివాసులు, వి చంద్రకళ ఆధ్వర్యంలో జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. రామచంద్రుడు, సిపిఐ ఆళ్లగడ్డ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పార్లమెంటులో తమకున్న సంఖ్య బలాన్ని దృష్టిలో ఉంచుకొని కార్మికులకు నష్టదాయకమైనటువంటి కార్మిక హక్కులను హరించి వేసేటటువంటి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులకు అన్యాయం చేస్తుందని, అమెరికాతో వ్యవసాయ ఒప్పందాలు తీసుకొని భారతదేశంలోని రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు లేకుండా చేసేందుకు ఎలాంటి షరతులు లేకుండా మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, పండ్లు పాలు పంటలను దిగుమతి చేసుకుంటుందని, రోజురోజుకు ఎరువుల సబ్సిడీలు తగ్గించి వేస్తుందని, మద్దతుల చట్టాన్ని అమలు చేయడం లేదన్నారు. అలాగే పేద కవులు రైతులు మరియు వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వాటి స్థానంలో జి రాంజీ చట్టాన్ని తీసుకువచ్చి ఉన్న ఉపాధి కూలీల కడుపులు కొడుతున్నారని ఉపాధి లేకుండా వ్యవసాయ కూలీలకు మోసం చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, పంచాయతీ వర్కర్లు, స్కీమ్ వర్కర్లు, కస్తూరిబా, సర్వ శిక్ష అభియాన్ టీచర్ల వేతనాలు, పిఎఫ్ ,ఈఎస్ఐ, గ్రాటివిటీ, మొదలగు అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల్ని మోసం చస్తుందని, కేంద్రం ప్రకటించిన లేబర్ కోడ్లను అమలులో భాగంగా ఎనిమిది గంటల పని విధానం నుండి 12 గంటల పని విధానం అమలు చేస్తూ మోడీ గారికి చంద్రబాబు వత్తాసు పలుకుతున్నారు అన్నారు. మోడీ చంద్రబాబు ఇద్దరూ కలిసి దేశంలోని రైతులను కూలీలను కార్మికుల్ని దోచుకుంటూ ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నారనిమరియు అమెరికాకు ఊడిగం చేస్తున్నారు. కావున దేశవ్యాప్తంగా నేడు జరుగుతున్న సమ్మెలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించామని, రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని ప్రజలందరూ మోడీ చంద్రబాబు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంల ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు, యుటిఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, అంగన్వాడి యూనియన్ నాయకురాలు పెద్దక్క, శైలజ, వసుంధర, సీతామహాలక్ష్మి, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా సహా కార్యదర్శి కృపావతి, జయలక్ష్మి, చిన్నమ్మ, సర్వ శిక్ష అభియాన్ కస్తూరిబా నాయకురాలు హుసేన్ బి, మల్లికార్జున, షబ్బీర్, రైతు సంఘం నాయకులు నరసింహుడు, నరసయ్య, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు లతీఫ్, హర్ష, సంతోష్ నాయక్ మున్సిపల్ పంచాయతీ కార్మికుల నాయకులు వెంకటయ్య, సాల్మన్, రాజు, వెంకటపతి ,వసంత కస్తూరిబా నాయకులు హుస్సేన్ బి, తదితరులు పాల్గొన్నారు. వీరికి మద్దతుగా రివ్యూలేషన్ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నేరెళ్ల కళ్యాణ్ తదితరులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ ప్రదర్శన నిర్వహించడం జరిగింది.

# కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను భూస్థాపితం చేస్తాం.

### CITU

**కోవెలకుంట్ల(ప్రజాజ్యోతిఫిబ్రవరి=12 )(యస్.భాస్కర్ రిపోర్టర్** కోయిలకుంట్ల పట్టణంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం సుధాకర్, AITFU రాష్ట్ర నాయకులు కరీం భాషా, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు బందెల ఓబులేసు, గ్రంథాలయం శాఖ మాజీ ఉద్యోగులు నరసింహారెడ్డి ,జ×ుఖ మండల అధ్యక్షులు మీా వెంకటేష్,బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే సుబ్బరాయుడు,వీ=ాూ మండల అధ్యక్షులు నవీన్, అంగన వాడి జిల్లా నాయకురాలు వెంకటలక్ష్మి, సరస్వతి ,సుజాత ఉదయలక్ష్మి, రాజేశ్వరి, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు రమణమ్మ ,సరస్వతి లు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే ప్రభుత్వాల పతనం తప్పదని వారు తీవ్రంగా హెచ్చరించారు.

**డిమాండ్స్ :** కార్మికులకు నష్టం కలిగిస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలి.స్కీం వర్కర్స్ కు కనీస వేతనం 26,000 ఇవ్వాలి. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలోని అమలు చేయాలి. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారంగా నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే రాబోవు కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు పెద్ద ఎత్తున పోరాటాలకు నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ యూనియన్ నాయకులు బాలయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజు,రైతు సంఘం నాయకులు అబ్రహం, సిఐటియు నాయకులు కిరణ్, నరేష్ ,మురళి, ఎంఎస్పి మండల అధ్యక్షులు దండు రామసుబ్బయ్య, నాయకులు రమేషు, ఆటో యూనియన్ నాయకులు రఘు, హరి ,శ్రీను ,సుబ్బారెడ్డి, ఓబయ్య, మరియు కార్మిక నాయకులు , కార్యకర్తలు 500 మంది పాల్గొని జయప్రదం చేశారు..




# మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సీఐటీయు ఆధ్వర్యంలో కదంతొక్కిన కార్మిక ఎర్రదండు

### లేబర్ కోడ్సను రద్దు చేయాలని-కనీస వేతనం 26 వేల రూ!! ఇవ్వాలని- ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత కల్పించాలని జరిగిన సమ్మెవిజయవంతం-సిఐటియు




**డోన్ ప్రజా జ్యోతి :** డోన్ పట్టణంలో సీఐటీయు ఆధ్వర్యంలో స్థానిక సీఐటీయు కార్యాలయం నుండి పాతబస్టాండ్ మీదుగా ఎమ్మార్వో కార్యాలయం వరకు కార్మికుల ర్యాలీ నిర్వహించి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని,కనీస వేతనం అమలు చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని , ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని నినాదాలు చేస్తూ జరిగిన సమ్మె.అనంతరం ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సిఐటియు పట్టణ అధ్యక్షులు మాణిక్యం శెట్టి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయు పట్టణ కార్యదర్శి,ఉపాధ్యక్షులు, శివరాం, నక్కిశ్రీకాంత్,ప్యాపిలి మండల కార్యదర్శి,చిన్న రహిమాన్, డోన్ మండల కోకన్వీనర్ నాగ మద్దయ్య, సీనియర్ నాయకులు రామాంజనేయులు, కొండయ్య, యూటీఫ్ నాయకులు రాం మూర్తి,అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు సుమలత. ఆశ వర్కర్స్ యూనియన్ వెంకటేశ్వరమ్మ,ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్తగా లేబర్ కోడ్స్ తీసుకురావడం వల్ల కార్మికులను బానిసలుగా మార్చే పని గంటల విధానాన్ని పెంచడానికి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు. స్కీం వర్కర్లందరికి కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు ఇవ్వాలని రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా చట్టం చేయాలని ప్రభుత్వరంగ సంస్థలు బ్యాంకు ఎల్ఐసి రైల్వే పోస్టల్ బిఎస్ఎన్ఎల్ తదితర సంస్థలను రక్షించుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పనిభారాన్ని తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అంగనవాడి,ఆశ పంచాయితీ,మున్సిపాలిటీ తదితరుల వర్కర్లందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పని విధానం రద్దు చేయడం వల్ల 10 గంటల వరకు పని చేయించుకోవాలని కూటమి ప్రభుత్వం క్యాబినెట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో భవన హమాలీ కార్మికులందరికీ సమగ్ర చట్టం తీసుకురావాలని వారి కుటుంబాలకు భద్రత కల్పించాలని అన్నారు. రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల చట్టాన్ని అమలు చేయాలని వ్యవసాయ కార్మిక లకు ఉపాధి కల్పించి చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. కావున దేశవ్యాప్తంగా ఈరోజు సమ్మెలో కార్మికులందరికీ లేబర్ కోడ్స్ రద్దుచేసి ఎనిమిది గంటల పని విధానాని అమలు చేయాలని తదితర డిమాండ్లతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కార్మికులకు,ఉద్యోగులకు రక్షణ కల్పించే విధంగా చూడాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూ టీ ఎఫ్ నాయకులు అబ్దుల్ లతీఫ్, సిఐటియు నాయకులు షేమిమ్ బేగం, సూర్యపద్మావతి, మాధవి, బీబీ, యువజన సంఘం మండల కార్యదర్శి నక్కీ హరి, మదన గోపాల్ లతో పాటు మోటార్,అంగని వాడి,ఆశ, ఆటో, మునిసిపల్, గ్రామ పంచాయతీ, బిల్డింగ్ వర్కర్స్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియు ఆధ్వర్యంలో డోన్ పట్టణంలో సమ్మె విజయవంతం




**డోన్ ప్రజా జ్యోతి :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ఉద్యోగ ఉపాధ్యాయ రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక హక్కులు కాల రాసే లేబర్ కోడ్ ల రద్దు కొరకు అఖిల భారత ట్రేడ్ యూనియన్ లు సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా డోన్ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె విజయవంతంగా జరిగింది.గురువారం స్థానిక కొండపేటలోని సిఐటియు మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం నుండి వందలాది మంది కార్మికులు బేతంచెర్ల సర్కిల్ రైల్వే గేట్లు పాత బస్టాండ్ గాంధీ సర్కిల్ మీదుగా ఎమ్మార్వో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.మాణిక్యం శెట్టి,టి.శివరాం, సీనియర్ నాయకులు జి.కొండయ్య,పి.రామాంజనేయులు,సిఐటియు మండల కో కన్వీనర్ బి.నాగమద్దయ్య,పట్టణ ఉపాధ్యక్షులు నక్కీ శ్రీకాంత్, సిఐటియు ప్యాపిలి మండల కార్యదర్శి ఎస్.ఏ.చిన్న రెహమాన్, యుటిఎఫ్ నాయకులు బి.వై.సుబ్బరాయుడు, జిరామమూర్తి, అబ్దుల్ లతీఫ్,ఆశా నాయకురాలు బి.వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.అక్కడ జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ నాలుగు లేబర్‌కోడ్‌ల అమలు పేరుతో ఇప్పటి వరకు ఉన్న కార్మిక చట్టాల రక్షణ కవచాన్ని ఛేదిండానికి నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందని ఎన్నో పోరాటాలు, త్యాగాలతో కార్మిక వర్గం రక్తం చిందించి సాధించుకున్న హక్కులపై కార్పొరేట్లకు లాభాలను దోచిపెట్టడమే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ కనుసన్నలలోని కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తున్నదన్నారు.ఇది యూనియన్ల ఏర్పాటుకు అడ్డంకులు,సమ్మె హక్కుపై ఆంక్షలు,శాశ్వత ఉ ద్యోగాల స్థానంలో కాంట్రాక్టు, గిగ్ పనులు,భద్రతా చర్యలకు తూట్లు పొడవడం తదితర చర్యలతో తెచ్చిన లేబర్‌కోడ్లు దేశ వ్యాప్తంగా కార్మికుల జీవితాలకు ప్రమాద ఘం టికలు మోగించాయ న్నారు. అందుకే కార్మిక వర్గం మను గడ సాగించాలంటే లేబర్ కోడ్‌ల రద్దు తప్ప మరో మార్గం లేదన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడినా డాలని లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలనికార్మికులు పోరాడి సాధించుకున్న పాత కార్మిక చట్టాలనే అమలు చేయాలని, విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగం లోనే కొనసాగిం చాలని,గ్రామీణ పేదల ఉపాధి హక్కును దిగమింగిన కేంద్రం తీరు గర్హనీయమని మహాత్మా గాంధీ పేరుని తొలగించడం హేయమైన చర్య అని దానిని యథాతతంగా పునరుద్ధరిం చాలని,ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,కనీస వేతనం 26,000 ఇవ్వాలని,స్కీం వర్కర్లను కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని,సిపిఎస్ రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,ప్రభుత్వ సంస్థల విక్రయాలను ఆపాలని,బ్యాంకు ఉద్యోగులకు వారంలో ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్పొరేటు-మతతత్వ కూటమి ప్రభుత్వాలు సాగిస్తున్న ప్రజా కంటక పాలనకు వ్యతిరేకంగా కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులతో సహా సమస్త శ్రమజీవులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. కేజీబీవీ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు యు.శ్రీనివాసులు,సూరన్న, మహేష్,ప్రైవేట్ స్కూల్ బస్సు వర్కర్స్ యూనియన్ నాయకులు మద్ది లేటి, మహేష్,నాగరాజు,శివలింగస్వామి, ధనుంజయగౌడు,రంగస్వామి,అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుమలత, మున్సిపల్ యూనియన్ నాయకులు ఆవులయ్య,హైమా రావుఏసు రత్నం,చిన్న మల్కాపురం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాముడు,ప్యాపిలి సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు,సహాయ కార్యదర్శి జలదుర్గం శ్రీనివాసులు, జలదుర్గం పి హెచ్ సి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు గార్లదిన్నె లక్ష్మీదేవి, రామకృష్ణాపురం కృష్ణవేణి,ఐద్వా నాయకురాలు షమీం బేగం, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కి హరి తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ల అమలును ప్రతిఘటిస్తాం

**– సీఐటీయూ**



**హోళగుంద, ఫిబ్రవరి 12, ప్రజా జ్యోతి న్యూస్ –** దేశంలో ఉద్యోగులు కార్మి కుల పట్ల చాలా వివక్షత కొనసాగుతున్నదని,లేబర్ కోడ్ల అమలును ప్రతిఘటిస్తామని సీఐటీయూ నాయకులు నాగరాజు అన్నారు.గురువారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా స్థానిక వాల్మీకి సర్కిల్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం రైతు సంఘం నాయకులు వెంకటేష్, ఇఫ్టు నాయకులు సవరప్ప,మునిస్వామి. ఈరన్న, ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు వెంకటేష్, సీపీఐ నాయకులు రంగన్న, వి ఆర్ ఎ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య, ఆశ వర్కర్ సలోమీ, అంగన్వాడీ టీచర్ ప్రమీల మాట్లాడుతూ...దేశంలో ఉద్యోగులు కార్మి కుల పట్ల చాలా వివక్షత కొనసాగుతున్నదని అన్నారు. కార్మికులకు దాదాపు 12 సంవత్సరాలుగా కనీస వేతన చట్టాన్ని సవరించలేదని , ప్రభుత్వం పెట్టుబడిదారులకు మాత్రం లక్షల కోట్ల రూపాయలు రాయితిలిస్తూ వారిని మరింత ధనవంతులు గా మారుస్తున్నదని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనాలు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా, మొండి చేయి చూపిందని మండిపడ్డారు. బ్రిటిష్ కాలం నుంచి కొనసాగిన కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు.సమాజ సేవకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న అంగన్వాడీలకు ఇంటింటికి ఆరోగ్య సేవలు చేస్తూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతున్న ఆశ వర్కర్లకు, కేంద్ర ప్రభుత్వం పది సంవత్సరాలుగా వేతనాలు పెంచకుండా జాప్యం చేస్తున్నదని అన్నారు. వి ఆర్ ఎ లకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె హక్కును నిర్వీర్యం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మిక వర్గం రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పతనం అవుతుందని అన్నారు.సమ్మెలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు,ఆశావర్కర్లు, రైతు, వి ఆర్ ఎ సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, సమతగేరి హమాలీ సంఘాలు,ఆటో, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులు కాపాడాలి -- లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

**సిఐటియు ఆధ్వర్యంలో ఎటపాకలో భారీ ర్యాలీ**





**ఎటపాక, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపట్టిన సమ్మెలో భాగంగా గురువారం ఎటపాకలో సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎటపాక వైటీసీ కేంద్రం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు కార్మికులు నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. “కార్మిక హక్కులు కాపాడాలి”, “లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి” అనే నినాదాలతో ప్రాంతం మార్మోగింది.ర్యాలీ అనంతరం నిర్వహించిన సభలో సిఐటియు జిల్లా నాయకులు ఐ.వి., మండల కన్వీనర్ పులుసు బాలకృష్ణ, ఐద్వా జిల్లా కార్యదర్శి ఐ. పద్మ తదితరులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పది గంటల పని విధానాన్ని అమలు చేయాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, పది గంటల విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ధారించాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా మార్చాలని, అసంఘటిత రంగ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికులకు భారంగా మారిన బిఎన్ఎస్ చట్టాన్ని రద్దు చేయాలని, ప్రభు త్వ రంగ సంస్థల ప్రైవేటీకర ణను నిలిపివేయాలని సూచించారు.నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ చట్టం 1996, వలస కార్మికుల సంక్షేమ చట్టం 1970లను పటిష్టంగా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఎల్ఐసి పాలసీలపై జిఎస్టీని రద్దు చేయాలని, ఎల్ఐసి ఏజెంట్లకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ర్యాలీలో అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు, వీఆర్ఏలు, గ్రామ దీపికలు, భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్లు, ఆటో యూనియన్, పోస్టల్ యూనియన్, ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కో-కన్వీనర్ తోట శ్రీను, పోస్టల్ నాయకులు గంపల హరనాథ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి. హుస్సేన్, ఐద్వా మండల అధ్యక్షులు జి. కమల, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సూర్యకుమారి, సుశీల, విజయకుమారి, ఆశా వర్కర్స్ యూనియన్ పద్మ, వీఆర్ఏల యూనియన్ దేగల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.సమ్మెకు ప్రజల మద్దతు లభిస్తోందని, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగుతుందని నేతలు స్పష్టం చేశారు.

# శంఖవరం గ్రామంలో పర్యటించిన ముద్రగడ....



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ :బి ఎస్ .వి ప్రసాద్ :** శంఖవరం మండలం శంకవరం గ్రామానికి చెందిన కానేటి అప్పన్నబాబు సోదరుడు కానేటి యతుమని ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది . ఈరోజు వారి వాసానికి వెళ్ళిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు యతుమని మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది ఈ సందర్భంగా గారిబాబు యతుమని ఆత్మకు శాంతి కలగాలని కోరుకుని వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించి వారికి ధైర్యం చెప్పారు. ఈ విధంగా ఆయనతోపాటు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు

## ఒమ్మంగి గ్రామం లో మురళిరాజు గారు పర్యటన



**కాకినాడ జిల్లాప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ .వి ప్రసాద్ :** ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామం లో కాకినాడ నాగాయమ్మ ఇటీవల కాలంలో అకాల మరణం చెందినారు వారి కుమారులు దేవిడ్ రాజు,నూకరాజు ని కాకినాడ కుటుంబ సభ్యులను పరామర్శించి నాగాయమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించి ఆ నిరుపేద కుటుంబాలకు రు5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించినప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఉ నరసాపురం పార్లమెంటు పరిశీలకులుడ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు గారుఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు గంట గంగబాబు ,తోలేటి శేఖర్,గంట లచ్చబాబు (బుజ్జి ) ,సుంకర తమ్మారావు ,గంట చిట్టిబాబు ,నార్లంక వెంకన్నబాబు ,దారా నూకరాజు ,కోప్పన సత్తిబాబు ,రామకుర్తి ఏసుబాబు ,చెవల వెంకన్న ,బాలరాజు ,గంట పండు ,కోలుమాటి చిన్ని ,కోలా తాతబాబు ,దాడి పుత్రయ్య , మారెళ్ళ అప్పనబాబు, వారి కుటుంబ సభ్యులు ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు

## తామరపల్లి పంచాయితీ కన్నవరం గ్రామం లో ప్రభుత్వ పాఠశాల నందు తల్లితండ్రుల కమిటీ మీటింగ్






**ఫిబ్రవరి 12: ప్రజా జ్యోతి రిపోర్టర్ డి లోకేష్ :** రంపచోడవరం తామరపల్లి పంచాయతి కన్నారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల నందు ఏర్పాటు చేసిన తల్లితండ్రులు కమిటీ సమావేశంలో పాలొగొన్నా ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో పిల్లల విద్య,మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారో లేదో పరిశీలించాలని,కమిటీలో మనం అందరం ఉన్నాం అంటె నామ మాత్రంగా ఉండడకూడదు అని కమిటీ ప్రతి నెల ఒక సమావేశం ఏర్పాటు చేసుకోవాలని పిల్ల విద్యాఅభ్యాసం కాకుండా స్కూల్ ని అభివృద్ధి పరిచే భాగంగాలో మనం వంతు సహారం అందించాలని మన పాఠశాలలు బిల్లిడింగ్ మంజూరై ఉందని గత మండల సర్వ సభ్య సమావేశంలో అడగగా మార్చి నెలల మొదలు పెడతారని అధికారులు తెలిపారని తెలిజేశారు పిల్ల విద్య అబ్యాసంలోగాని భోజనం విషయంలోగాని ఎక్కడ లోపం ఉన్న ఉన్నత అధికారులు దృష్టిలో పెట్టడం జరుగుతుందని ఉపాధ్యాయులకు సూచించారు ఈ కార్యక్రమంలో కమిటీ వైస్ చైర్మన్ పద్మ,వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాస్, వికా వెంకన్న,కమిటీ మెంబెర్స్,గ్రామస్తులు తదితరులు పాలొగొన్నారు

## సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ..



**హోళగుంద, ఫిబ్రవరి 12, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల పరిధిలోని సులువాయి గ్రామంలో గురువారం 20 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఇన్చార్జి బాధ్యతలు తీసుకున్న మూడు నెలల్లోనే మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి బాటలో దూసుకెళ్తుందని అన్నారు.సులువాయి గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి అని అన్నారు. ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ ల ఆదేశాల మేరకు గ్రామ ప్రజలు సిసి రోడ్లు నిర్మాణ పనులకు శుభ ముహూర్తంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ లకు టిడిపి నాయకులు, గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి రంగస్వామి,కే భీమిలింగప్ప చౌదరి,కుంబార్ లక్ష్మణ, పింజర్ వన్నూరు సాబ్, ఉప్పర్ రమేష్,ఉప్పరి తిమ్మప్ప, గంగాధర, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అడ్డతీగల మండలంలో మూసివేయబడ్డ వైన్ షాపులు తిరిగి టెండర్లు వేసుకోవడానికి కలెక్టర్ గారి ఆదేశాలు

**ఫిబ్రవరి 12: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్ :** ది 12.02.2026 వ తేదీ నందు గౌరవ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల అనుసారం రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల అడ్డతీగల మండలం నందలి గతంలో రద్దు కాబడిన +ూా చీూ. ూూా=/28 వైన్ షాపులకు తిరిగి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని దీని ప్రకారం ఈ క్రింది లింక్ (https://oc.hpfsproiect.com/) ను ఉపయోగించి ఆన్లైన్ నందు దరఖాస్తులు చేసుకొనవచ్చని లేదా రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ను సందర్శించి తగినంత సమాచారం ఇచ్చి అప్లై చేసుకుని వచ్చును అని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ గారు పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది. సదరు ఒక్కొక్క అప్లికేషన్ కి రెండు లక్షలు అప్లికేషన్ ఫీజు చెల్లించవలెనని ఇది గవర్నమెంట్ కు చెందుతుంది అని షాపు తగలనీయెడల వెనుకకు రాదు అని తెలిపినారు ఆసక్తిగల అభ్యర్థులు ది 21.02.2026 వ తేదీ సాయంత్రం 05.00 గంటల లోపు ఆన్లైన్ ద్వారా గాని ఆఫ్లైన్ ద్వారా గాని అప్లై చేసుకునే వాళ్ళని అదేవిధంగా అప్లై చేసిన అభ్యర్థులందరూ 23.02.2026 వ తేదీనందు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ గారి ఆఫీసు నందు జరగబోవు లాటరీ ప్రక్రియకు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపినారు.

## ఎల్లార్తి దర్గాలో ప్రత్యేక ఫాతెహాలు..



**హోళగుంద, ఫిబ్రవరి 12, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో వెలసి, రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాలలో గురువారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండే కాక కర్ణాటక,తెలంగాణ,మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్గాలను దర్శించుకుని ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించారు. దర్గాకు వచ్చిన భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా దర్గా నిర్వాహకుడు షాపిర్ ఖాన్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అదేవిధంగా గురువారం సందర్భంగా మండల కేంద్రంలోని సాయిబన్న దర్గా,సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** మెగాస్టార్ చిరంజీవి వీరాభిమానిగా జనసేన పార్టీ సీనియర్ నాయకుడిగా ఎన్నో సేవలు అందించినటువంటి గుంతకల్లు పట్టణానికి చెందిన పూల రమణ జన్మదినం సందర్భంగా పామిడి పట్టణంలో ఉన్నటువంటి జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ప్రత్యేక పూజలు చేసి ప్రభుత్వ ఆసుపత్రి నందు పాలు బ్లడ్ పంపిణీ చేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం జనసేన పార్టీ నాయకుడు కత్రిమల సుబ్బు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి చిరంజీవి పార్టీ కుటుంబాన్ని వెంటనే ఉంటూ ఏమాత్రం పదవులు ఆశించకుండా పార్టీ కోసం పని చేస్తానని ఎవరు ఎన్ని విమర్శలు చేసినా కేవలం నాకు జనసేన పార్టీలో పని చేస్తూ ముందుకు పోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి పూలరమణా ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఎందుకంటే చాలామంది జనసేన పార్టీలో పదవులు రాక కార్యక్రమాలు వదిలేసి పక్క పార్టీలకు వెళ్లిపోయారు కానీ పూలరంలో మాత్రం ఎల్లప్పుడూ పార్టీ కోసం పని చేస్తూ ఉండటం చాలా సంతోషకరమైన విషయమని తెలియజేశారు ఈ శ్రీ భోగేశ్వర కమిటీ మెంబర్ జనసేన పార్టీ నాయకుడు వడ్డే రాము,ప్రధాన కార్యదర్శి షేక్షావలి,జమీర్,ఖాజా ,లక్ష్మణ్,ఆటో సిద్ద,,రవి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు


# మంగళగిరి టీడీపీ పార్టీ కార్యాలయంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శుల సమావేశం

## పాల్గొన్న మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఈ.గోవిందు గౌడ్



**హోళగుంద,ఫిబ్రవరి 12, ప్రజా జ్యోతి న్యూస్ –** మంగళగిరి టీడీపీ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన టీడీపీ మండల ప్రధాన కార్యదర్శుల సమావేశానికి ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు హొళగుంద మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ హాజరయ్యారు. హాజర య్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విచ్చేసి పార్టీ కేడర్ బలోపేతం, కార్యకర్తల పాత్ర మరియు బాధ్యతలపై దిశా నిర్దేశం చెస్తు టీడీపీ క్యాడర్ కేర్ ట్రైనింగ్ మాడ్యూల్ గురించి వివరిస్తూ,తెలుగుదేశం పార్టీలో రాజకీయాలు కేవలం అసెంబ్లీల్లో గెలుపు కోసం మాత్రమే కాదని, కార్యకర్తల నమ్మకం, నిబద్ధత, వారు ప్రతిరోజూ చేసే సేవల మీదే పార్టీ భవిష్యత్ ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఇతర పార్టీల్లో కార్యక ర్తలను ఎన్నికల సమయంలో ఉపయోగించుకుని తర్వాత గాలికి వదిలేస్తారని,కానీ టీడీపీ దృష్టిలో కార్యకర్తలే అధినేత అని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ గారి ఆలోచనలతో ప్రారంభమైన ఈ మహత్తర ప్రయాణాన్ని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తుండగా, గౌరవ మంత్రి శ్రీ నారా లోకేష్ గారు తీసుకుంటున్న చొరవతో పార్టీకి మరింత బలం చేకూరుతోందని పేర్కొన్నారు. కార్యకర్తలే పార్టీకి అసలైన శక్తి అని,టీడీపీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు తోడుగా ఉంటుందని తెలిపారు.

# జాతీయసేవా అవార్డు అందుకున్న బాలస్వామిని సన్మానించిన దళిత వేధిక నేతలు



**పోరుమామిళ్ల అర్బన్ ఫ్రిబవరి 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోరుమామిళ్ల పట్టణం లో ఆంధ్రప్రదేశ్ దళితవేధిక జిల్లా అధ్యక్షుడుచిన్నఓబీగాండ్లఓబయ్య,బాస్ స్వచ్ఛందసేవాసం స్థఅధినేత ఓ.యోహాను,దళిత నాయకులు పుల్లయ్య,చిన్నయ్య,లుపూ లమాలలు,శాలువా లతోఘనంగాసన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూజర్నలిజంలోఅనేక దినపత్రికలలోఎలక్ట్రానిక్ మీడి యారంగంలోసుదీర్ఘకాలంగా30సంవ త్సరాలపాటుప్రజా సమస్యలపై ఎన్నోకథనాలనురాసిఅధికారులలో కదలికలుతెచ్చిపరిష్కారంచూపడమేకా కుండా,ప్రజాసమస్యలపైకలంతోనిరంతరంపోరాటంచేస్తూ,మరొకప్రక్కఎరుకల,యానాదు కుటుంబాలకుఅండగానిలిచిఎన్నోసేవలుఅందిస్తూ,అభాగ్యులకునేనున్నానంటూసేవలు అందిస్తున్న గుడిమేబాలస్వామిసేవలనుగుర్తించి అంతర్జాతీయ గుర్తింపు పొందిన మదర్ సొసైటీఆధ్వర్యంలోశ్రీఅల్లూ రి సీతారామ రాజుజాతీయసేవా పురష్కారఅవార్డుప్రదానం చేశారన్నారు. ప్రస్తుతంగుడిమేబాలస్వామిఅనేకపత్రికలలోపనిచేస్తున్నారు. ఈసందర్భంగాసేవ లను మదర్ సొసైటీ ఫౌండర్ మల్లాది ప్రసాద్ రావుకొనియాడారు. ఈసంద ర్భంగాబా లస్వామిమాట్లాడుతూసముద్రానికిఅలఎంతఅందమో.. సేవకునికిఅవార్డులు,పురష్కారాలుఅం తేఅందమన్నారు. ఈపురష్కారంనాకుమరింతభాద్యతలుపెంచిందన్నారు. నాకుఅల్లూరిసీతారామ రాజుజాతీయఅవార్డురావడానికినావెనుకాలకడపజిల్లాకోర్టులోన్యాయవాదిగాపనిచేస్తున్న డాక్టర్ జాలాప్రభాకర్ ప్రధానకారణం అన్నారు. ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దళి తవేధిక జిల్లా అధ్యక్షుడు చిన్న ఓబీగాండ్ల ఓబయ్య, యోహాను మాట్లాడుతూ జర్నలిజంలో ఎన్నో సేవలు అందించి,పేదల పక్షాన కలం పోరాటం చేసిన బాలస్వామి కి శ్రీ అల్లూరి సీతారామరాజు జాతీయ సేవా అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ఇంకా మరిన్ని పురస్కారాలు రావాలని కోరారు.

# ఎమ్మెల్యే వరద కృషితో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి యునాని కళాశాల మంజూరు!



**ఫిబ్రవరి 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గానికి "యునాని" మెడికల్ కళాశాల 70 కోట్ల రూపాయలతో మంజూరు అయినదని శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. యునాని మెడికల్ కళాశాల మంజూరు చేసినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కి కృతజ్ఞతలు తెలియ జేశారు. కళాశాల నిర్మాణం కొరకు త్వరలో భూసేకరణ జరిపి కళాశాల నిర్మాణం మొదలుపెట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# జీలుగుమిల్లిలో కదం తొక్కిన కార్మిక లోకం






**కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని.**

**డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా జీలుగుమిల్లి మండల కేంద్రం కార్మిక గర్జనతో హోరెత్తింది. మండలంలోని అన్ని ప్రధాన కార్మిక సంఘాల.**

**నాయకులు, కార్మికులు ఏకమై భారీ ర్యాలీ నిర్వహించి, స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు**

**ఫిబ్రవరి..12( ప్రజాజ్యోతి /జీలుగుమిల్లి) :** జీలుగుమిల్లి మండల కేంద్రంలో కదం తొక్కిన కార్మిక సంఘాలు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండలంలోని కార్మిక సంఘాలన్నీయు సమ్మెలో పాల్గొని తాసిల్దార్ ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించారు పని గంటలు ఎనిమిది గంటల నుంచి 12 గంటలకు మార్చారు ఓవర్ టైం కి అదనపు జీతం చెల్లించకుండా చేశారు ఇప్పటివరకు ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ చేయాలంటే కనీసం ఏడుగురు కార్మికులు ఉంటే చాలు లేబర్ కోడ్స్ ప్రకారం కనీసం వందమంది లేదా 10% మంది కార్మికులు ఉండాలని మార్చారు. ఇప్పటివరకు ఈఎస్ఐ వర్తించాలంటే పదిమంది ఒక యజమాని కింద పనిచేస్తూ ఉండాలి లేబర్ కోర్సు ప్రకారం 20 మందికి మార్పు ఒక కాంట్రాక్టర్ కింద ఇప్పటివరకు 20 మంది కార్మికులు పనిచేస్తే ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ కనీస వేతనాలతో సహా అన్ని హక్కులు వర్తిస్తాయి దానిని ఇప్పుడు 50 మంది గా మార్పు భవిష్యత్తులో కాంట్రాక్ట్ కార్మికులకు ఏ చట్టాలు వర్తించవు స్కీం వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి మెనూ చార్జీలు పెంచాలని పెరిగిన ధరలు కనుగుణంగా ఒక్కొక్క విద్యార్థికి 20 రూపాయలు ఇవ్వాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుంచి యాక్సిడెంట్ గా చనిపోయిన కార్మికులకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సహజ మరణానికి రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని 60 సంవత్సరాల దాటిన కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని మిడ్ డే మిల్ వర్కర్స్ కి అంగన్వాడీ సెంటర్లకు గ్యాస్ ఉచితంగా అందించాలని తదితర డిమాండ్లతో అందరూ సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడీలు సిఐటియు అధ్యక్షురాలు ఊర్ల నాగమణి తెల్లం వేస్తారు పూర్ణావతి ఆశ వర్కర్స్ రమణ ప్రశాంతి చిన్నదుర్గం వివోఏలు రమణ నరసింహారావు మంగతాయారు మిడ్ డే మిల్ వర్కర్లు మురళి మంగ అనసూయ సిఐటియు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు రైతు సంఘం మండల కార్యదర్శి సిరి బత్తుల సీతారామయ్య సుంకవల్లి శేషగిరి కోటపాటి రమేష్ నేలటూరి అప్పారావు నేలటూరి నిర్మల ఎంఎల్ పార్టీ నాయకులు భూషణం కటకం నాగేశ్వరరావు సిపిఐ నాయకులు శ్రీను వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కారం దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లగూడెంలో శివరాత్రి వేడుకలకు ముస్తాబవుతున్న శివాలయం

## కాకతీయుల నాటి పురాతన ఆలయంలో వెల్లివిరియనున్న ఆధ్యాత్మిక శోభ



ఎటపాక, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎటపాక మండలం గొల్లగూడెం గ్రామంలోని గోదావరి తీరాన వెలసిన ప్రాచీన శివాలయం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడుతోంది. కాకతీయుల కాలం లో నిర్మితమైన ఈ చారిత్రక దేవాలయం శివరాత్రి వేడుకల సందర్భంగా అంగరంగ వైభవంగా ముస్తాబవుతోంది. ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో, పుష్పాలతో, తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించబడుతుండగా, భక్తుల రాకతో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

**చారిత్రక వైభవం -- భక్తుల అచంచల విశ్వాసం**

కాకతీయుల శిల్పకళా వైభవాన్ని ప్రతిబింబించే ఈ శివాలయం శతాబ్దాల చరిత్రను సాక్షిగా నిలుస్తోంది. నిర్మాణ శైలి, శివలింగం ప్రతిష్ఠ, భక్తులను ఆకర్షిస్తాయి. ఇక్కడ కొలువైన పరమేశ్వరుడిని దర్శించుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని భక్తుల గాఢ నమ్మకం. ప్రతి ఏడాది శివరాత్రి సందర్భంగా సమీప గ్రామాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు.

**ఘనంగా శివరాత్రి వేడుకలు**

మహా శివరాత్రి రోజున ప్రత్యేక అభిషేకాలు, రుద్ర పారా యణాలు, రాత్రంతా జాగరణ కార్యక్రమాలు నిర్వహించను న్నారు. ముఖ్యంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్స వం ఈ వేడుకల ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగే ఈ కళ్యాణోత్సవాన్ని వీక్షించేందుకు భక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

**భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు**

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టింది. క్యూ లైన్లు, నీడ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. తాగునీటి సదుపాయం, వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాన్ని కేటాయి ంచారు. భక్తుల భద్రత కోసం బందోబస్తు కల్పించనున్నారు.

**అన్నప్రసాదం -- తీర్థప్రసాదం**

స్వామివారి కళ్యాణం అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ బలుసు సునీల్ మాట్లాడుతూ, "కాకతీయుల నాటి ఈ పుణ్యక్షేత్రంలో శివరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నాం. భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నాం" అని అన్నారు. గొల్లగూడెం శివాలయంలో జరగనున్న ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో భక్తులు భారీగా పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

# చిలకలూరు గ్రామంలో ఘనంగాపార్వేట ఉత్సవాలు.



**రుద్రవరం ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలంలోని చిలకలూరు గ్రామంలో గురువారం ఘనంగాపార్వేట ఉత్సవాలు జరిగాయి. అహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ పల్లకి చందలూరునుంచి గ్రామ సమీపంలోకి రాగానే గ్రామ పెద్దలు ఆనవాయితి ప్రకారము డప్పులు,మంగళ వాయిద్యాలతో ఉత్సవ పల్లకిని గ్రామంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపిక చేయబడిన తెలుపుపై ఉత్సవ పల్లకిని కొలువు తీర్చు గ్రామస్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఆళ్లగడ్డలో పాలిటెక్నిక్ పరీక్షల నిర్వహణకు పర్యవేక్షణ - ఎం పీ రాజేష్




**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రతి సంవత్సరం విద్యాశాఖ నిర్వహించే పాలిటెక్నికల్ ఎంట్రన్స్ పరీక్షలకు ఆళ్లగడ్డలో పాలీసెట్ పరీక్షల నిర్వహణ కోసం పరీక్షా కేంద్రాలను పరిశీలన కొరకై ఎం పీ రాజేష్ ( హెడ్ ఆఫ్ ద ఎలక్ట్రానిక్స్ మరియు ఎలక్ట్రికల్స్) కె ఎస్ ఆర్ వరప్రసాద్ ( అబ్జర్వర్ ) పల్లె రాజశేఖర్ ( అసిస్టెంట్ అబ్జర్వర్ ) బృందం ఆళ్లగడ్డలోని వై పి పి ఎం ప్రభుత్వ హైస్కూల్ , హెడ్మాస్టర్ వీర రాఘవయ్య ప్రజ్ఞ విద్యాసంస్థల డైరెక్టర్ , కే హేమలత రెడ్డి విశ్వశాంతి స్కూలు హెడ్మాస్టర్ వరలక్ష్మి ఇరువురితో సెంటర్స్ యొక్క నిర్వహణకు కావలసిన సదుపాయాలను వారికి వివరించి పాలీసెట్ పరీక్ష సెంటర్ల లో పరీక్ష నిర్వహిస్తామన్నారు దీని యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా నంద్యాల, కర్నూలు సెంటర్లోనే కాకుండా దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి ఏటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలకు సరైన సమయంలోనే అందుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ బేతంచెర్ల ప్రాంతాలలో పరీక్షలు నిర్వహించేందుకు మా బృందం ఇక్కడ రావడం జరిగింది అని ఎం పీ రాజేష్ తెలిపారు.


# గొర్రెల పెంపక రంగంలో నికర ఆదాయం ద్వారా రైతుల ప్రగతి సాధించే లక్ష్యంతో శిక్షణ శిబిరం

## నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ సందర్శన తో ముగిసిన శిబిరం




**ఫిబ్రవరి 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** పశు సంవర్ధక ఉత్పత్తి మరియు నిర్వహణ విభాగం, ప్రొద్దుటూరు పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం మూడవ రోజు శిక్షణార్థులు నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ను జమ్మలమడుగు లో సందర్శించారు..ఈ సందర్భంగా జమ్మలమడుగు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి గొర్రెల పెంపకందారులకు క్రిమినాశనం టీకాలు, సమతుల్య ఆహార నిర్వహణ, ఆరోగ్య పరిరక్షణ, గృహ నిర్వహణ వంటి ముఖ్యమైన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా ఉత్పాదకత పెరిగి రైతులకు అధిక నికర ఆదాయం లభిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమానికి శిక్షణ సమన్వయకర్త డాక్టర్ డి. ఇందిర నాయకత్వం వహించారు. డాక్టర్ విజయ్, డాక్టర్ జాన్ సుధాకర్, డాక్టర్ గాయత్రి, డాక్టర్ ప్రశాంత్ పాల్గొన్నారు. శిక్షణార్థులు ఫారంలో అమలవుతున్న ఆధునిక నిర్వహణ పద్ధతులను ప్రత్యక్షంగా పరిశీలించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. దీంతో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఈ శిక్షణ ద్వారా గ్రామీణ గొర్రెల పెంపకందారులకు శాస్త్రీయ అవగాహన పెంపొందించి, గొర్రెల పెంపక రంగంలో నికర ఆదాయం ద్వారా రైతుల ప్రగతి సాధించడమే ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

# బద్వేల్ అర్బన్ ఎస్సైగా కొండారెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** బద్వేల్ అర్బన్ ఎస్సైగా కొండారెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. బదిలీలో భాగంగా పోరుమామిళ్ల లో విధులు నిర్వహిస్తున్న కొండారెడ్డి బద్వేల్ అర్బన్ ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు. పట్టణంలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నేరాలను అదుపులో ఉంచడానికి తన వంతు కృషి చేస్తానని ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆయనకు పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా చింతూరులో కదం తొక్కిన కార్మికులు.

**చింతూరు ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం చింతూరు లో ఏర్పాటు చేసిన సభ కారం సుబ్బారావు అధ్యక్షతన జరిగింది.గిరిన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ సమ్మెను ఉద్దేశించి మాట్లాడినారు. ప్రధానంగా నాలుగు లేబర్ కోడ్లు ప్రవేశపెట్టి కార్మికుల శ్రమను దోచుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. పని గంటల విధానాన్ని మార్చివేసి దోపిడీ వ్యవస్థను ప్రవేశ పెట్టేందుకే లేబర్ కోడ్లను ముందుకు తెస్తుందన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పేరు మార్చుతూ జి రామ్ జి పేరుతో ఉపాధి పథకాన్ని ఆర్ఎస్ఎస్ కబంధహస్తాల్లో బంధించే ప్రయత్నం చేస్తుందని దీనికి ప్రతి ఒక్కరు వ్యతిరేకించి ప్రజా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు మండల కార్యదర్శి పోడియం లక్ష్మణ్ మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనాలు పెంచకుండా ఏళ్ల తరబడి వెట్టిచాకిరి చేయిస్తూ బానిసలుగా కార్మికుల బ్రతుకులు మారుస్తుందని ప్రశ్నించే గొంతుకలను నొక్కేసే విధంగా ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని ఇటువంటి ప్రభుత్వానికి పోరాటాల ద్వారానే గుణపాఠం చెప్పాలన్నారు. మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు మడివి శ్రీదేవి మాట్లాడుతూ మోడీ పాలనలో కూటమి ప్రభుత్వం విద్యుత్ బిల్లులు పెంచుతూ ఉందని విద్యుత్ బిల్లులు సవరణ పేరుతో భారం మోపుతుందన్నారు. రోజు రోజుకు నిత్యాసర వస్తువులు పెరుగుతున్నాయని మహిళలకు కూటమి ప్రభుత్వం 18 వేల రూపాయలు అధికారంలోకి వస్తే ఇస్తామని చెప్పిన హామీ మరిచిం దన్నారు. 50 ఏళ్లకే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వారికి పింఛను అమలు చేస్తామని చెప్పి రెండు సంవత్సరములు కావస్తున్న నేటికీ అమలు చేయలేద న్నారు. యూటీఎఫ్ జిల్లా నాయకులు పండా కృష్ణయ్య మాట్లాడుతూ రైతుల పంటలకు గిట్టు బాటు ధర కల్పించకుండా ఎరువుల సబ్సిడీ కూడా నామ మాత్రం గానే ఇచ్చిందని ప్రైవేటీకరణ పేరుతో నేడు విద్యారం గాన్ని భ్రష్టు పట్టించిందన్నారు. పిల్లలను ప్రభుత్వ బడిలోనే చదివించాలని యు టి ఎఫ్ ఏర్పాటు చేసిన ప్రభుత్వ బడిలోనే చదవాలి విద్యలో ఎదగాలని కార్యక్రమం ప్రారంభిం చిందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చదివిస్తూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం విద్యాభ్యాసం ఎలా జరుగుతుందో తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరిస్తూ పాఠశాలలలో తరచూ వెళ్లి పరిశీలించాలన్నారు. అనంతరం ఎర్రంపేట



ఆర్టీసీ బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్, అంబేద్కర్ సెంటర్ ఇందిరా , రాజీవ్ సెంటర్ వరకు 400 మంది మహి ళలు సిఐటియు జెండాలు పట్టుకొని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మొట్టం రాజయ్య, మడకం చిన్నయ్య, మహిళా సంఘం నాయకులు మల్లం సుబ్బమ్మ, అంగనవాడి రంగం, ఆశ వర్కర్స్ రంగం, వెలుగు వివో ఏ రంగం, స్కూల్ శానిటేషన్, ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం, విఆర్ఓ రంగం, జిసిసి రంగం నుండి నాయకులు సోడి దుర్గారావు, నూక రత్నం, రవ్వ వీరమ్మ, పుష్ప, సురేష్, రాములమ్మ, కుంజ రామయ్య, సోడి సుబ్బయ్య, స్వామి పాల్గొన్నారు.

# రైతులువ్యవసాయ సమాచారం కోసం యాప్ లు డౌన్లోడ్ చేసుకోవాలి.

## వ్యవసాయ అధికారి సుమతి

**రుద్రవరం ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి న్యూస్ :** వ్యవసాయ సమాచారం కొరకు యాప్ లు డౌన్లోడ్ చేసుకోవాలని వ్యవసాయ అధికారి సుమతి రైతులకు సూచించారు. గురువారం ఆమె మాట్లాడుతూమండలం లోని రైతు సోదరులకు వ్యవసాయ శాఖ ద్వారా అమలుచేస్తున్న పలు పథకాలకు సంబందించిన సమాచారాన్ని రైతులు సులువుగా తెలుసుకునేందుకు విలుగా స్మార్ట్ ఫోన్ ఉన్న రైతులు తమ మొబైల్ లో డ్రోన్ ఉభరైజషన్ యాప్ మరియు ~~~×మీ 2. ా అనే యాప్ లను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని రైతులు ఈ రెండు యాప్లను డౌన్లోడ్ చేసుకొంటె వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న పథకాల ద్వారా సమాచారం అలాగే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తెలుసుకోవచ్చుని రైతులకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్ వారి సౌజన్యంతో రూపొందించబడిన ఉబరైజేషన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవడం వలన కిసాన్ డ్రోన్ పరికరాన్ని అద్దె ప్రాతిపదికన బుక్ చేసుకోవడానికి ఉభరైజేషన్ యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు అలాగే ఏ పి ఏ ఐ ఎం ఎస్ 2.0 అనే యాప్ ను డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా రైతులే స్వయంగా పంట నమోదు వివరాలు చేసుకోవడం మరియు తప్పులు ఉంటే సరి చేసుకోవడం వంటి వాటితో పాటు వాతావరణ సమాచారం మార్కెట్ వివరాలు, కష్టం హైరింగ్ పరికరాలు ట్రాక్టర్ పరికరాలు వంటి పలు రకాల సేవలను వినియోగించుకోవాలనుకుంటే రైతులు తప్పనిసరిగా ఈ రెండు యాప్లను డౌన్లోడ్ చేసుకుని రైతులు విరివిగా వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఆయా పంటలకు సంబంధించిన చీడపీడలు పంటల యాజమాన్యం వాటి నివారణ చర్యలు పథకాల సమాచారము, అధునాతన పద్ధతుల గురించి తెలుసుకోవ డానికి రైతు సోదరులకు ఈ రెండు యాప్లు ఎంతగానో ఉపయోగపడతాయని రైతులకు సూచించారు. కావున రైతులు మరింత సమాచారం తెలుసుకునూట కొరకు ఆయా గ్రామాలలోని రైతు సేవ కేంద్రాల సిబ్బందిని సంప్రదించి వాటి గురించి అవగాహన పొందాలన్నారు. ఈ రెండు యాప్లను డౌన్లోడ్ చేసుకొనుటకు వీలుగా రైతు సేవ కేంద్రం సంబంధించిన వాట్సాప్ గ్రూపుల్లో లింకులను పంపించడం జరిగిందని తెలిపారు అలాగే రుద్రవరం మండలంలోని శ్రీరంగాపురం డి కొట్టాల మందలూరు ఆలమూరు రుద్రవరం గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కిసాన్ డ్రోన్లు అందుబాటులో ఉన్నాయని రైతులు తప్పనిసరిగా వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు, ఫహీమ తబస్సుమ్,, రైతు సేవ కేంద్రాల సిబ్బంది శ్రీకాంత్ దినేష్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

## 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలి




**రాయచోటి ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి :** రాయచోటి సార్వత్రిక సమ్మెలో భాగంగా స్థానిక మున్సిపల్ ఆఫీస్ నుండి వైయస్సార్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం మోకాళ్ళపై నిలబడి నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సూరి సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను పూర్తిగా కాలరాస్తున్నాయి. పని గంటలు పెంచడం, శాశ్వత ఉద్యోగాలను కాంట్రాక్టు విధానంగా మార్చడం, యూనియన్ హక్కులను కుదించడం, సమ్మె హక్కును నిర్వీర్యం చేయడం ద్వారా ఈ కోడ్లు కార్పొరేట్లకు అనుకూలంగా రూపొందించబడ్డాయి.ఈ లేబర్ కోడ్ల వల్ల అసంఘటిత రంగ కార్మికులు, మహిళా కార్మికులు, యువ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారు. కనీస వేతనం, సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత వంటి మౌలిక హక్కులు దెబ్బతింటున్నాయి.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి, కార్మికుల హక్కులను పరిరక్షించే చట్టాలను అమలు చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తోంది. ఈ కోడ్ల రద్దు కోసం దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఒంగిమల రంగారెడ్డి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మర్రి సుమిత్ర, రాయచోటి మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు కేశవరావు, హరి, గురునాథ తదితరులు పాల్గొన్నారు

# బాల్యాన్ని గౌరవించండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి

## - గుంతకల్లు ఎంఈఓ సుబ్బరాయుడు, గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్హరి ప్రసాద్ యాదవ్



**గుంతకల్లు ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** గురువారం గుంతకల్లు పట్టణంలోని లాల్ బహదూర్ శాస్త్రి పురపాలక ప్రాథమిక పాఠశాల మరియు శ్రీ వివేకా నంద పురపాలక ప్రాథమిక పాఠశాల ను గుంతకల్లు ఎంఈఓ సుబ్బరాయుడు గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ హరిప్రసాద్ యాదవ్ ఒక సునీత తనిఖీ చేయడం జరిగింది. పాఠశాలలో ఉన్నటు వంటి టీచర్లకు ఆయాలకు వంట చేసేవారికి పలు సూచ నలు ఇవ్వడం జరిగింది. బాల్యాన్ని గౌరవిస్తేనే వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన వారవుతారని వారి ని కొట్టడం తిట్టడం ఇలా చేయ డం అనైతికమని వారు చేసే చిన్నపాటి అల్లరిని వారికి అర్థమయ్యే విధంగా చెబుతూ అభినందనలు ప్రశంసల ద్వారా గొప్పగా తీర్చిదిద్దడానికి బాల్యం నుండే విద్యార్థుల యొక్క వ్యక్తిగత ఆసక్తులను నైపుణ్యాలను గుర్తించి ఆయా రంగాలలో ప్రోత్సహించినప్పు డు మంచి పౌరులుగా తీర్చిది ద్దబడతారని ఉపాధ్యాయు లకు తెలియజేయడమైనది. అనంతరం శ్రీ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందిస్తు న్న మెనూ ను పరీక్షించి అద్భు తంగా ఉందని వంట చేసేవారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శివరాత్రికి ముందు ఆలయ శుద్ధి : రేంచర్ల నాగేంద్రుడు




**శిరివెళ్ళ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండల పరిధిలోని నల్లమల అడవిలో గల సర్వ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో శివరాత్రి పండుగ సందర్భంగా ఆలయాన్ని ఆలయ పరిసరాలను పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టామని టిడిపి యువ నేత రేంచర్ల నాగేంద్రుడు మరియు చిన్న పేర్కొన్నారు. శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో గురువారం రాజరాజేశ్వరి గ్రూప్ సేవాసమితి వారు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులలో భక్తితో పాటు పరిశుభ్రత ముఖ్యమని భావించి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్న సదుద్దేశంతోనే ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాయి జయ చంద్రారెడ్డి, నాగేంద్ర, చిన్న, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# చింతూరు డివిజన్లో ఆరోగ్య సేవల బలోపేతానికి మరో ముఖ్యమైన అడుగు...

## హుండాయ్ మోటార్ కంపెని సమా రిటన్స్ ఫర్ ద నేషన్ సంస్థ వైద్యులకు ఒకరోజు ప్రత్యేక శిక్షణ PHC లకు పరికరాలు అందజేత




**చింతూరు ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి :** హ్యుందాయ్ మోటార్ కంపెనీ ఇండియా వారు "సమారిటన్స్ ఫర్ ది నేషన్" సంస్థ ద్వారా చింతూరు డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు (PHCs) అవసరమైన వివిధ రకాల ల్యాబ్ పరికరాలు, రోగులకు అవసరమైన హాస్పిటల్ బెడ్స్ మరియు ఉపయోగకరమైన మెడికల్ కిట్లు అందజేశారు.ఈ సహాయంలో భాగంగా HD స్టెతోస్కోప్, ఇయర్ ఎండోస్కోప్, పల్స్ ఆక్సిమీటర్ వంటి ముఖ్యమైన పరికరాలు పంపిణీ చేయబడ్డాయి.ఈ రోజు ఆ పరికరాల వినియోగంపై ఆయా PHC ల వైద్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికిడిప్యూటీ ఐవీనూ డా. పుల్లయ్య చింతూరు జసజ సూపరింటెండెంట్ డా. కోటిరెడ్డి హాజరై మార్గదర్శనం చేశారు.అలాగే సమారిటన్స్ ఫర్ ది నేషన్ తరఫున సంస్థ ఫౌండర్ రామ్ కుమార్ , ప్రోగ్రామ్ మేనేజర్ సంజయ్ పాల్గొన్నారు.ఆదివాసీ ప్రాంతాలలో ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి సహకరించిన హ్యుందాయ్ మోటార్ కంపెనీ ఇండియా వారికి పలువురు హృదయపూర్వక కృతజ్ఞతలు. తెలియజేశారు

# ఏపీ టీడీపీలో న్యూ ట్రెండ్ క్రియేట్ చేసిన ప్రొద్దుటూరు పెద్దాయన

## 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యే గా గుర్తింపు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సీక్రెట్ సర్వేలో వెల్లడైన అసలు నిజం!



**ఫిబ్రవరి 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** రాష్ట్రం మొత్తం ప్రజలకు ఎవరు అందుబాటులో ఉన్నారు.. ఎవరు లేరంటూ సీక్రెట్ సర్వే ద్వారా ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి ఆరా! ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యే గా ప్రొద్దుటూరు పెద్దాయన వరదరాజుల రెడ్డి కి నెంబర్ వన్ స్థానం. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు. మిగతా ఎమ్మెల్యే లంతా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ని ఆదర్శంగా తీసుకోవాలంటూ ముఖ్యమంత్రి సూచన.86 ఏళ్ల వయస్సులో కూడా ప్రతి రోజు ప్రజలకు వరదరాజులు రెడ్డి అందుబాటులో ఉంటున్నారంటూ చంద్రబాబు ప్రశంసలు. వయసు రీత్యా ప్రధాని నరేంద్రమోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు కంటే సీనియర్ గా ఉన్న ఎమ్మెల్యే వరద. ఈ వయసులో కూడా ప్రజా క్షేత్రంలో యువ ఎమ్మెల్యేలతోపోటీ పడుతూ ముందు వరుసలో దూసుకుపోతున్న పెద్దాయన.

# స్వర్ణ గ్రామపంచాయతీలను తనిఖీ చేసిన ఎంపీడీవో




**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు ఆర్. కృష్ణాపురం గ్రామపంచాయతీలను గురువారం ఎంపీడీవో నూర్జహాన్ తనిఖీ చేశారు. స్వర్ణ గ్రామపంచాయతీ పథకంలో భాగంగా ఎఫ్. ఎస్ సర్వే తీరు, అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణ సముదాయాలను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీవో నూర్జహాన్ సిబ్బందిని ఆదేశించారు. మంజూరైన ఇండ్లు పూర్తి చేయవలసిందిగా ఆదేశాలు ఇవ్వడమైనది మరియు ఇతర విషయాలపై సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం అయినది సిబ్బంది అందరికీ సరైన సమయంలో విధులకు హాజరై అటెండెన్స్ వేసి త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

## రంపలో జరగబోయే శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీపీ శ్రీమతి బందం శ్రీదేవి గారు



. ఫిబ్రవరి 12: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్ : ఈరోజు రంపచోడవరం ఎంపీ పీ శ్రీమతి బందం శ్రీదేవి గారు ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధు లతో కలిసి రంప కొండ మీద శివరాత్రి కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించుట జరిగింది. అటవీశాఖ జదీజు వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రంప వాటర్ ఫాల్స్ కోసం వచ్చే పర్యా టకుల నుండి వసూలు చేసే రుసుములో శివరాత్రి జాతరకు 50% నిధులు, శివాలయ అభి వృద్ధి మరియు సిబ్బంది జీతభత్యాల కోసం 50% నిధులు ఖర్చు పెట్టాలని గతంలో తీర్మాని ంచుకోవడం జరిగిందని కానీ ఆ మేరకు అటవీశాఖ అధికారులు నిధులను విడుదల చేయకపోవడం వలన ప్రస్తుతం జాతర నిర్వహణ కష్టసాధ్యంగా ఉన్నదని జాతర కమిటీ వారు ఎంపీపీ గారికి తెలియజేసినారు.ఈ విషయమై ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె అన్నారు. అలాగే జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని రంప శివరాత్రి ఉత్సవాలకు ఉన్న గొప్పతనాన్ని మనమంతా కలిసి మరింత గొప్పగా ఈ జాతర మహోత్సవాల నిర్వహణ కోసం కృషిచేద్దామని ఆమె అన్నారు

## తిక్క స్వామి దర్గాలో ప్రత్యేక ప్రార్ధణాలు నిర్వహించిన యువ నేత: మంజునాథ్ రెడ్డి



**గుంతకల్లు ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు పట్టణ అధ్యక్షులు ఎండీ ఆర్ .ఖలీల్ ఆహ్వానం మేరకు గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలో శ్రీ సద్గురు తిక్క స్వామి దర్గా లో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు పట్టణ అధ్యక్షులు ఎం డి ఆర్ .ఖలీల్ ఆధ్వర్యంలో తిక్క స్వామి దర్గాలో ప్రత్యేక ఫాతేహా మరియు అన్నదాన కార్యక్ర మంకు ముఖ్య అతిధిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం యువ నేత సిబి.మంజునాథ్ రెడ్డి గ హాజరు కావటం జరిగింది. అనంతరం దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేసి, భక్తు లకు అన్న ప్రసాదం వాదించ డం జరిగింది. వారితో పాటు వైస్సార్సీపీ మైనారిటీ సీనియర్ నాయకులు నూర్ నిజామి, అబ్దుల్ గఫార్,ఖలీఫా,యూత్ వింగ్ నియోజకవర్గం అధ్యక్షు లు అబ్దుల్ బాసిత్, యూత్ వింగ్ కార్యదర్శి రాఖీ,పార్టీ నాయకులు కాకర్ల సురేష్, బిఎంవిటి మస్తాన్, వెంకటేష్, లోకేష్,నరసాపురం బాషా, అడ్వొకెట్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వృద్ధుల ఆశ్రమంలో ఉచిత వైద్య శిబిరం




**కనిగిరి ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్కాపురం జిల్లా కలెక్టర్ ఉత్తర్వు ల ప్రకారం కనిగిరి పట్టణంలోని వాసవి వృద్ధుల ఆశ్రమంలో గురు వారం ఉచిత వైద్య శిబిరం ఏర్పా టు చేయబడింది.ఈ శిబిరం ద్వారా ఆశ్రమంలోని వృద్ధులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,కమిషనర్ శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరై వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.వృద్ధులు ఆరోగ్యంగా ఉండేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని వారు తమ సందేశాలలో తెలిపారు.శిబిరంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ వెంకట ఫణి కుమార్ సమక్షంలో వైద్య బృందం వృద్ధులకు రక్తపోటు, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి వాసవి వృద్ధుల ఆశ్రమం నిర్వాహకులు అన్న రంగనాయకులు,స్వర్ణ వార్డు సంక్షేమ కార్యదర్శి రామాంజినేయులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, వైద్య సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## టిడిపి నేత ఉప్పర ఆంజనేయులు ఇక లేరు



**ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి ) :** ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉప్పర (సగర)ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు గారు గురువారం సాయంత్రం 6:00 గంటలకు గుండెపో టుతో మరణించారు. ఈయన తెలుగుదేశం పార్టీ ఆవిర్భా వం పార్టీలో చురుకైన నాయకుడుగా కొనసాగుతున్నారు. మున్సిపల్ కాంట్రాక్టర్ గా పనిచేశారు. పార్టీ నియమించిన అనేక పదవులకు ప్రాతినిధ్యం వహించారు.2014 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉప్పర (సగర) ఫెడరేషన్ కు డైరెక్టర్ గా కొనసాగారు. ఉప్పర కమ్యూనిటీ హాల్ అధ్యక్షుడిగా సేవలందించి కమ్యూనిటీ హాలును ఆధునీకరణ చేశారు. ఉప్పర ఆంజనేయులు మృతి తెలుగుదేశం పార్టీకి, బీసీ ప్రజలకు తీరని లోటు. ఆయన మృతి పట్ల పలువురు నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## బద్వేల్ అర్బన్ సీ.ఐ గా రామకృష్ణ



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 12,( ప్రజా జ్యోతి) :** బద్వేల్ అర్బన్ సీ.ఐ గా బి.రామకృష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే తన ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేస్తూనే, చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.నూతనంగా సీఐ గా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ కు పోలీస్ సిబ్బంది, పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాలుగు లేబర్ కోడ్సలను వెంటనే రద్దు చేసి కార్మిక హక్కులను కాపాడాలి

### సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ డిమాండ్




**రాయచోటి ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి :** ఏఐ సిసిటీయూ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె రాయచోటిలో నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావూరి విశ్వనాథ్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం 2019 నుంచి ఈరోజు వరకు కూడా కార్మికులపై కర్షకులు కష్టజీవులపై పేద ప్రజలపై రైతు కూలీలపై పెద్ద యుద్ధం చేస్తా ఉందని అన్నారు పోరాడు సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను ఈరోజు నరేంద్ర మోడీ ప్రభుత్వం కక్షగట్టి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిపెట్టిందన్నారు దీనివలన మన హక్కులు కోల్పోతామని ఆయన గుర్తు చేశారు అలాగే గతంలో 18 గంటల పని దినాలు ఉండగా కార్మికులు కలిసి కట్టి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నారని అన్నారు ఇప్పుడు మొదటి రోజుల్లోనే ఉన్నటు వంటి పరిస్థితులు వచ్చేలా ఉన్నాయని ఆయన అన్నారు రైతు రైతు కూలీలకు పేద ప్రజ లకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టం 2005లో వామ పక్షాల పోరాటంతో తీసుకు రావడం జరిగిందన్నారు ఇప్పు డు అది కూడా భగ్నం చేయ డానికి పేరు మార్పు చేసి అం దులో అనేక ఇబ్బందులు పెట్టడానికి మోడీ ప్రభుత్వం కంకణం కట్టిందన్నారు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి కోటను ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం తానా అంటే తందాన అనే విధంగా వ్యవహరిస్తా ఉందన్నారు కార్మికులు ఖర్చుకులు కష్టజీవులు పేద ప్రజలు రైతు రైతు కూలీలు అందరూ ఏకమై మన హక్కులను కాపాడుకోవడానికి ముందుకు రావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో. సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు శెట్టిపల్లి సాయికుమార్ సుజాత ఏఐసిసి టు యు నాయకులు రామాంజనేయులు రాజు సుశీలమ్మ తులసమ్మ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైద్య అధికారులతో జాతీయ నులిపురుగుల దినోత్సవం పై సమావేశం

### - ఈ నెల 17 న ప్రతీ ఒక్క పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మందులను పంపిణీ చేయాలి

### - ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా పొందూరు మండలం తాడివలస , కింతలి పి.హెచ్.సి సిబ్బంది తో ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17, 24 వ తేదీలలో మండలంలో ఉన్న అన్ని పాఠశాలల్లో జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ఆల్బెండజోల్ మందులను పంపిణీ చేయాలన్నారు. జాతీయ డివార్మింగ్ డే కార్యక్రమం ద్వారా 1 నుండి 19 ఏళ్ల వయస్సు గల పిల్లలకు పురుగుల నివారణ మందులు అందించి వారి ఆరోగ్రాన్ని మెరుగుపరచడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలన్నారు. మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ , ప్రవేట్ పాఠశాలలు , కళాశాలలు ,అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని సమగ్రవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడివలస పి.హెచ్ .సి డాక్టర్ నవీన్ , కింతలి పి. హెచ్.సి డాక్టర్ శివ శంకర్ ,డాక్టర్ అనూష , ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జాతర సందర్భంగా అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించనున్న లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలము అనంతపురం గ్రామంలో వెలిసిన శ్రీ గంగమ్మ జాతర ఈనెల 17.18.19 తేదీల యందు అత్యంత వైభవముగా జరుపుకొనుటగాను నేడు అనగా 13 .2. 2026 వ తేదీన ఉదయము 11 గంటలకు శ్రీ అనంతపురం గంగమ్మ దేవ స్థానం నందు . మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశము ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశమునకు రెవెన్యూ, పోలీసు, ఎలక్ట్రిసిటీ, శానిటేషన్,హెల్త్, రెవెన్యూ., ఎక్సైజ్. ఆర్డబ్ల్యూఎస్ ఆర్ అండ్ బి,పంచాయతీ, రెవెన్యూ మీడియా మిత్రులు గ్రామ పెద్దలు. ప్రజా ప్రతినిధులు, సేవాతత్పరులు, హాజరై అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమమును జయప్రదం చేయవలెనని గంగమ్మ దేవాలయ కార్య నిర్వహణ అధికారి కే శ్రీనివాసులు తెలిపారు.

## 14 న సేవాగఢ్ లోనా పుస్తకం "గోర్ (బంజారా) లిపి" పుస్తకం ఆవిష్కరణ

### డా. ఎన్. రాజేంద్ర నాయక్.



**తుగ్గలి ఫిబ్రవరి12 :** అనంతపురం జిల్లా, గుత్తి సమీపంలో ఉండే బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ ఆలయంలో సేవాగడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన నా పుస్తకం "గోర్ (బంజారా) లిపి" పుస్తకం ను ఆవిష్కరణ చేస్తున్నట్లు వ్యవసాయ మరియు రైతుల కేంద్ర సంక్షేమ మంత్రిత్వ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. రాజేంద్ర నాయక్ (ఏ .ఆర్. ఎస్,) తెలిపారు. మండలంలోని గుండాల తండా లో తమ స్వగృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వ్యవసాయ మరియు రైతుల కేంద్ర సంక్షేమ మంత్రిత్వ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. రాజేంద్ర నాయక్ (ఏ .ఆర్. ఎస్,) మాట్లాడుతూ తానే స్వయంగా నా పుస్తకం "గోర్ (బంజారా) లిపి" పుస్తకం ను రచించి, ముద్రించడం జరిగిందన్నారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల చేత సేవా గడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ పుస్తకంలో గిరిజనుల భాష, జీవన విధానం తదితర వాటిపై రచించడం జరిగిందన్నారు.

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించవలెనని తహసిల్దార్ క్రాంతి కుమార్ కి వినతిపత్రమునందించిన అంగన్వాడి వర్కర్స్



**లక్కిరెడ్డిపల్లి: ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి :** రాష్ట్రంలోని అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రాష్ట్ర అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ సిఐటి యు ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లి లోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహి ంచారు.అనంతరం తహసిల్దార్ క్రాంతి కుమార్ కి అంగన్వాడీ ల పై డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారు అందించారు. ఈ సందర్భంగా యూనియన్ లీడర్ జాల సుకుమారి మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా చేసి 4 లేబర్ కోడులను రద్దు చేయాలనీ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, అంగన్వాడీలకు 26 వేలు వేతనం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. పదవి విరమణ పొందిన వారికి కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం, కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వినతి పత్రంలో సూచించారు. ధర్నాలు అంగన్వాడి వర్కర్స్ కార్మిక సంఘాలు పాల్గొన్నారు.

# పోలవరం జిల్లా రంపచోడవరం సిఐటియు ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె ర్యాలీ

### కార్మికులకు బానిసలుగా మార్చే లేబర్ కోడ్లను రద్దు చేయండి. సిఐటియు....

### కనీస వేతనం 26000 ఇవ్వాలి....

### స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలి....

### కేంద్ర కార్మిక సంఘాల ఇచ్చిన పిలుపులో భాగంగా



**ఫిబ్రవరి 12: ప్రజా జ్యోతి రిపోర్టర్ బి లోకేష్:** దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రంలో ప్రజాసంఘాల కార్యాలయం నుండి బస్టాండ్ మీదుగా ఐటీడీఏ ముందు వరకు సి ఐ టి యు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సి ఐ టీ యు జిల్లా ఉపాధ్యక్షులు కంభం,శాంతిరాజు సభ అధ్యక్షతన సభ నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా పోలవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు,వెంకట్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ ప్రభుత్వం కార్మికుల కు ఉన్న చట్టాలను రద్దుచేస్తూ కార్పొరేట్ కంపెనీలుకు అనుకూలంగా నూతన చట్టాలు పేరుతో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని విమర్శించారు.కార్మికులకు ఎనిమిది గంటల పని గంటల్ని 10 నుంచి 12 గంటలకు పెంచడం దుర్మార్గమని విమర్శించారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. తక్షణమే లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చట్టం చేయాలని, రైతు పంటను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ కూలీలకు చట్ట పరిధిలో ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడం దుర్మార్గమన్నారు. నూతనంగా తీసుకొచ్చిన పథకంలో వ్యవసాయ కూలీలకు అన్యాయం చేసే విధంగా ఉందని ఆవేదన చెందారు. గతంలో 90 శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను ప్రస్తుతం 60 శాతానికి తగ్గించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం 40% భరించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడే అవకాశం ఉందని ఆందోళన వెళ్ళబుచ్చారు. ఎంత భారీ స్థాయిలో నిధులు కేటాయించాలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని ఆటకెక్కించేందుకు ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక లేబర్ కోడ్లను రద్దు చేసి అంగన్వాడీ,ఆశ, మధ్యాహ్నం భోజనం కార్మికులు మరియు స్కూల్ శానిటేషన్ కార్మికులు,వెలుగు యానిమేటర్స్, ఉపాధి హామీ పథకం పీల్డ్ అసిస్టెంట్ స్కీమ్ వర్కర్ల కనిసవేతనం చట్టం ప్రకారం 26000 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.తమ డిమాండ్లకు ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజుల్లో తీవ్రమైన పోరాటాలు, ఆందోళనలు చేస్తామని హెచ్చరించా రు. సీపీఐ జిల్లా కార్యదర్శి పోటీకి, సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఉన్న హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నారని విమర్శించారు.నిరుద్యోగుల కు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమైనారని విమర్శించారు.లేబర్ కోడ్లు వల్ల కార్మికులకు తమ జీతాల పెంపుపై యాజమాన్యాలతో చర్చలకు వీలు లేకుండా కార్మిక సంఘాలు పెట్టకో కుండా దుర్మార్గంగా చట్టాలను సవరించాలని దుయ్యబట్టారు. కార్మికులకు పని గంటలు పెంచడమే కాక మహిళా కార్మికులను కూడా రాత్రి వేళల్లో పని చేసేందుకు అనుమతించడం అత్యంత దుర్మార్గం అని విమర్శించారు. తక్షణమే మోడీ ప్రభుత్వం కార్మికలకు వ్యతిరేకంగా ఉన్న లేబర్ కోడ్లను రద్దుచేసి పాత పద్ధతిలోనే కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు దూలయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాలను భవిష్యత్తులో కార్మిక సంఘాలను ఐక్యం చేసి ఉధృ తమైన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వాలు కార్మిక కోడ్లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి అనసూయ మాట్లాడుతూ మహిళలపై తీవ్రమైన దాడులు జరుగుతున్నాయని,కేంద్రంలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కంభం శాంతిరాజు, సిఐటియు మండల కన్వీనర్ తీగల శ్రీనివాస్ గిరిజన సంఘం జిల్లా నాయకులు సాదల, విద్యాసాగర్ అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు కారం, రామలక్ష్మి ,కొమరం, మంగాయమ్మ,జి,బేబీ రాణి,ఆశ, వర్కర్స్ యూనియన్ నాయకులు కలింకోట,రమణమ్మ. కొమరం, చెల్లయమ్మ,వెలుగు యానిమేటర్స్ జిల్లా కార్యదర్శి, అరగాటి, రామకృష్ణ, ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా నాయకులు జోగారావు. సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు లచ్చిరెడ్డి, సిపిఐ డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్. ఆదివాసి పార్టీ జిల్లా ఇన్చార్జ్ మద్దిటి, అంజిరెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంతకల్లు సార్వత్రిక సమ్మె విజయవంతం

**గుంతకల్లు ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** లేబర్ కోడ్ లను వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని గుంతకల్లు పట్టణంలో చేపట్టిన సమ్మె ర్యాలీ విజయవంతంగా ముగిసింది. జాతీయ కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెను విజయవంతం చెయ్యమని ఇచ్చిన పిలుపుమేరకు ఐ ఎఫ్ టి యు, ఏఐటీయూసీ , వైయస్సార్ సిపి ట్రేడ్ యూని యన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న భగత్ సింగ్ సర్కిల్ నుండి మెయిన్ రోడ్డు మీదగా కేంద్ర ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు కొనసాగింది. కేంద్రంలో మోడీ అవలం బిస్తు న్న కార్మిక వ్యతిరేక విధానా లకు వ్యతిరేకంగా నిరసనను తెలుపుతూ మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి సురేష్,, ఐ ఎఫ్ టి యు కార్యదర్శి రామ్ దాస్ అధ్యక్షత వహించినారు. ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్, రఘు నాథ్ రెడ్డి, సిపిఐ పార్టీ నియో జకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, మహేష్, ఈశ్వరయ్య, వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియ న్ జిల్లా కార్యదర్శి డ్యామ్ వలి, బాబురావు, యువజన సంఘం నాయకుడు బాషీద్, తదితరులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తన 12 సంవత్స రాల పరిపాలనలో కార్మిక హక్కులు సౌకర్యాల మీద ఉక్కు పాదాన్ని మోపి కార్మికు లు 150 సంవత్సరాలు క్రితం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుపరిచి, కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబ డిదారులకు బహుళజాతి కంపె నీలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొని రావడంతో కార్మికుల హక్కులు నిర్వీర్యం కావడం జరుగుత న్నది. వీటిని




వ్యతిరేకిస్తూ గత ఆరు సంవత్సరాలుగా కార్మి కులు వివిధ పోరాట రూపాలు సమ్మెలు చేయడం జరుగుతు న్నది. మోడీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ లలో కార్మికులు యూనియన్ పెట్టుకుంటే హక్కు యాజమాన్యాల దయ దక్షిణ్యాల మీద ఆధారపడి ఉండడం, పాత చట్టాలలో పది మంది పనిచేసే కార్మికులు ఉంటే ఈఎస్ఐ , 20 మంది కార్మికులు ఉంటే పిఎఫ్ వచ్చే పరిస్థితి ఉన్నది. అయితే నేడు 50 మంది కార్మికుల ఉంటేనే పిఎఫ్ ఈఎస్ఐ వర్తించును, కార్మికుడు ఐదు సంవత్సరాలు సర్వీసు ఉంటే గ్రాడ్యుటి వచ్చే పరిస్థితి కానీ నేడు సంవత్సరం సర్వీసు ఉన్న గ్రాడ్యుటి కానీ హక్కుగా లేదు, ఎనిమిది గంట ల పని విధానాన్ని రద్దుపరిచి, 12 గంటల పని విధానాన్ని తీసుకురావడం జరుగుతు న్నది. కార్మికులకు ఉపాధి, హక్కులకు, సౌకర్యాలకు ఇబ్బందులు వస్తే యాజమా న్యాల మీద లేబర్ కోర్టులు సివిల్ కోర్టులను ఆశ్రయించే వారు, కానీ నేడు ప్రాంతీయ, జాతీయ ట్రిబ్యునల్ లను మాత్రమే కార్మికులు ఆశ్రయిం చాలి. కార్మికులు తమ సమ స్యల కోసం సెక్షన్ 22 ప్రకారం 14 రోజుల ముందు సమ్మె నోటీసు ఇచ్చే హక్కు ఉన్నది. సెక్షన్ 23 ప్రకారం కార్మికులు సమ్మె నోటీసు లేకుండా కూడా సమ్మెను చేయవచ్చును ఇప్పు డు అటువంటి పరిస్థితి లేదు యాజమాన్యాల మీద ఆధార పడే సమ్మెలు చేయాలి, పాఠశా లలు, కళాశాలలు, సామాజిక సేవ, ధార్మిక సంస్థలలో పనిచే సే కార్మికులకు కార్మిక చట్టాలు వర్తిస్తాయి, కానీ నేడు లేబర్ కోడ్ల వలన కార్మిక చట్టాలు వర్తించవు హక్కులతోపాటు కనీస వేతనాలు ఉపాధి భద్రత లేకుండా పోతున్నది, 18 వేల రూపాయలు పొందుతున్న కార్మికులు సూపర్వైజర్లగా గుర్తింపు పొందుతారు. కానీ లేబర్ కోడ్ల వలన వారిని కార్మికులుగా గుర్తించరు.మోడీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ల వలన కార్మికులకు ఎటువంటి ఉపయోగం లేకపోగా యాజమాన్యాల దగ్గర కార్మికులు బానిసలుగా ఉండే పరిస్థితి ఉన్నది. అందువల్లనే అన్ని కార్మిక సంఘాలు ముక్తకంఠముతో లేబర్ కోడ్లను వ్యతి రేకించడం జరుగుతున్నది. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లను ఉపసంహరించుకొని గతంలో ఉన్న 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకో కపోతే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టి మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెబుతా మని హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు జిలాన్ నారాయణ భాష పిడిఎస్యు నియోజకవర్గ కార్యదర్శి వినోద్ , భరత్, నవీన్, లోకేష్, వైయస్సార్ టీ యు పట్టణ అధ్యక్షుడు రెహమాన్ మహిళా నాయకురాలు సునీత , రాష్ట్ర సమితి సభ్యులు మురళీకృష్ణ, అధ్యక్షుడు రామాంజనేయులు దేవేంద్ర గౌస్ దాసరి శ్రీనివాసు లు ఇందిరమ్మ అంజి సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**– కింతలి , తాడివలస బీసీ హాస్టల్స్ సందర్శించిన ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్** :పొందూరు మండలం కింతలి ,తాడివలస బీసీ హాస్టల్స్ ను ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలను , వంటగదిని పరిశీలించారు. భోజనం రుచి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు భోజనం బాగుంటుందని చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందించే మెనూ ప్రకారం సమయానికి నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వంటగది పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. విద్యార్థుల శారీరక ,మానసిక అభివృద్ధికి పౌష్టికరమైన ఆహారం అవసరమని ,పౌష్టికరమైన ఆహారం అందించడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏం.ఈ. ఓ 2 పట్నాన రాజారావు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలి

**– మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి) :** గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి లబ్దిదారులకు సూచించారు.గురువారం వల్లేల వారి పల్లి లేఅవుట్‌ను మున్సిపల్ కమీషనర్ సందర్శించి, గృహ నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి పలు ముఖ్య సూచనలు చేశారు.ప్రభుత్వం కేటాయించిన నిధులు నిర్ణీత గడువులోగా వినియోగించుకోవాలని, లేనిపక్షంలో నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉంటుందని కమీషనర్ గారు లబ్ధిదారులకు వివరించారు. ఈ అవకాశాన్ని వదులుకోకుండా, వెంటనే గృహ నిర్మాణాలు పూర్తి చేసి గృహ ప్రవేశం చేయాలని కోరారు.నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు మరియు పేదలకు ఆర్థిక చేయూతను అందించుటలో బాగంగా ప్రభుత్వం అందిస్తున్న ఈ రాయితీలను వినియోగించుకోవాలన్నారు. ఎస్సీ/బీసీ లబ్ధిదారులకు: రూ. 50,000/- అదనపు సహాయంగా,ఎస్టీ లబ్ధిదారులకు: రూ. 75,000/- అదనపు సహాయం గా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రజలకు శాశ్విత మంచి నీటి సౌకర్యం కొరకు ప్రభుత్వం 23 కోట్లు మంజూరు చేయడంతో పాటు విద్యుత్ సౌకర్యం కూడా కల్పించారని కావున ప్రజలు త్వరితగతిన గృహ నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహాలలో చేరాలని సూచించారు.

## కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో గిరిజనులకు తీవ్ర అన్యాయం.



**ఫిబ్రవరి 12: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్ :** మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారినిలి కలిసిన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం గారు.ఈ రోజు తాడేపల్లిలో వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం నందు వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం గారు కలవడం జరిగింది.ఈ సందర్భంగా డీఎస్సీలో ఏజెన్సీ టీచర్ పోస్టుల భర్తీ విషయంలో కూటమి ప్రభుత్వం గిరిజన నిరుద్యోగులకు తీవ్రంగా నష్టపరిచిన అంశాన్ని ప్రస్తవించడం జరిగిందని అన్నారు.అనంతరం అరకు నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యల గురించి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి తెలపడం జరిగిందని ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం గారు అన్నారు.

## పెన్నాహోబిలం భూముల లో మట్టి తవ్వకాలు ఆపండి మాజీ చైర్మన్ రాకెట్ల అశోక్



**పిబ్రవరి 12 ప్రజజ్యోతి రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :** ఉరవకొండ మండలం లోని ప్రముఖ పర్యటక పుణ్యక్షేత్రం పెన్నోబిలంలో ఆలయ పరిధిలోని భూములు గత రెండు వారాలుగా అక్రమంగా మట్టిని తవ్వి కొందరు వ్యక్తులు సొమ్ము చేసుకుంటున్నారని పెన్నోబలం ఆలయ మాజీ చైర్మన్ అశోక్ గారు మండిపడ్డారు . పెన్నోబలం దేవాదాయ శాఖ అధికారులు పట్టించు కోకుండా గాలికి వదిలేస్తున్నారు అక్రమ తవ్వకాలు చేస్తున్న వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్సిపి నాయకులు కౌడికి గోవిందు గారు డిష్ సురేష్ గారు చిన్న ముష్టూరు నరేష్ గారు రమేష్ గారు, నీలప్ప ,చిన్న ముష్టూరు జయ రాములు ,చినమల్లప్ప, వెంకటేశులు హనుమంతు సుబ్రహ్మణ్యం, చంద్ర ,రాంబాబు సురేష్ ,హెచ్చరించారు.

## ఆవులు ఢీకొని స్కూటరిస్టు కు తీవ్ర గాయాలు.




**రామాపురం ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)** : కర్నూలు -చిత్తూ రు 40వ జాతీయ రహదా రిలోని రామాపురం మండలం కసిరెడ్డి గారి పల్లి పంచాయతీ.కొత్త రోడ్డు నారాయణపురం సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటర్ ఆవులను ఢీకొని వెంకటరామ రాజు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాలు ఇలా ఉన్నాయి వైయస్సార్ కడప జిల్లా. రాజంపేట తాలూకా గంగాధర రాచపల్లికు చెందిన ఎస్ వెంకట్రామరాజు మరో వ్యక్తి పెండ్లి పత్రికలు పంచుటకు అన్నమయ్య జిల్లా. రామాపురం మండలం బీసీ కాలనీ వద్దకు ఇంటి నుండి స్కూటర్లో వెళుతుండగా మార్గమధ్యలోకి కొత్త రోడ్డు నారాయణ పురం సమీపానికి రాగానే ఆవును స్కూటర్కు ఢీకొని వెంకటరామరాజుకు కాళ్లకు చేయికి తీవ్ర అయ్యాయి. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో 108 సిబ్బంది కడప రిమ్స్ కు తరలించారు. ఈ మేరకు రామాపురం పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.

## ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో “3డీ ప్రింటింగ్, మినియేచర్ పెయింటింగ్” రెండు రోజుల వర్క్‌షాప్ ముగింపు




**గుంతకల్లు ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):**స్థానిక ఎస్‌కేపీ ప్రభు త్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో పీఎం--ఉషా పథకం మరియు జీఐఈఐ స్కీమ్ గ్రాంట్లతో సాఫ్ట్ కంపో నెంట్ కార్యకలాపాలలో భాగంగా “3డీ ప్రింటింగ్ మరియు మినియేచర్ పెయింటింగ్” అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహిం చిన వర్క్‌షాప్‌ను గురువారం విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానం చేస్తూ ముగించడం జరిగింది. ఈ కార్యక్రమాన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ డా. నారాయ ణ భరత్ గుప్తా, ఐఏఎస్, ఆదే శాల ప్రకారం కళాశాల ప్రిన్సిపా ల్ డా. ఎ. లక్ష్మయ్య ఈ కార్యక్ర మానికి పరిరక్షకులుగా ఉండ గా, వైస్ ప్రిన్సిపాల్ ఎ. రవి శంకర్ శర్మ పీఎం--ఉషా కోఆర్డి నేటర్‌గా కార్యక్రమాన్ని పర్యవే క్షిస్తున్నారు. ఈ వర్క్‌షాప్‌లో విద్యార్థులకు ఆధునిక 3డీ ప్రింటింగ్ సాంకేతికత, డిజైన్ మోడలింగ్, అలాగే మినియే చర్ పెయింటింగ్ కళలో నైపు ణ్యాలు పెంపొందించేలా శిక్షణ పొంది ఉన్నారు. కళాశాల ప్రిన్సిపల్ మరియు కోర్స్ కోఆర్డినేటర్ శ్రీమతి డా. ఎస్. పావని విద్యార్థినులకు సర్టిఫి కెట్లను ప్రదానం చేయడం జరిగింది.


## హుండాయ్ మోటార్ కంపెని సమా రిటన్స్ ఫర్ ద నేషన్ సంస్థ ఆధ్వర్యంలో వైద్యులకు ఒకరోజు ప్రత్యేక శిక్షణ

**పి హెచ్ సి లకు పరికరాలు అందజేత**




**చింతూరు ఫిబ్రవరి, 12 ప్రజా జ్యోతి:** హ్యుందాయ్ మోటార్ కంపెనీ ఇండియా వారు “సమారిటన్స్ ఫర్ ది నేషన్” సంస్థ ద్వారా చింతూరు డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన వివిధ రకాల ల్యాబ్ పరికరాలు, రోగులకు అవసరమైన హాస్పిటల్ బెడ్స్ మరియు ఉపయోగకరమైన మెడికల్ కిట్లు అందజేశారు. ఈ సహాయంలో భాగంగా హెచ్ డి స్టెతోస్కోప్, ఇయర్ ఎండోస్కోప్, పల్స్ ఆక్సిమీటర్ వంటి ముఖ్యమైన పరికరాలు పంపిణీ చేయబడ్డాయి. గురువారం పరికరాల వినియోగంపై ఆయా పీహెచ్ సి ల వైద్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డి యం అండ్ హెచ్ ఓ డా. పుల్లయ్య సూపరింటెండెంట్ డా. కోటిరెడ్డి హాజరై మార్గదర్శనం చేశారు. అలాగే సమారిటన్స్ ఫర్ ది నేషన్ తరపున సంస్థ ఫౌండర్ రామ్ కుమార్ , ప్రోగ్రామ్ మేనేజర్ సంజయ్ పాల్గొన్నారు. ఆదివాసీ ప్రాంతాలలో ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి సహకరించిన హ్యుందాయ్ మోటార్ కంపెనీ ఇండియా వారికి పలువురు హృదయపూర్వక కృతజ్ఞతలు. తెలియజేశారు

## నందిపల్లె లో లేగదూడల ప్రదర్శన



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం నందిపల్లి గ్రామంలో లేగదూడల ప్రదర్శన కడప జిల్లా కార్యనిర్వాహక అధికారి డా.తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో లో నిర్వహించారు. ఈ ప్రదర్శన నందు 65 లేగదూడలును రైతులు తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా డా. తిమ్మారెడ్డి మాట్లాడుతూ నేటి లేగదూడలే రేపటి పాడి పశువులు అని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన “లింగ నిర్ధారిత వీర్యం” (సెక్స్ సార్టెడ్ సెమిన్ – ఎస్ ఎస్ఎస్) ద్వారా పెయ్య దూడలు పొంది అధిక ఆదాయం పొందవచ్చని, ఇది ప్రతి పశువైద్యశాల నందు అందుబాటులో ఉందని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. దూడలకు సరిపడు పాలు వదలాలని, సమయానికి నట్టల నివారణ మందులు త్రాపించాలని రైతులను కోరారు. బద్వేలు ఏరియా సహాయ సంచాలకులు డా. నాగభూషణం మాట్లాడుతూ పశువులలో, దూడలలో సమీకృత దాణా యొక్క ఆవశ్యకత, పచ్చిమేత వల్ల ఉపయోగాలు, ఉపాధి హామీ ద్వారా గడ్డి పెంపకంపై విశదీకరించారు. చిన్నకేశంపల్లి పశు వైద్యాధికారి డా.లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ లేగదూడల పెంపకం గురించి వివరించారు. ఈ ప్రదర్శన నందు మన్యం శివారెడ్డి దూడకు మొదటి బహుమతి, సానపురెడ్డి మనోహర రెడ్డి దూడకు ద్వితీయ బహుమతి, పంగా రామసుబ్బమ్మ దూడకు తృతీయ బహుమతి గెలుచుకున్నాయి. ప్రదర్శనలో దూడలతో పాల్గొన్న ప్రతి రైతుకు బహుమతితో పాటు లివర్ టానిక్లు, మినరల్ బ్లాక్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఏ హెచ్ ఏ లు సుబ్బరాజు, ఉమామవేశ్వరరావు రామసుబ్బమ్మ, గంగాదేవి, గోపాలమిత్రలు వేణుగోపాల్, రమణ,మాజీ ఎంపీటీసీ రామిరెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

**– మాజీ ఎంపీ తలారి రంగయ్య భరోసా.**

**ఆత్మీయ సమావేశానికి పెద్ద ఎత్తున హాజరైన వైసీపీ నాయకులు.**



**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 12,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:**కుందుర్పి మండలం మలయనూరు గ్రామంలోని స్థానిక ఎంపిటిసి బయన్న నివాసం వద్ద ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తలు,నాయకుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన కళ్యాణదుర్గం సమన్వయ కర్త మాజీ ఎంపి.తలారి రంగయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ,కీలక వ్యాఖ్యలు చేశారు.మలయనూరు గ్రామ వైఎస్సార్సీపీ కార్యకర్తలు,నాయకులు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని,ఏ కష్టం వచ్చినా తాను ముందుండి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని,వెంటనే గ్రామ కమిటీలను పూర్తి చేసి,ఆ వివరాలను డిజిటలైజేషన్ చేయాలని స్థానిక నాయకులను ఆదేశించారు.ముఖ్యంగా పార్టీలో ఉంటూ నమ్మకద్రోహానికి పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు.క్రమశిక్షణతో పనిచేసే వారికే పార్టీలో గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు.అదే విధంగా వైఎస్సార్సీపీ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాటే మనకు శిరోధార్యమని,పార్టీ కోసం నిస్వార్ధంగా కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని అనంతపురం మాజీ ఎంపీ,కళ్యాణదుర్గం ^హ=జూ సమన్వయకర్త తలారి రంగయ్య భరోసా ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీనే కచ్చితంగా విజయం సాధిస్తుందని,మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతరాయుడు,ఎంపీపీ నాగరాజు,మాజీ సింగిల్ విండో చైర్మన్ వన్నూర్ రెడ్డి,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాము,మండల ఉపాధ్యక్షులు భీమప్ప,నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు నాగలక్ష్మి,మాజీ జెడ్పిటిసి రాజగోపాల్ స్థానిక ఎంపిటిసి నాగేంద్ర గ్రామ వైసీపీ నాయకులు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**– వైద్యాధికారి వై. శ్రీనివాసులు**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యం గా ఉండాలని వైద్యాధికారి వై. శ్రీనివాసులు,సంజీవిని ప్రైవేట్ హాస్పిటల్ స్త్రీ వ్యాధి నిపుణులు శివ లలిత లు తెలిపారు. గురువారం బద్వేల్ పట్టణం లోని సురేంద్ర నగర్‌పట్టణ ఆరోగ్య కేంద్రం నందు ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వై. శ్రీనివాసులు,సంజీవిని ప్రైవేట్ హాస్పిటల్ స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ శివ లలిత లు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు వైద్యాధికారులు సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రుల నందు జరుగు రక్త పరీక్షలు, హైపర్ టెన్షన్ డయాబెటిస్ మొదలగు పరీక్షలు అన్నీ కూడా ఉచితముగా గవర్నమెంట్ హాస్పిటల్ నందు అందించబడునని అదేవిధంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో కాన్పు జరిగినట్లయితే ఉచిత వైద్యము ఉచిత రక్త పరీక్షలు ఉచిత రవాణా కొరకు 108, మరియు ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కింద ప్రతి మొదటి కాన్పుకు రెండు విడతలగా 5000 రూపాయలు, ప్రభుత్వాసుపత్రుల్లో కాన్పు అయితే పట్టణము 600 అదే గ్రామీణ ప్రాంతంలో అయితే 1000 రూపాయలు మరియు ప్రైవేట్ హాస్పిటల్లో మరియు గవర్నమెంట్ హాస్పిటల్ నందు కాన్పు అయిన వారికి ఆరోగ్యఆసరా కింద ఐదులూరు వేల రూపాయలు అందించబడునన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ సుభాన్ ఆధ్వర్యంలో దాదాపు 36మంది గర్భిణీ స్త్రీలకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. పైన బీపీ, షుగర్ క్యాన్సర్ లక్షణాలు ఉన్నటువంటి వారిని ఆరోగ్య పరీక్షలు జరిపి ఏదైనా అంగవైకల్యం ఉన్నటువంటి వారిని గుర్తించి పై అధికారులకు తెలియజేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.వెంగయ్య మాట్లాడుతూ బాలికలకు సరైన వయసులో వివాహము చేయాలని బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని అదే విధంగా లింగ నిర్ధారణ జరగకుండా లింగ వివక్షత లేకుండా గర్భస్థ ముందు గర్భస్రావాలు జరక్కుండా ఆడైనా మగైనా ఇద్దరు సమానులని లింగ నిర్ధారణ పైన గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సద్గురు బండే గురువుల 120వ జాతర మహోత్సవం



**నందవరం ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** పూలచింత గ్రామంలో వెలిసినశ్రీ సద్గురు బండే గురువుల 120వ జాతర మహోత్సవం మఠం పీఠాధిపతి శ్రీ వరబండేగురు స్వామి ఆధ్వర్య ంలో చూడముచ్చటగా జరిగింది. స్వామివారికి అర్చకులు ఉదయము సుప్రభాత సేవ, రుద్రాభిషేకం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.స్వామి వారిని పూలమాలలతో, మఠాన్ని రంగుర ంగుల విద్యుత్తు దీపాలతో అందంగా అలంకరించారు.రాజకీయ నాయ కులు, ప్రజలు స్వామివారిని దర్శించి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామంలోని ఆడపడుచులు, గ్రామస్తులు స్వామివారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు.సాయంత్రం శ్రీ బండేగురువుల రథోత్సవం అత్యంత వైభవంగా సాగింది.మన రాష్ట్రము నుండే కాకుండా కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల నుండి వేల సంఖ్యలో భక్తులు పాల్గొని రథోత్సవాన్ని తిలకించారు.వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలుగకుండా మౌలిక సదుపాయాలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.శిష్యులు గ్రామాన్ని చేరుకొని స్వామి వారిని జపిస్తూ వివిధ సేవా కార్యక్రమాలలో నిమ్మగనులయ్యారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని. గుంతకల్లు లో సిఐటియు భారీ ర్యాలీ




**గుంతకల్లు ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా సమ్మె సందర్భంగా గుంత కల్లు పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో రైల్వే గ్రౌండ్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు 18 సంఘాల ఆధ్వ ర్యం లో మహా ప్రదర్శన లో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నాగేంద్ర మాట్లాడుతూ కార్మికు లను రోడ్డుపాలు చేసే కార్మికు లను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని. 29 చట్టాలను ఎంతోమంది ప్రాణాలు అర్పిం చి సాధించుకున్న చట్టాలను కొనసాగించాలని. స్కీమ్ వర్క ర్లకు కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వా లని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని. రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు పిఎఫ్,ఎస్ఐ సౌకర్యం కల్పించి కాంటాక్ట్ కార్మికులు పర్మినెంట్ చేయా లని చేయాలని, ఆటో కార్మి కులకు పట్టణంలో ప్రైవేట్ యాప్ లో రద్దుచేసి ప్రభుత్వ మే యాప్ ఏర్పాటు చేయా లని, హమాలీ కూలీ రేట్లు పెంచి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని. భవనిర్మాణ కార్మి కుల సంక్షేమ బోర్డు పునరుద్దిం చాలని. షాపింగ్ మాల్ లో పనిచేసే కార్మికులు కనీస వేతనాలు బిజినెస్ లేకున్న ప్పుడు కూర్చుని కుర్చీలు ఏర్పాటు చేయాలని. ఆర్పీ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలని,ఆశా వర్కర్లకు కనీస వేతనాలు గుంతకల్లు పట్టణ జనాభా ప్రకారం ఆశా వర్కుల సంఖ్య పెంచాలని, అనేక డిమాండ్లపై పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని సమ్మె విజయ వంతం చేయడం జరిగింది. కార్మికులకు అన్యాయమైన ఈ నాలుగు లేబర్ కొన్ని రద్దు చేయాలని లేదంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన లను ఉద్యమాలు చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు, ఎన్జీవో కార్మికులు, అధ్యక్షులు జగదీష్, మున్సి పాలిటీ యూనియన్ నరస య్య, సామెల్, కృష్ణ, ఆశ ప్రమీల, భాగ్య, అంగన్వాడి రేష్మ ,గంగ, ఆర్ పి మీనాక్షి , సరస్వతి, ఆర్టీసీ హమాలీ, రాము రవి, సివిల్ హమాలీ లక్ష్మీనారాయణ, పెద్దన్న, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

- సోషల్ మీడియా మాధ్యమాలలో వ్యక్తిగత సమాచారం ఉంచరాదు
- బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరం
- అత్యవసర పరిస్థితిలో 112 కి డైల్ చేయండి
- ఎస్. ఐ సత్యన్నారాయణ



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో మహిళలకు సైబర్ నేరాలు , బాల్య వివాహాలు ,ఆన్లైన్ మోసాలపై స్థానిక ఎస్.ఐ సత్యన్నారాయణ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ లో జరిగే మోసాలపై అవగాహన కలిగి ఉండా లన్నారు. తెలియని నెంబర్ల నుండి వచ్చే కాల్స్ ,మెసేజ్ లకు స్పందించవద్దని తెలిపారు. ఫేస్ బుక్ ,ఇన్స్టాగ్రామ్ , వాట్సాప్ వంటి సోషల్ మీడియా వేదికల్లో వ్యక్తిగత సమా చారం ,ఫోటోలు ,బ్యాంకు వివరాలు షేర్ చేయవద్దని తెలిపారు.. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఎవరైనా బాల్య వివాహాలు చేసినట్లు అయితే తమకు సమాచారం అందించాలని తెలిపారు. దొంగతనాలు పెరుగుతున్న తరుణంలో మహిళలు బయటకు ఒంటరిగా వెళ్తే జాగ్రత్తగా ఉండాలని , క్యాంపు లు వెళ్ళే సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వడం ద్వారా ఇంటి వద్ద నిఘా ఏర్పాటు చేయిస్తామని తెలిపారు.ఇండ్లలో భద్రతా చర్యలు చేపట్టాల ని ,తెలియని వ్యక్తులను ఇంటిలోపలికి అనుమతించరాదని ,రాత్రి సమయంలో తలుపులు మూసి ఉంచి జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితిలో 112 కి డైల్ చేయాలన్నారు.

# విజయవాడలో ఏపీఆర్డిసి బోర్డు మీటింగ్లో పాల్గొన్న డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ)

--ఎమ్మెల్యే సత్యప్రభ సూచనలతో పలు రోడ్లకు నిధులు కేటాయించాలని చైర్మన్,ఎండిలకు వినతిపత్రం



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సహకారంతో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ) చెప్పారు.విజయవాడలో జరిగిన ఏపీఆర్డిసి బోర్డు మీటింగ్ లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో ప్రత్తిపాడు నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రహదారులను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించాలని చైర్మన్ ప్రగడ నాగేశ్వరావుకు,ఎండి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ ఎమ్మెల్యే సత్యప్రభ దశాబ్దాల కాలంగా నియోజకవర్గంలో అద్వాన స్థితిలో ఉన్న రోడ్లను వివిధ శాఖల సమన్వయంతో అభివృద్ధి పరుస్తున్నారన్నారు.అభివృద్ధికి నోచుకోని మరిన్ని రహదారులను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించేలా బోర్డు మీటింగ్లో ప్రస్తావించాలని ఎమ్మెల్యే అన్నట్టు వెన్నా శివ తెలిపారు.వినతి పత్రం ఇవ్వడం జరిగిందని చైర్మన్,ఎండిలు సానుకూలంగా స్పందించారని శివ స్థానిక మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,కత్తిపూడి టౌన్ అధ్యక్షులు కేలంగి జన,మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మిబాబు, కంచిబోయిన శ్రీను,సీనియర్ నాయకులు కొయ్యా రమణ, మజాల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణకు ఆత్మకూరులో భారీ సమ్మె ర్యాలీ.




**ఆత్మకూరు ఫిబ్రవరి 12, ప్రజా జ్యోతి:**కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం నెల్లూరు జిల్లా ఆత్మకూరులో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాలకు చెందిన కార్మికులు, మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కామ్రేడ్ డాక్టర్ చెర్లో రమణారెడ్డి భవన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పీర్ల చావడి, ఛత్రం సెంటర్, బస్టాండ్, బీఎస్సార్ సెంటర్ మీదుగా సాగుతూ ఆర్డీవో కార్యాలయం వద్ద ముగిసింది.ర్యాలీ సందర్భంగా కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ హక్కుల కోసం పోరాటం కొనసాగించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద అధికారులకు వినతిపత్రం సమర్పించి తమ డిమాండ్లను తెలియజేశారు.ఈ సందర్భంగా కార్మిక నేతలు శివప్రసాద్, నాగయ్య, మహేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే విధంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు.అలాగే కార్మికుల హక్కులను కాలరాయడంలో కూటమి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలవడం తీవ్రంగా ఖండనీయమని నేతలు విమర్శించారు. కార్మికుల హక్కులను తుంగలో తొక్కేందుకు సిద్ధంగా ఉండడం సరికాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పక్షాన నిలబడి, ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ఎనిమిది గంటల పని విధానాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాత్రి వేళల్లో మహిళా కార్మికులకు పనులు కల్పించడం నిలిపివేసి, వారి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా వారు ప్రభుత్వాన్ని కోరారు.అంగన్వాడీ, ఆశా, మిడ్డే మీల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారికి అన్ని హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే పెరుగుతున్న ధరల భారం నేపథ్యంలో కార్మికులకు కనీస వేతనంగా నెలకు రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నేతలు విమర్శించారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ సమ్మె ర్యాలీలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్మికులు ఉత్సాహంగా పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నారు. కార్యక్రమంలో లక్ష్మీపతి, డేవిడ్ రాజు, గుల్దారు బేగం, రాధమ్మ, రమణమ్మ, సందాని, ఎస్.దాని, గద్దర్ బాబు, నరసింహ, హరికృష్ణ, హజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు యాగంటి ముస్తాబు

**14 నుంచి 18 వరకు బ్రహ్మోత్సవాలు**

**చురుకుగా క్యూ లైన్ , చలువపందిళ్ల ఏర్పాట్లు**

**కోవెలకుంట్ల (బనగానపల్లె )(ఫిబ్రవరి = 12 )(యస్.భాస్కర్)**

బనగానపల్లె, ఫిబ్రవరి 12 : నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతోంది.ఈ మేరకు పెద్ద సంఖ్యలో తరలిరానున్న భక్తుల కోసం క్యూ లైన్లను, ఎండవేడికి ఇబ్బంది పడకుండా చలువ పందిళ్ల ఏర్పాటు చురుకుగా జరుగుతున్నాయి. ఇక బ్రహ్మోత్సవాల సమయంలో దేవస్థానం దేదీప్యమానంగా వెలుగొందేలా విద్యుత్తు దీపాలంకరణ చేపట్టారు. మంత్రి బీసీ జనార్ధనరెడ్డి సొంత నిధులతో భక్తులకు ఉచిత లడ్డులను పంపిణీ చేయనున్నారు. మహాశివరాత్రి రోజున మంత్రి ఆదేశాల మేరకు వాహనాలకు టోల్ ఫ్రీ కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో, చైర్మెన్ లు డి పాండురంగారెడ్డి, బండి మౌళీశ్వర రెడ్డిలు మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా ఈ నెల 14నుంచి 18 వరకు ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. 14న ఆదివారం ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. తొలిరోజు ఉదయం 5 గంటలకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, కుంకుమార్చన , సహస్ర నామావళి కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15 న రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాల ప్రత్యేక పూజా కార్యక్రమాలు,



తెల్లవారుజామున 4 గంటలకు శ్రీ ఉమామహేశ్వరస్వామి వార్ల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే రోజు రాత్రి రెలా రెలా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. 16 న నందికోల ఉత్సవం, 17న రథోత్సవం ఉంటాయన్నారు. 18న శివదీక్ష విరమణ, పూర్ణాహుతి, నాగవల్లి, వసంతోత్సవం, తెప్పోత్సవం సాయంత్రం 4 గంటలకు ధ్వజ అవరోహణము కార్యక్రమాలతో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు.

**మహిమాన్వితమైన యాగంటి క్షేత్రం :** ఎర్రమల కొండల్లో వెలిసిన ఉమామహేశ్వర స్వామి సన్నిధికి కార్తీక మాసం, శివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులు వస్తుంటారు. యాగంటి బసవేశ్వరుడు అంతకంతకు పెరుగుతాడని భక్తుల విశ్వాసం. ఇక్కడి ఉమామహేశ్వర స్వామి స్వయంభువు. శిలగా ఉమామహేశ్వరుడు దర్శనమిస్తాడు. తూర్పు చాళుక్యుల కాలంలో గర్భగుడిని, ఆలయ రాజగోపురాన్ని హరిహర బుక్కరాయల కాలంలో నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. యాగంటి క్షేత్రంలో కాకులు కనిపించవు. దీని వెనుక ఒక పౌరాణిక కథ ఉంది. ఎర్రమలలోని ఓ గుహలో అగస్త్య మునీశ్వరుడు తపస్సు చేసేవాడు. ఆయనకు తపోభంగం చేసేందుకు కాకాసురుడు అనే రాక్షసుడు వేలాది కాకులను పంపించాడు. ఇది గమనించిన అగస్త్యుడు యాగంటి పరిసర ప్రాంతాల్లో కాకులు సంచరించకూడదని శపించాడు. ఆ కారణం వల్లే ఈ క్షేత్ర పరిధిలో కాకులు కనిపించవని అంటారు. ఇక్కడ కొండల నుంచి సజీవ నీటి ధారలు అబ్బురపరుస్తుంటాయి. ఈ నీరు చిన్న కోనేరు నుంచి పెద్ద కోనేరులోకి ప్రవహిస్తుంటుంది. పెద్ద కొనేరులో భక్తులు స్నానమాచరిస్తారు.

**నానాటికి పెరుగుతున్న భక్తుల రద్దీ...** ఒకప్పుడు శివరాత్రి పండుగ సందర్భంగానిర్వహించే బ్రహ్మోత్సవాలకు కేవలం కర్నూలు జిల్లాపరిధిలోని వారే వచ్చే వారు. ప్రస్తుతం నిత్యం ఏపీలోని వివిధ జిల్లాల నుంచి, తెలంగాణ నుంచి కూడా పెద్దసంఖ్యలో భక్తులువస్తున్నారు.

**అన్నప్రసాద వితరణకు అన్నసత్రాలు సిద్ధం...**మహాశివరాత్రి సందర్భంగా విచ్చేసి భక్తుల సేవలో తరించేందుకు సిద్ధంగా ఉన్నాయి భక్తులకు భోజన వసతికి సంబంధించి శ్రీ ఉమామహేశ్వరస్వామి నిత్యాన్నదానసంస్థ, ఉమామహేశ్వర రెడ్ల అన్నదాన సంస్థ, ఆర్యవైశ్య నిత్యాన్నదాన సంస్థ, గాయత్రి బ్రాహ్మణ అన్నదాన సంస్థ, బసవేశ్వర నిత్యాన్నదాన సంస్థలు భక్తులకు భోజన వసతిని కల్పిస్తున్నాయి.

# 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలి




**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** భారత దేశవ్యాప్తంగా సుమారు 22 కార్మిక సంఘాలు నేడు తలపెట్టిన భారత సార్వత్రిక సమ్మె బద్వేల్ పట్టణంలో ఏఐటీయూసీ సిఐటియు. ఆధ్వర్యంలో కార్మికులు. ఉద్యోగులు. విఆర్ఏ. అంగన్ వాడీ. ఆశావర్కర్లు .ఎన్జీవో. పెన్షనర్లు. భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి. చంద్రశేఖర్. ఎఐటియుసి ఏరియా కార్యదర్శి పీ.వీ. రమణ లు మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా పనిచేస్తున్న అన్ని ప్రభుత్వ. ప్రైవేట్. రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం 26000 రూ,, నిర్ణయిస్తూ పార్లమెంటులో చట్టం చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. 44 కార్మిక చట్టాలు ఉండగా వీటిని కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా కేవలం 4 చట్టాలుగా మాత్రమే పరిగణిస్తూ చట్టం చేయడం అన్యాయమని ఇది రాజ్యాంగ విరుద్ధమని ఎన్నో పోరాటాలు ప్రాణ బలిదానాల కారణంగా ఏర్పాటైన కార్మిక చట్టాలపై కేంద్ర. రాష్ట్ర. ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపటం పై తీవ్రంగా పరిగణిస్తున్నారని ఇది తీవ్ర రూపం దాల్చకముందే కేంద్ర ప్రభుత్వం 4 కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘం అధ్యక్షులు పి.నరసింహారెడ్డి. ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నల్లిపోగు నాగేశం. మల్లి రామకృష్ణయ్య. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పి. కళావతి. ఏఐటీయూసీ ఏరియా నాయకులు బాలు ఇమ్మానియేల్ నాగరాజు లారీ యూనియన్ నాయకులు రవీంద్ర రషీద్ కృష్ణ టాటా సుమో యూనియన్ నాయకులు తంబి నాసర్ మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ నాయకులు నరసింహ మల్లికార్జున శ్రీను సిఐటియు జిల్లా నాయకులు కే శ్రీనివాసులు జకరయ్య వెంకటేశు చిన్ని ఈ రమణ ప్రవీణ్ షరీఫ్ పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లను పర్యవేక్షించిన ప్రొద్దుటూరు అధికార యంత్రాంగం!



**ఫిబ్రవరి 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానము ప్రొద్దుటూరు మన అగస్త్యేశ్వర ఆలయం లో మహా శివరాత్రి ఉత్సవముల సందర్భంగా ప్రొద్దుటూరు డివిజన్ ఏ.ఎస్.పి. యు. విభు కృష్ణ మరియు ప్రొద్దుటూరు మున్సిపల్ కమీషనరు చింత రవి చంద్రా రెడ్డి ఆలయ కార్యనిర్వహణాధికారి మరియు చైర్మన్ పాలకమండలి సభ్యులు ఆలయ మర్యాదలతో ఆహ్వాన పలికి శివరాత్రి ఉత్సవముల ఏర్పాట్ల వివరములను తెలియచేశారు ప్రొద్దుటూరు డివిజన్ ఏ.ఎస్.పి. యు.విభు కృష్ణ ఉత్సవముల యొక్క భద్రత మరియు భక్తులకు ఎటువంటి అసౌకర్యములు లేకుండా ఉండుట గురించి మరియు మున్సిపల్ కమీషనరు చింత రవి చంద్రా రెడ్డి శానిటేషన్ గురించి శుభ్రత గురించి ఎటువంటి సమస్యలకు తావు లేకుండా ప్రోటోకాల్ ప్రకారం చూసుకొను విషయములను తెలియచేశారు అలాగే శివరాత్రి ఉత్సవముల గురించి అభివృద్ధి గురించి పాలకమండలి సభ్యుల సమావేశం జరిగింది ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవములు దేవస్థానం మరియు పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో జరుగుచున్నవి ఇట్లు స్వామివారి సేవలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే.వి రమణ ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి మరియు పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

# 15 వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై తనిఖీ

**తనిఖీలు నిర్వహించిన జిల్లా ఆడిటింగ్ అధికారులు**



**హొళగుంద,ఫిబ్రవరి 12, ప్రజా జ్యోతి న్యూస్:**-15 వ ఆర్థిక సంఘం నిధులతో పాటు సాధారణ నిధుల వినియోగంపై జిల్లా అధికారులు ఆడిటింగ్ నిర్వహించారు.మండలానికి ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధుల మరియు సాధారణ నిధుల యొక్క లెక్కలను తనిఖీ చేయడం కోసం జిల్లా ఆడిటింగ్ అధికారులు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో చక్రవర్తి ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టారు ఈ తనిఖీ జిల్లా ఆడిటింగ్ అధికారి రమేష్ బాబు,అడిషనల్ ఆడిటింగ్ అధికారి శేషారెడ్డి, మల్లికార్జునలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...2024 వ సంవత్సరం ,ఏప్రిల్ నెల 1వ తేదీ నుండి 2026వ సంవత్సరం మార్చి 30 తేదీ వరకు ప్రభుత్వం విడుదల చేసిన సాధారణ నిధులు మరియు 15వ ఆర్థిక సంఘం నిధులను ఏ ఏ గ్రామాలకు ఎన్ని నిధులు వినియోగించారనే లెక్కలను వారు పరిశీలించారు. అయితే స్థానికంగా ఎంపీడీవో కార్యాలయంలో వీటికి సంబంధించి కొన్ని ఎం-బుక్కులు మరియు ఓచర్లు, రిసీప్ట్ కొన్ని లేకపోవడంతో వారు అసహనం వ్యక్తం చేస్తూ, అధికారుల తీరుపై మండిపడ్డారు.అలాగే కొన్ని లెక్కలు తేలకపోవటంతో వాటి యొక్క వివరాలను మరియు మరికొన్ని డాక్యుమెంట్లు వాటి లెక్కలు తీసుకొని కర్నూలులోని తమ కార్యాలయానికి తీసుకువచ్చి ఆడిటింగ్ పూర్తిస్థాయిలో చేయించుకోవాలని సూచించారు. సుమారు కోటి రూపాయల వరకు ప్రభుత్వం విడుదల చేసిన నిధుల యొక్క లెక్కలను వారు తనిఖీ చేయటానికి వచ్చినట్లు తెలిపారు.

**పంచాయితీ కార్యాలయంలో ఆడిటింగ్....**హొళగుంద మేజర్ గ్రామపంచాయతీలో గత రెండు సంవత్సరాల వ్యవధిలో చేపట్టిన పనులు వాటి లెక్కలనుజిల్లా ఆడిటింగ్ అధికారులు సర్పంచ్ చలవాది రంగమ్మ మరియు గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్ రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆడిటింగ్ చేపట్టారు. ఇందులో భాగంగా ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు,సాధారణ నిధుల లెక్కలను పరిశీలించి,సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిటింగ్ అధికారులు, మరియు పంచాయతీ సర్పంచు తనయుడు చలువాది పంపాపతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆనందరావు కుటుంబానికి మాజీ స్పీకర్ తమ్మినేని పరామర్శ



**ఆమదాలవలస , ప్రజజ్యోతి న్యూస్ :**ఆమదాలవలస మండలం కనుగులవలస గ్రామ మాజీ ఎంపిటీసీ స్వర్గీయ బొడ్డేపల్లి ఆనందరావు భార్య అనారోగ్యంతో గత కొంత కాలంగా బాధపడుతు గురువారం మృతి చెందారు. ఈ విషయం తెలిసిన మాజీ స్పీకర్ , వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం కొత్త రోడ్ వద్ద నివాసం ఉంటున్న ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ,తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# ప్రజాస్వామ్య విరుద్ధంగా కార్మిక చట్టాలు రద్దు చేశారు

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** బద్వేలు పట్టణం లోని స్థానిక పాత మున్సిపాలిటీ ఆఫీసు నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో 44 కార్మిక చట్టాల రద్దును నిరసిస్తూ ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె లో భాగంగా వివిధ కార్మిక సంఘాల, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... ఈరోజు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మె జయప్రదంగా జరుగుతోందని, కనీస వేతనం 26000 కోసం, 8 గంటల పని 10 గంటలకు పెంచడాన్ని వ్యతిరేకిస్తూ, ప్రజాస్వామ్య విరుద్ధంగా కార్మిక చట్టాలు రద్దు చేయడాని ప్రతిఘటిస్తూ, దేశంలో నేడు పేదరికం, దారిద్ర్యం పెంచే విధంగా చట్ట సవరణలు బిజెపి తీసుకురావడానికి నిరసిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలు చిక్కి శల్యమై విలవిల్లాడుతున్నాయని తెలిపారు. విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీలకు ప్రజల భూములు ఎకరా 99 పైసలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్నారని వారన్నారు. స్పీడ్ ఆఫ్




డూయింగ్ బిజినెస్, పి-ఫోర్ మోసపూరితమైనవే అని విమర్శించారు. హైర్ అండ్ ఫైర్ పేరిట ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి కే.శ్రీనివాసులు, మైదుకూరు డివిజన్ కార్యదర్శి సి కొండయ్య ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చాంద్ బాషా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈ.వెంకటరమణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.చిన్ని, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె నాగేంద్రబాబు, అంగన్వాడి యూనియన్ నాయకురాలు సుభాషిని, హుస్సేనమ్మ శోభా కళావతి జయప్రద 90మంది పాల్గొన్నారు. చేతి వృత్తిదారుల సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు నాగార్జున ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు క్షౌర వాయిద్య కళాకారుల సంఘం నాయకులు సుబ్బరాయుడు వడ్డెర సంఘం నాయకులు కంపా సుబ్బరాయుడు ఇద్వా సంఘం నాయకురాలు మోక్షమ్మ బాలమ్మ మస్తాన్ బి కైరున్ బి ఆటో యూనియన్ నాయకులు ఓబులేసు నరసింహులు, విభిన్న ప్రతిభావంతుల సంఘం నాయకులు వెంకటపతి వెంకటేశ్వర్లు మూరప్రసాద్ మున్సిపల్ యూనియన్ నాయకులు కే.శివకుమార్ హరి శ్యామ్ సత్తిరాజు విద్యుత్ నాయకులు సుబ్బరాయుడు ఏఐటీయూసీనాయకులు వెంకటరమణ , యకురాలు సుభాన్ బి నెజజూం జిల్లా కార్యదర్శి జకరయ్య వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు స్వప్న. మండల కార్యదర్శి ఇ .రమణయ్య ఉపాధ్యక్షులు సరస్వతి. దుర్గమ్మ . ఆది లక్ష్మమ్మ. మౌనిక. రాణి .వెంకట లచ్చమ్మ. సహాయ కార్యదర్శి రామ సుబ్బయ్య . రవిచంద్ర. రాజు. ఎల్లయ్య బాలయ్య పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మె జయప్రదం - AITUC - CITU

**పెద్దకడుబూరు ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి ) :** నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఉభయ కమ్యూనిస్టులు ఆధ్వర్యంలో సర్వత్రిక సమ్మె నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ రైతు సంఘం నాయకులు ఆంజనేయ సిపిఐ సహాయ కార్యదర్శి కుమ్మరి చంద్ర సీఐటీయూ వీరన్న కేవీపీఎస్ నాయకులు దేవదాస్ మాట్లాడుతూ కేంద్రంలో పరిపాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం బీహార్ ఎన్నికల నెగ్గిన తర్వాత లేబర్ కోడ్స్ ను అమలులోకి తెచ్చింది. అలాగే విద్యుత్ సవరణ బిల్లును, విత్తనాల సాధన బిల్లును బడ్జెట్ సమావేశాల్లో ఆమోదించడానికి కేంద్రం సిద్ధం చేసింది. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి ఈనెల 12 తేదీన అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చాల ఆధ్వర్యంలో వాడ వాడ తిరుగుతూ స్వచ్ఛందంగా




షాపులు బంద్ చేసి సమ్మె లో పాల్గొనడం జరిగింది కార్పొరేట్ల ఒత్తిడితోనే పాలకవర్గం లేబర్ కోడ్స్ అమల్లోకి తెచ్చిందని, దానివల్ల ఒక్కటంటే ఒక్కటైనా కార్మికులకు ఉపయోగపడే అంశం ఉందా అని వారు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే పని గంటలు 8 నుంచి 12కు మార్చారని ఓవర్ టైంకు అదనపు జీతం చెల్లించకుండా చేశారని వారు తెలిపారు. అలాగే బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకన్ని ధ్వంసం చేసి, ఇప్పటివరకు గ్రామీణ పేదలకు ఉన్న ఉపాధి హామీ గ్యారెంటీ పోయిందని వారన్నారు. రాష్ట్రంలో ఉన్న టిడిపి, జనసేన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు పార్లమెంటులో లేబర్ కోడులకు అనుకూలంగా ఓటు వేశా యని కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు పోరాటాలకు సిద్ధం అవ్వాలని వారు పిలుపునిచ్చారు. 12వ తేదీ జరుగు సమ్మె రాష్ట్రమంతా మారు మ్రోగాలని, ప్రదర్శనలు ర్యాలీలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ఎవశీ స్కూల్లకు బస్టాండ్ అంగళ్లకు కరపత్రాలు ఇస్తూ సమ్మెకు స్వచ్ఛందంగా సహకరించాలని విన్నవించడం జరిగింది అనంతరం గోడపత్రికలు గోడకు అతికించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు శ్రీనివాసులు నాగరాజు రెక్కల గిడ్డయ్య వీరేష్ హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు

## కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలి

కార్మిక సంఘాల చట్టాలను నిర్వీర్యం చేయడం అన్యాయం



**వేలేరుపాడు:12 జనవరివేలేరు పాడు:ప్రజా జ్యోతి రిపోర్టర్ ( శివరామ్) :** కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. ముందుగా ఆయా పార్టీల కార్యాలయం నుండి వేలేరుపాడు ప్రధాన కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మడకం భద్రమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ అనేక పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక సంఘాల చట్టాలను కేంద్ర ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా రద్దుచేసి లక్షల కుటుంబాలకు తీరని అన్యాయం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో పోరాటాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కార్మికులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వాలు వారి మనుగడను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని వాపోయారు. కార్పొరేట్ కంపెనీలకు కాపు కాస్తు పేద కుటుంబాలకు నష్టం చేకూరుస్తున్నారని అన్నారు. భవిష్యత్ తరాలకు పునాది లేని పాలన కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి ఒంటెద్దు పోకడలు పోతున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కారం దారయ్య, బాడిశ రాము, సన్నేపల్లి సాయిబాబు, పిట్ట ప్రసాద్, ఎర్ర మధు, మడివి కామయ్య, బంధం అర్జున్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంద నాయకులు గడ్డాల ముత్యాలరావు, సిరికొండ రామారావు, వీరస్వామి, అంగన్వాడి, ఆశ, మిడ్ డే మీల్స్, ఆటో, కారు సంఘాల నాయకులు కౌలూరి సైదా, చందా రమాదేవి, పిట్ట రమాదేవి, పత్రా లీలావతి, జి వెంకటేశ్వరి, కారం కుమారి, సీతామహాలక్ష్మి, పిట్ట సీత, ఊకె వెంకమ్మ, సోడే చిన్నమ్మి, కమ్మచిచ్చు రమేష్, బజారు, పాషా, బహుదూర్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాపై అవగాహన సదస్సులు

మహిళల భద్రత,బాల్య వివాహాల నిరోధంపై పోలీసుల చైతన్యం





**ఎటపాక, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**పోలవరం జిల్లా ఎస్పీ శ్రీ అమిత్ బర్ధర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, చింతూరు ఏఎస్పీ బొడ్డు హేమంత్, ఐపీఎస్ పర్యవేక్షణలో ఎటపాక మండల పరిధి లోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో మహిళా పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమాలను గురువారం నిర్వహించారు .గ్రామాల్లో గంజాయి అక్రమ రవాణా, వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో దాని వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక దుష్పరిణామాలపై ప్రజలకు వివరించారు. గంజాయి మరియు సారాయి సేవించడం వల్ల కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక నష్టం, యువత భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం ఎలా ఉంటుందో వివరించారు.అలాగే మహిళలపై జరుగుతున్న నేరాలు, వేధింపులు, దాడులు వంటి ఘటనలను అరికట్టేందుకు చట్టపరమైన రక్షణలు, పోలీసులకు ఫిర్యాదు చేసే విధానం గురించి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని, అలాంటి ఘటనలు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా మహిళలకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే 'శక్తి' యాప్ డౌన్‌లోడ్ చేయించి, దాని వినియోగ విధానాన్ని వివరించారు. మహిళలు తమ హక్కులు తెలుసుకుని ధైర్యంగా ముందుకు రావాలని పోలీసు అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో గ్రామస్థులు, మహిళా సంఘాల సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లేయర్ ఇంటరాక్షన్ ప్రోగ్రాం లో పాల్గొన్న...మంత్రి మండేపల్లి రాంప్రసాద్ రెడ్డి,శాప్ చైర్మన్ రవి నాయుడు

ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి




**ఫిబ్రవరి 12.. ( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ) :** విజయవాడలోని హోటల్ లెమన్ ట్రీ లో శాప్ చైర్మన్ రవి నాయుడు అధ్యక్షతన, క్రీడలు,రవాణా శాఖ మంత్రి మండేపల్లి రాంప్ర సాద్ రెడ్డి సమక్షంలో ప్లేయర్ ఇంటరాక్షన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ ఇంట్రడక్షన్ ప్రోగ్రాంలో పాల్గొన్న ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యం గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉందని తెలిపారు. కామన్వెల్త్, ఏషియన్ గేమ్స్ పాల్గొన్న క్రీడాకారుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వారికి అవసరమైన ప్రోత్సాహకాలు మరియు మద్దతు ప్రభుత్వం తప్పనిసరిగా అందిస్తుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ నెల 17వ తేదీ నుంచి 26 జిల్లాల్లో 32 క్రీడాంశాలతో ప్రారంభమవుతున్న శాప్ లీగ్– 2026 బ్రోచర్ మరియు మస్కట్లను ఆవిష్కరించారు.అలాగే రాష్ట్ర క్రీడా రంగానికి కొత్త దిశను చూపించబోతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికి తీసి, జిల్లా స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ వేదికల వరకు క్రీడాకారులను తీర్చిదిద్దడమే ఈ లీగ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.మట్టిలో మాణిక్యాలను వెలికితీయడమే మా ప్రభుత్వ సంకల్పం" అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరితో పాటు యువజన మరియు క్రీడా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ ఐ.ఏ.ఎస్. శాప్ ఎండీ ఎస్. భరణి ఐఎఫ్ఎస్, శాప్ ఏవో రమావత్ వెంకటరమణ నాయక్, శాప్ బోర్డు సభ్యులు, క్రీడా అధికారులు, అంతర్జాతీయ క్రీడాకారులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## 50 బిఎన్ సిఆర్‌పిఎఫ్ నిర్వహించిన పౌర చర్య, వైద్య శిబిరం




**చింతూరు ఫిబ్రవరి 12 ప్రజాజ్యోతి :** చత్తీస్గడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లాపిడ్మెల్ గ్రామంలో యఫ్/50 బి యన్ సిఆర్పి ఎఫ్ పిడ్మెల్ క్యాంప్‌లో పౌర కార్యాచరణ కార్యక్రమం వైద్య శిబిరాన్ని నిర్వహించింది. కమాండెంట్ ప్రేమ్‌జీత్ కుమార్ మార్గదర్శకత్వంలో సెకండ్ కమాండ్ ఆఫీసర్ (ఆపరేషన్స్) నీరజ్ కుమార్ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ అరుణ్ కుమార్ సాహ్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో భాగంగా, చీరలు, గొడుగులు, సైకిళ్ళు, దుప్పట్లు, క్రీడా పరికరాలు (క్రికెట్ కిట్లు, వాలీబాల్, వాలీబాల్ వలలు, ఫుట్‌బాల్), అవసరమైన గృహోపకరణాలు, మలేరియా నివారణకు దోమతెరలు, పరిశుభ్రత పరికరాలను రంగైగూడ, రామారం, రోడ్‌పారా పిడ్మెల్ గ్రామాల పౌరులకు పంపిణీ చేశారు.నిర్వహించిన వైద్య శిబిరంలో, 50వ బెటాలియన్ వైద్యాధికారి డాక్టర్ నితేష్ కుమార్ గ్రామస్తుల ఆరోగ్యాన్ని పరిశీలించి, జలుబు, జ్వరం, మలేరియా, పోషకాహార లోపం, కీళ్ల నొప్పులు, చర్మ, కాలానుగుణ వ్యాధులకు చికిత్స అందించారు, అవసరమైన మందులను పంపిణీ చేశారు, ఆరోగ్య సంబంధిత జాగ్రత్తలు, నివారణ చర్యల గురించి వివరణాత్మక సమాచారాన్ని అందించారు.రంగైగూడ, రామారాం, రోడ్‌పారా పిడ్మెల్, పిడ్మెల్ ప్రాంతాల నుండి సుమారు 250 మంది పౌరులు ఈ పౌర కార్యాచరణ కార్యక్రమం, వైద్య శిబిరం నుండి ప్రయోజనం పొందారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు స్నేహపూర్వక భోజనం ఏర్పాటు చేశారు. బెటాలియన్ యొక్క సబార్డినేట్ అధికారులు, సైనికులు, స్థానిక గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు మండలంలో పలువురిని పరామర్శించిన చేసిన మురళీ కృష్ణంరాజు

--కాకినాడ నాగాయమ్మ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో కష్టంలో ఉన్న నిరుపేదలకు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్,ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత,వైసీపీ నరసాపురం పార్లమెంటరీ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు.ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామానికి చెందిన కాకినాడ నాగాయమ్మ ఇటీవల అకాల మరణం చెందతో విషయం తెలుసుకున్న ముదునూరి గురువారం నాగయమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ.5000 ఆర్థిక సాయం అందించారు.అలాగే ఒమ్మంగి గ్రామానికి చెందిన కరణం నాగమణి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ధర్మవరం గ్రామానికి చెందిన బావిశెట్టి రాఘవ,బొల్లు రాజేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో గంటా గంగ బాబు,లచ్చ బాబు,తోలేటి శేఖర్,సుంకర తమ్మారావు,నార్లంక వెంకన్న,రామకుర్తి ఏసుబాబు,కోలా తాతబాబు,దాడి పుత్రయ్య, మారెళ్ల అప్పన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

– లేబర్ కోడ్లు వెంటనే రద్దు చేయాలి


– కనీస వేతనం రూ.26 వేలు అందజేయాలి




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడి , లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు వెలమల రమణ డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం పొందూరు పట్టణంలో సీఐటియూ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ జంక్షన్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు తమ డిమాండ్లను తెలుపుతూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం దశాబ్దాలు పాటుగా కార్మికవర్గం అశేష త్యాగాలతో పోరాడు సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ 29 కార్మిక చట్టాలు రెడ్డి చేసి 4 లేబర్ కోడ్లు గా తేవడం దుర్మార్గమన్నారు. దీనివల్ల కార్పొరేట్లకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. కార్మిక వర్గాన్ని మరింత శ్రమ దోపిడీ చేసి ఆధునిక బానిసలుగా మార్చడానికి లేబర్ కోడ్లు తెచ్చారని వాటిని వెంటనే రద్దు చేయాలని పేర్కొన్నారు. వీటితో పాటు కనీస వేతనాలు రూ.26వేలు అమలుచేయాలని, స్కీం వర్కర్లను కార్మికులగా గుర్తించి చట్టబద్ధ సౌకర్యాలు వంటి పలు డిమాండ్లను వెంటనే అమలుచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటియూ నాయకులు టి.త్రినాధరావు, జ్యోతిలక్ష్మి, నాగరత్నం, ఏ. రాధాకృష్ణ, గంగ భవాని, మౌళి, అంగన్వాడి, ఆశ, ఇండేన్ గ్యాస్ కార్మిక సంఘాలతో పాటు, పాల్గొన్నారు.


## గంగమ్మ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

దేవాదాయ శాఖ ఉప కమిషనర్ పట్టెం గురు ప్రసాద్.




**లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలము అనంతపురం గ్రామంలో ఉండే శ్రీ గంగమ్మ జాతర ఉత్సవాలు ఈనెల 17. 18.19. తేదీల్లో జాతర ఉత్సవాలు జరుగు సందర్భంగా దేవదాయశాఖ కమిషనర్ ఆదేశముల మేరకు ఉత్సవాల ఏర్పాట్లను పరివేక్షించినారు. ఉత్సవాల యందు భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, క్యూ లైన్, శానిటేషన్, విఐపి.ఉచిత దర్శనాలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా శ్రద్ధగా చూచుకొనవలెనని ఈవో కే శ్రీనివాసులుకు చైర్మన్ యస్ వెంకటేశ్వర్లు,దేవస్థాన సిబ్బందిని, ఆదేశించిన్నారు.ఈ కార్యక్రమం లో పూజారి ఆదిమూలం రెడ్డిశేఖర్, ఆదిమూలం రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## 12వ తేదీ జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం - AITUC - CITU



**పెద్దకడబూరు ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి ) :** నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని స్థానిక ప్రెస్ క్లబ్ దగ్గర వామపక్షాల ఆధ్వ ర్యంలో ప్రెస్ మీట్ ఇవ్వడం జరిగింది వామపక్ష నాయకులు సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ రైతు సంఘం నాయకులు ఆంజనేయ సిపిఐ సహాయ కార్యదర్శి కుమ్మరి చంద్ర కేవీపీఎస్ నాయకులు దేవదాస్ మాట్లాడుతూ కేంద్రంలో పరిపాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం బీహార్ ఎన్నికల నెగ్గిన తర్వాత లేబర్ కోడ్స్ ను అమలులోకి తెచ్చింది. అలాగే విద్యుత్ సవరణ బిల్లును, విత్తనాల సాధన బిల్లును బడ్జెట్ సమావేశాల్లో ఆమోదించడానికి కేంద్రం సిద్ధం చేసింది. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి ఈనెల 12వ తేదీన అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చాల ఆధ్వర్యంలో పిలుపునిచ్చాయి. కేవలం కార్పొరేట్ల ఒత్తిడితోనే పాలకవర్గం లేబర్ కోడ్స్ అమల్లోకి తెచ్చిందని, దానివల్ల ఒక్కటంటే ఒక్కటైనా కార్మికులకు ఉపయోగపడే అంశం ఉందా అని వారు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే పని గంటలు 8 నుంచి 12కు మార్చారని ఓవర్ టైంకు అదనపు జీతం చెల్లించకుండా చేశారని వారు తెలిపారు. అలాగే బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకన్ని ధ్వంసం చేసి, ఇప్పటివరకు గ్రామీణ పేదలకు ఉన్న ఉపాధి హామీ గ్యారెంటీ పోయిందని వారన్నారు. రాష్ట్రంలో ఉన్న టిడిపి, జనసేన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు పార్లమెంటులో లేబర్ కోడులకు అనుకూలంగా ఓటు వేశాయని కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు పోరాటాలకు సిద్ధం అవ్వాలని వారు పిలుపునిచ్చారు. 12వ తేదీ జరుగు సమ్మె రాష్ట్రమంతా మారు మ్రోగాలని, ప్రదర్శనలు ర్యాలీలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ఎవశీ స్కూల్లకు బస్టాండ్ అంగళ్లకు కరపత్రాలు ఇస్తూ సమ్మెకు స్వచ్ఛందంగా సహకరించాలని విన్నవించడం జరిగింది అనంతరం గోడపత్రికలు గోడకు అతికించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు నాగరాజు రెక్కల గిడ్డయ్య వీరేష్ హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా గుత్తి పట్టణంలోనే ఏఐటీయూసీ అనుబంధ సంఘాలైనటువంటి ఆటో డ్రైవర్స్ అమలి వర్కర్లు ఆటో మరియు బైకుల ర్యాలీలు



గుత్తి ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి న్యూస్ : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా గుత్తి పట్టణంలోనే ఏఐటీయూసీ అనుబంధ సంఘాలైనటువంటి ఆటో డ్రైవర్స్ అమలి వర్కర్లు విద్యుత్ మీటర్ల రీడింగ్ యూనియన్ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో 4 లేబర్ కోడ్ లు ఉపాధి హామీ చట్టం ఉపాధి హామీ చట్టం రక్షణకై ఉద్యోగ ఉపాధి భద్రతకై రైతులకు పంటలకు మద్దతు ధరలకై ఎనిమిది గంటల పని విధానం అమలుకై 2025 విద్యుత్ సవరణ బిల్లు రద్దుకై కనీస వేతనాల పెంపుకై మతోన్మాద కార్పొరేట్ రాజకీయ కియాలకు వ్యతిరేకంగా ఈరోజు దేశవ్యాప్త సార్వార్థిక సమ్మె నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రామదాసు పట్టణ నాయకులు రాజు గారు ఏఐటీయూసీ ఆటో నాయకులు ఆర్బి రామంజి సురేష్ నాగార్జున ఏఐటీయూసీ అమాలి యూనియన్ నాయకులు మల్లికార్జున దేవేంద్రప్ప రమణ విద్యుత్ మీటర్ రీడింగ్ నాయకులు రంగస్వామి మళ్లీ చక్రపాణి ఉపేంద్ర సిపిఐ నాయకులు సిపిఐ నాయకులు రమేష్ బాబు మధుసూదన్ రావు నరసింహయ్య వెంకట రాముడు భాష డానియల్ తదిరులు పాల్గొన్నారు అదేవిధంగా అఖిల భారత రైతు సంఘం జిల్లా నాయకులు రామాంజనేయులు తదిర్లు పాల్గొనడం జరిగింది

# దేశవ్యాప్త సమ్మెలో కూనవరం కార్మికుల గళం

-స్కీమ్ వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగుల హోదా ఇవ్వాలి.

-విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన.

-సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల ర్యాలీ.



ప్రజాజ్యోతి కూనవరం పిబ్రవరి 12 :దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా కూనవరం మండలంలోని వివిధ రంగాల కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. సుమారు 300 మంది కార్మికులు స్థానిక సాయిబాబా మందిరం నుండి బస్టాండ్ వరకు నినాదాలతో ర్యాలీగా వెళ్లారు.అనంతరం బస్టాండ్ ఆవరణలో సీఐటీయూ కో-కన్వీనర్ కొమరం రామకృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ కన్వీనర్ పాయం సీతారామయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో పాత విధానాన్ని కొనసాగించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని, ఈ ధోరణి మార్చుకోవాలని సూచించారు. స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి ఆదుకోవాలని, కౌలు రైతులకు పంట రుణాలు, పంట నష్టపరిహారం అందించాలని కోరారు. విశాఖ ఉక్కు సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బాబు బొర్రయ్య, రైతుసంఘం నాయకులు మేకల నాగేశ్వరావు, సర్పంచులు నాగమణి, శంకర్, రామారావు, ఎంపీటీసీలు అమ్మాజీ, జయసుధ, సీఐటీయూ నాయకులు తాళ్లూరి శ్రీనివాసరావు, ఆశా నాయకులు లక్ష్మి ప్రసన్న, వి.ఓ.ఏ నాయకులు మణి, మహేష్, భద్రమ్మ, శానిటేషన్ కార్మికులు బుచ్చమ్మ, సీత, వీఆర్ఏ కామేష్, గ్రామపంచాయతీ కార్మికుడు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యం వద్దు: కలెక్టర్



బాపట్ల ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి : జిల్లాలో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డి ఎం ఎఫ్) నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులతో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడారు.జిల్లాకు రూ.54.80 కోట్ల డి ఎం ఎఫ్ నిధులు అందుబాటులో ఉండగా, 42 పనులకు ఆమోదం లభించిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.6.62 కోట్లతో 11 పనులు పూర్తయ్యాయని, మిగిలిన 31 పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా నిధులను సమర్థంగా వినియోగించాలన్నారు. నియోజకవర్గాల వారీగా బాపట్లలో రూ.3.54 కోట్లతో 5 పనులు, చీరాలలో రూ.18.16 కోట్లతో 7 పనులు, పర్చూరులో రూ.4.92 కోట్లతో 5 పనులు, రేపల్లెలో రూ.11.55 కోట్లతో 11 పనులు, వేమూరులో రూ.3.22 కోట్లతో ఒక పని కొనసాగుతున్నట్లు వివరించారు. రేపల్లె నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో చెరువుల అభివృద్ధికి రూ.3.65 కోట్లు మంజూరు కాగా, పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.చిన్నగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో రూ.25 లక్షలతో తాగునీటి పైప్‌లైన్ మార్పిడి పనులు మార్చిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పలు గ్రామాల్లో రహదారుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వేటపాలెం పరిధిలో--బాపట్ల రహదారిపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.4.77 కోట్లు మంజూరు కాగా, భూమి పరీక్షల పూర్తయ్యాక పనులు ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో భూగర్భ గనులశాఖ అధికారి ఫణి కుమార్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో భూగర్భ గనులశాఖ అధికారి ఫణి కుమార్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, సి పి డి సి ఎల్ ఎస్ఈ ఆంజనేయులు, పి ఆర్ డిఈ రాజా బాబు, ఆర్ అండ్ బి డిఈ నలిని, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ ఉచ్చులో పడొద్దు.. అప్రమత్తతే రక్ష!



బాపట్ల ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి బాపట్ల జిల్లా ప్రతినిధి): నేటి సాంకేతిక యుగంలో సైబర్ నేరాళ్ళ సృష్టిస్తున్న మాయాజాలం పట్ల విద్యార్థులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని బాపట్ల జిల్లా సైబర్ సెల్ సిఐ వి.సూర్యనారాయణ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు గురువారం బాపట్ల ఫుడ్ అండ్ సైన్స్ టెక్నాలజీ కళాశాలలో సైబర్ నేరాల అవగాహన సదస్సును జిల్లా సైబర్ సెల్ పోలీసులు నిర్వహించారు. క్షణికావేశంలో చేసే చిన్న తప్పు భారీ మూల్యానికి దారితీస్తుందని సిఐ హెచ్చరించారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న డిజిటల్ అరెస్ట్ మోసాలు, ప్రభుత్వ పథకాల ఆశ చూపించే స్కీమ్ స్కామ్స్, నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకునే పార్ట్ టైమ్ జాబ్, టాస్క్ మోసాలు, అధిక లాభాల పేరుతో ముంచేసే ఇన్వెస్ట్‌మెంట్ ట్రేడింగ్ స్టాక్ టిప్స్, మొబైల్ సమాచారాన్ని హరించే ఏపీకే ఫైల్స్ వంటి వివిధ రకాల నేరాల గురించి విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు వివరించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే సందేహాస్పద కాల్స్, మెసేజ్‌లు, వెబ్ లింకులు, అనధికారిక యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా లింక్‌ను క్లిక్ చేసే ముందు దాని విశ్వసనీయతను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేసి తమ సొమ్మును కాపాడుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, జిల్లా సైబర్ సెల్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి, ప్రజల సేవే నా తపన : సర్పంచి సువర్ణ రాజు

మంచి పనులు చేశారంటూ సర్పంచి సువర్ణరాజుకు గ్రామస్తులు ఘన సత్కారం

దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.. భవిష్యత్తులో నిలిచిపోయే పనులకు ప్రశంసలు

సర్పంచి సువర్ణరాజు అభివృద్ధి పనులు అందరికీ ఆదర్శం

అంత్యక్రియలకు తీవ్ర సమస్యగా మారిన స్మశాన వాటిక అభివృద్ధి పనులు మైలురాయి

సర్పంచి సోనరాజు చేసిన మంచి పనులే తగిన గుర్తింపుని ఇచ్చాయి



పోదూరు, ( ప్రజా జ్యోతి ), జనవరి- 12 : పోదూరు గ్రామ ప్రజల అభివృద్ధి నా ఆత్మసంతృప్తి అని, గ్రామ అభివృద్ధి ప్రజల సర్వే నా తపన తావత్రేయమని గ్రామ సర్పంచి శెట్టి బత్తుల సువర్ణ రాజు అన్నారు. పోదూరు ప్రజల దీవెన ఆశీర్వాదాలు అందడంతో గ్రామ సర్పంచి గా ఎన్నికైన తనకు గ్రామస్తుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారంలో అవకాశాలకు సేవలందించే భాగ్యము దక్కిందని, చిత్తశుద్ధి, నిబద్ధతతో గ్రామ పెద్దల సమాలోచనతో సహాయ సహకారాలతో మంచి పనులు చేసే అవకాశం దక్కటం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటానని, అవకాశాన్ని బట్టి పదవి కాలం ఆఖరి నిమిషం వరకు గ్రామస్తుల శ్రేయస్సు కే పని చేస్తానని అన్నారు. గురువారం పోదూరు నుంచి మినిమిండిలిపాడు వెళ్లే రహదారి ప్రక్కన నిర్మించిన స్మశాన వాటిక ఆధునికరణ పనుల్లో భాగంగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామానికి చెందిన ఏడు సామాజిక వర్గాల 9 సంఘాలకు చెందిన ప్రజలు నాయకులు గ్రామ సర్పంచి శెట్టిబత్తుల సువర్ణ రాజును సాల్వాలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ర్యాలీగా స్మశాన వాటికకు గ్రామస్తులందరూ తరలివెళ్లి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.పోదూరు గ్రామ సర్పంచి సెట్టిబత్తుల సువర్ణరాజు సేవలు అభినందనీయమని టీడీపీ మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రరాజు రవిరాజు అన్నారు.ఈ సందర్భంగా సర్పంచి శెట్టిబత్తుల సువర్ణరాజు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో పోదూరు గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన తనకు ప్రజల సేవ చేసే మహాభాగ్యం దక్కిందన్నారు. సిసి రహదారులు, సిసి డ్రైనేజీలు ప్రభుత్వ కార్యాలయాలు, స్మశాన వాటికల ఆధునీకరణ తదితర ప్రజా సమస్యల పరిష్కారానికి అభివృద్ధి పనులు చేపట్టడం ఎంతో ఆత్మ సంతృప్తిని కలిగించిందన్నారు. పార్టీలకు కులాలకు అతీతంగా గ్రామ పెద్దల సహాయ సహకారాలు మర్చిపోనని వారి తోడ్పాటుతోనే మంచి పనులు గ్రామంలో జరిగాయని, గ్రామ ప్రజలు గ్రామంలో జరిగిన అభివృద్ధికి సన్మానించడం నా జీవితంలో మర్చిపోలేని సంఘటన అన్నారు. ఉప సర్పంచి జయరామకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి పురుషోత్తం, నాయకులు చేకూరి సూరిబాబు మాజీ ఎంపీటీసీ సభ్యుడు సాయిబాబా, రుద్రరాజు వరహాల రాజు, సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యుడు తోలేటి వేణు, టిడిపి నాయకులు మండవల్లి దుర్గారావు, ఏడు సామాజిక వర్గాల పెద్దలు, శ్రేష్ఠులు, కూటమి నాయకులు శ్రేష్టులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా భక్తుల భద్రతపై అధికారులు సమావేశం

.రెండు రోజులు మూత పడనున్న ఇసుక ర్యాంపులు

.కంట్రోల్ రూమ్ ఏర్పాటు



తాళ్లపూడి, ఫిబ్రవరి 12, ప్రజాజ్యోతి న్యూస్ : ఫిబ్రవరి 15వ తేదీ జరిగబోవు మహా శివరాత్రి సందర్భంగా గోదావరి స్నానాలకు వెళ్లే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని మండల తాసిల్దార్ లక్ష్మీ లావణ్య, ఎస్సై టి రామకృష్ణ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో వీరన్న మరియు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వో ల తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తాళ్లపూడి మండల పరిధిలో ఉన్న ప్రతి ఘాట్ లోనూ పోలీస్ మరియు రెవెన్యూ శాఖ ఉద్యోగులకు షిఫ్ట్ ల వారీగా డ్యూటీలు వేసామని అన్నారు. తహసిల్దార్ కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చెయ్యడం చెయ్యడం జరిగిందన్నారు.భక్తుల భద్రత మరియు ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకుని 14వ తేదీ నుంచి 16వ తేదీ మధ్యాహ్నం వరకు ఇసుక ర్యాంపులలో ఎటువంటి కార్యకలాపాలు జరపవద్దన్నారు. అలాగే ర్యాంప్ వద్ద స్నానాలు చేయకుండా ర్యాంపు నిర్వాహకులు సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు.కొవ్వూరు రూరల్ సీఐ విజయ బాబు ఆధ్వర్యంలో ప్రతి ర్యాంపులోనూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత సంవత్సరం తాడిపూడి గ్రామంలో జరిగినటువంటి ప్రమాదం మరొకసారి జరగకుండా ముందస్తు జాగ్రత్తగా అన్ని ఏర్పాట్లు చేసామని ఎస్ఐ టి రామకృష్ణ తెలియజేశారు.వాహనదారులు మితిమీరిన వేగంతో ప్రయాణించరాదని ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి అతివేగంతో ప్రయాణిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. అంతేకాకుండా గట్టు ప్రదేశాలలో వద్ద ప్రమాదాలు సంభవించకుండా భక్తులు వాహనాలను రోడ్డు పక్కన పార్క్ చేయకుండా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు

# మహాశివరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన ఏర్పాట్లు

జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ (నెం : 08562 – 246344) ఏర్పాటు:

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



ఫిబ్రవరి 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ : మహాశివరాత్రి పర్వదిన మహోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రధాన శైవక్షేత్రాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని 16 ప్రముఖ శైవక్షేత్రాల్లో మహాశివరాత్రి ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు హాజరవుతారని, తరలివచ్చే భక్తులకు అన్ని రకాల వసతులు, భద్రతా ఏర్పాట్లను కల్పిస్తూ.. పార్వతీ రమేశ్వరుల కళ్యాణోత్సవాలు, ఊరేగింపు తదితర కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం.. దేవాదాయ, రెవెన్యూ, పోలీసు శాఖల ద్వారా అన్ని రకాల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టిందన్నారు.

జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ (నెం : 08562 – 246344) ఏర్పాటు :శైవ క్షేత్రాలకు వచ్చే భక్తులకు సమాచార, సహాయం నిమిత్తం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని 21 మంది సిబ్బంది తో 3 షిఫ్టుల్లో 24/7 విధులను కేటాయించడం జరిగిందని ఈ నెల 15న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 14-02-2026 తేదీ నుండి 16-02-2026 తేదీ వరకు.. 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉద్యోగుల ఆర్థిక హక్కుల కోసం కూనవరంలో యుటిఎఫ్ ఉద్యమం

-సీపీఎస్ రద్దు, బకాయిల విడుదలకు ఉపాధ్యాయుల డిమాండ్



ప్రజాజ్యోతి కూనవరం ఫిబ్రవరి 12 :ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యుటిఎఫ్ కూనవరం మండల కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల ఆర్థిక బకాయిల సాధన కోసం పోస్టుకార్డు క్యాంపెయిన్ నిర్వహించారు. శబరి--గోదావరి పరివాహక ప్రాంతంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడెం, ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల నర్సింగపేట, ఆశ్రమ ఉన్నత పాఠశాల రేపాక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూనవరం, గురుకుల విద్యాలయం కోతులగుట్ట పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పి. కన్నారావు మాట్లాడుతూ 11వ పీఆర్సీ కమిషన్ చైర్మన్‌ను వెంటనే నియమించాలని, 2023 జూలై 1 నుంచి అమలు కావలసిన పీఆర్సీ ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదనంగా 29 శాతం ఐఆర్‌ను వెంటనే విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని, హెల్త్ కార్డులు, మెడికల్ బిల్లుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ డిమాండ్లను పోస్టుకార్డుల ద్వారా గౌరవ ముఖ్యమంత్రికి పంపిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎ. నాగేశ్వరావు, వి.ఆర్.వ్యం మండల అధ్యక్షులు వెంకటచారి, మండల కమిటీ సభ్యులు శాంతి, రాధా తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా పండుగను జరుపుకోవాలి: జిల్లా ఎస్పీ



బాపట్ల ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) మహాశివరాత్రి తిరునాళ్లను పురస్కరించుకుని బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం సోపిరాలలోని రామకోటేశ్వర స్వామి, కొత్తపాలెం బాల కోటేశ్వర స్వామి ఆలయాలను జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ గురువారం సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది 30 వేల మందికి పైగా భక్తులు రాగా, ఈసారి ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నందున అన్ని శాఖల సమన్వయంతో పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆలయాల వద్ద క్యూలైన్లు, బ్యారికేడ్లు, పార్కింగ్ సౌకర్యాలతో పాటు భద్రత కోసం సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేరాల నియంత్రణకు మఫ్టీలో పోలీసులను నియమించినట్లు తెలిపారు. ముఖ్యంగా 80 శాతం మంది భక్తులు ప్రమాదకరంగా రైల్వే ట్రాక్ దాటి వచ్చే అవకాశం ఉన్నందున, జి.ఆర్.పి, ఆర్.పి.ఎఫ్ అధికారుల సమన్వయంతో అక్కడ ప్రత్యేక భద్రత కల్పిస్తున్నామన్నారు. వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు, తప్పిపోయిన వారిని గుర్తించేందుకు కంట్రోల్ రూమ్ ద్వారా అనౌన్సింగ్ సదుపాయం ఉంటుందన్నారు. మహిళా భక్తులు తమ ఆభరణాల పట్ల జాగ్రత్తగా వహించాలన్నారు. భక్తులందరూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా పండుగను జరుపుకోవాలని సూచించారు. స్థానిక వెంకటేశ్వర కల్యాణ మండపంలో రెవెన్యూ, దేవాదాయ, వైద్య, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి వారు నిర్వహించవలసిన విధుల గురించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, డి.ఎస్.పి మోయిన్, ఇన్స్పెక్టర్లు నారాయణ, రమణయ్య మరియు ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రంగయ్య అడుగు జాడల్లో మలయానూరు,బసాపురం గ్రామాల వైసీపీ పార్టీ నాయకులు.

ప్రస్తుతమే కాదు – భవిష్యత్తులో నేనే ఉంటా..

భారీ మెజార్టీయే మన లక్ష్యం....



కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 12,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.నేడు కుందుర్పి మండలం లోని మలయానూరు,బసాపురం గ్రామాల నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయగా,ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ.తలారి రంగయ్య పాల్గొన్నారు.ఈ క్రమంలో బసాపురం గ్రామ సర్పంచ్ బొమ్మయ్య మాట్లాడుతూ,గ్రామవార్డు కమిటీలలో నమోదు కొరకు ఇంకా ఇవ్వని వాళ్ళు ఉంటే నమోదు చేయటానికి వీలుగా పుండేటట్టు పేరు వయస్సు,ఏం చదివారు,ఏం చేస్తున్నారు,ఏ కులము,అలాగే ఓటరు ఐడి కార్డు,ఫోన్ నంబర్,మంచిగా ఉన్న ఒక ఫోటో ఇవ్వండి.అంటూ క్లియర్ గా రాసి ఇస్తే ఈజీగా ఉంటుంది.త్వరగా కూడా మన నియోజకవర్గం అనుబంధ విభాగం కమిటీలు,పూర్తి అవుతాయి.అన్ని నియోజకవర్గాల వాళ్ళకంటే మనమే ముందంజలో ఉంటాము పూర్తి చేయటంలో అని తెలియజేశారు.అలాగే వచ్చే ఎన్నికల్లో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ.గెలుపే లక్ష్యం గా,పార్టీ నాయకులు,కార్యకర్తలు,సిద్ధంగా ఉన్నారని,సర్పంచ్ బొమ్మయ్య తెలియజేశారు.మరియు తలారి రంగయ్య గారు,నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత శ్రీ.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులు కళ్యాణదుర్గం నియోజకవర్గం పై ఉన్నాయని,ప్రస్తుతమే కాదు భవిష్యత్తులో కూడా నేనే ఉంటానని మాజీ ఎంపీ,కళ్యాణదుర్గం వైఎస్సార్సీపీ సమన్వయ కర్త తలారి రంగయ్య స్పష్టం చేశారు.అలాగే రాష్ట్రంలో కమిటీల ప్రక్రియ శరవేగంగా జరుగుతున్న తరుణంలో,కడప జిల్లాలోని పులివెందుల,(శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రాతినిధ్యం వహిస్తున్న) నియోజకవర్గం,చిత్తూరు జిల్లాలోని పుంగనూరు,(శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు ప్రతినిత్యం వహిస్తున్న) నియోజకవర్గాలు, మొదటి,రెండవ స్థానాల్లో నిలువగా మన కళ్యాణదుర్గం నియోజకవర్గం మూడవ స్థాన ంలో ఉన్నదని, తెలియజేశారు.నియోజకవర్గంలోని ప్రజ లు పార్టీ నాయకు లు కార్యకర్తల,ఆదరణతోనే,మన కళ్యాణదుర్గం నియోజక వర్గం,మూడవ స్థానంలో ఉందని,తెలియజే శారు.త నకు సీటు ముఖ్యం కాదని,రాబోయే 2029 ఎన్నికల్లో వచ్చే భారీ మెజార్టీయే ముఖ్యమని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే ప్రతి కార్యకర్తకు .నాయకుడికి సముచిత స్థానంతో పాటు, గుర్తింపునిస్తామని హామీ ఇచ్చారు.కార్యకర్తలకు తాను ఎల్లప్పుడు దూ అండుగా టూలో ఉంటానని,వారి సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యతని.తలారి రంగయ్య తెలియజేశారు. వివిధ మండలాల కన్వీనర్లు ఎంపీటీసీ సర్పంచులు స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు 13 ప్రత్యేక బస్సులు ఏర్పాటు



ఆళ్లగడ్డ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి న్యూస్) : శ్రీశైలం క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఆళ్లగడ్డ డిపో నుండి 13 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 13 బస్సులను ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా నడుపుతున్నట్లు తెలిపారు. ఆళ్లగడ్డ మండలం రామతీర్థం క్షేత్రానికి కూడా ఒక బస్సును నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఎం సుబ్రహ్మణ్యం తెలియజేయడం జరిగింది.

## అత్యాచారం కేసులో ముద్దాయికి యావజ్జీవ కఠిన కారాగార జైలు శిక్ష మరియు =౦ 10,000/- జరిమాన



కోవెలకుంట్ల (ప్రజాజ్యోతి ఫిబ్రవరి = 13 ) (యస్. భాస్కర్ రిపోర్టర్ )కోవెలకుంట్ల పోలీసు స్టేషన్ ఐ.పి.సీ: 137/2023 ఖ/వఖ 376 ఖాజ ముద్దాయి :- దూదేకుల దస్తగిరి, వయస్సు 23 సం,లు, తండ్రి : లేట్ హుస్సేన్, సంజా మల గ్రామం ఎ మండలం కేసు వివరాలు:- 24.09.2023వ తేది తెల్లవారుజా మున సుమారు 02.15 గంటల సమయములో కోవెలకుంట్ల టౌన్ శివార్లలో రైల్వే స్టేషన్ రోడ్డు నందు మతిస్థిమితం సరిగా లేని ఫిర్యాది పై ముద్దాయి అత్యాచార నేరము చేశాడని,ఫిర్యాది కోవెలకుంట్ల బస్సు స్టాండ్ నందు ఉండగా ముద్దాయి తనను తన ఇంటివద్ద వదిలిపెడతానని మాయమాటలు చెప్పి తన మోటార్ సైకిల్ పై ఎక్కించుకొని కోవెలకుంట్ల ఊరి బయటగల రైల్వే స్టేషన్ రోడ్డు వద్దకు తీసుకోని వెళ్లి బలవంతముగా మానభంగం చేసి, కంప చెట్లలో వదిలేసివెళ్లిపోయినాడు. ఫిర్యాది రక్త స్రావముతో నడుచుకుంటూ వచ్చి పెట్రోల్ బంక్ దగ్గర పడుకొని ఉండగా, అక్కడ ఉన్నవారు చూసి భాదితురాలును ఆటోలో కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి పంపినారు. కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రి నుండి మీాజ [illegible] వచ్చిన వెంటనే శ్రీమతి షేక్ మౌలని, [illegible] కోవెలకుంట్ల గారు అక్కడికి వెళ్ళి స్టేట్మెంట్ రికార్డు చేసి కేసు నమోదు చేయగా, వెంటనే శ్రీ పి హనుమంత నాయక్, [illegible] కోవెలకుంట్ల గారు కేసు దర్యాప్తు చేపట్టి, ముద్దాయిని అరెస్ట్ చేసి, చార్జ్ షీట్ దాఖలు చెయ్యడం జరిగింది.కేసు విచారణ సమయములో ముద్దాయి సరిగా హాజరు కాకుండా తప్పించుకొని తిరుగుతూ ఉండడము తో గౌరవ కోర్టు వారు ఎన్బీడబ్ల్యూ ను జారి చేసినారు. సదరు కేసుపై నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపిఎస్ గారు ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా ఆళ్లగడ్డ సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీ ప్రమోద్ గారి ఆధ్వర్యములో ప్రస్తుతం ఉన్న కోవెలకుంట్ల [illegible] హనుమంత నాయక్ గారు మరియు కోవెలకుంట్ల [illegible] మల్లికార్జున రెడ్డి గారు మరియు సిబ్బంది [illegible] నాగన్న, [illegible] చాంద్ బాష లు ముద్దాయి ఆచూకి కనుక్కొని గౌరవ కోర్టు నందు ఎన్బీడబ్ల్యూ ను [illegible] చేసినారు. సదరు ముద్దాయిని రిమాండ్ [illegible] ఉంచి ట్రయల్ జరుపవలసినదిగా పోలీసులు సదరు కోర్టు వారిని కోరడము జరిగింది. కోవెలకుంట్ల [illegible] హనుమంతు నాయక్ గారు మరియు [illegible] మల్లికార్జున రెడ్డి గారు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరచడం జరిగింది. కోర్టు [illegible] శ్రీమతి సరళ దేవి మరియు శ్రీమతి వెంకట లక్ష్మి గారు తమ వాదనలు వినిపించగా గౌరవనీయులైన కర్నూలు [illegible] శ్రీ లక్ష్మీరాజ్యం గారు విచారణ అనంతరం నేరం రుజువైనందున ముద్దాయికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష మరియు రూ,,10,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ కేసు నందు గుర్తు తెలియని ముద్దాయిని గుర్తించి, అరెస్ట్ చేసి, కోర్టు నందు సాక్ష్యాధారములతో నిరూపించి, శిక్ష పడేలా చేసిన శ్రీ పి. హనుమంత నాయక్, సిఐ, కోవెలకుంట్ల, శ్రీమతి షేక్ మౌలని, [illegible], శ్రీ పి. మల్లికార్జున రెడ్డి, యస్ ఐ. కోవెలకుంట్ల, మరియు సిబ్బంది [illegible] నాగన్న, [illegible] చాంద్ బాష, బి. మాలి, [illegible] వంశీ క్రిష్ణ, కోర్టు కానిస్టేబుల్ వీ. శ్రీనివాసులును ఉన్నతాధికారులు అభినందించడమైనది. జిల్లా పోలీసు కార్యాలయం,నంద్యాల.

## రీ సర్వేలో అలసత్వం అస్సలు వద్దు - - నూరు శాతం పూర్తి చేయాలి

: ఆర్డీఓ గ్లోరియా హెచ్చరిక



బాపట్ల ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రీ సర్వే పనులను నూరు శాతం పూర్తి చేయాలని ఆర్డీఓ గ్లోరియా స్పష్టంచేశారు. అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని రెవెన్యూ సిబ్బందిని హెచ్చరించారు.బాపట్ల పురపాలక సంఘం కౌన్సిల్ హాల్లో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహసీల్దార్ షాలిమ ఆధ్వర్యంలో వీఎల్ఓలు, రెవెన్యూ సిబ్బందితో రీ సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ సిబ్బందికి కేటాయించిన పనులను నిర్లక్ష్యం చేయకుండా గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో సర్వే ప్రక్రియ ఖచ్చితత్వంతో సాగాలని సూచించారు.ఇక కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో రీ సర్వే పురోగతిని పరిశీలించిన ఆర్డీఓ, అక్కడి పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కేటాయించిన విధుల్లో అలసత్వం వహించిన వీఆర్ఓలపై మండిపడుతూ, బాధ్యతగా పనిచేయకపోతే జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలంటే సిబ్బంది సమన్వయంతో పని చేసి రీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీఓ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం తాసిల్దార్ శ్రీదేవి తదితర అధికారులు పాల్గొన్నారు

## గుడిబండలో శివ దీక్ష స్వాముల ఇరుముడి కార్యక్రమం ఘనంగా



గుడిబండ, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 12: సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గుడిబండ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి దేవి దేవాలయంలో శివ దీక్ష స్వాముల ఇరుముడి కార్యక్రమం భక్తి శ్రద్ధలతో కనుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా నియోజ కవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్.ఎల్. ఈరలక్కప్ప పాల్గొని శివ భక్తుల ఆశీర్వాదం పొందారు.కార్యక్రమంలో శివ భక్తులు ఈరలక్కప్పని పూలమాల, శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శివునికి ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు నిర్వహించి, శ్రీశైలం మల్లికార్జున స్వామి వారికి ఇరుముడి సమర్పణ కోసం భక్తులు బయలుదేరారు. గ్రామ ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. నలభై ఒక్క రోజు దీక్షలో ఉన్న శివ స్వాములకు ముడుపులు చెల్లించి మొక్కుబడులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో శివ భక్తులు నటరాజు, పి.యస్. మంజునాథ్, కొంకల్లు గోవిందప్ప, ఈశ్వర్, నాగరాజు, నరేష్, అలాగే వైస్సార్సీపీ నాయకులు తిప్పేస్వామి, కదురప్ప, రంగప్ప, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిమల తల్లి.. మమతల గంగమ్మ

# లక్కిరెడ్డిపల్లి అనంతపురం జాతర ప్రత్యేక కథనం

రాయలసీమ ముఖద్వారాన ఆధ్యాత్మిక శోభ..

ప్రజాజ్యోతి--లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 12 : తిరుపతి గంగమ్మ తర్వాత అంతటి శక్తిస్వరూపిణిగా కొలిచే 'అనంతపురం గంగమ్మ' జాతర అంటే కేవలం ఉత్సవం కాదు, అది కోట్లాది మంది నమ్మకం. లక్కిరెడ్డిపల్లి మండలం, అన్నమయ్య జిల్లాలోని ఈ పుణ్యక్షేత్రం ఇప్పుడు భక్తజన సంద్రం కావడానికి సిద్ధమైంది. ఈ నెల 17 నుండి ప్రారంభం కానున్న ఈ వేడుకల సందర్భంగా ఆ తల్లి చారిత్రక ప్రస్థానంపై 'ప్రజాజ్యోతి' ప్రత్యేక కథనం.

కదలని కంచె కట్టెలు.. కనువిప్పు కలిగించిన తల్లి!ఈ క్షేత్రం వెలిసిన తీరు అత్యంత ఆసక్తికరం. వందల ఏళ్ల క్రితం పొలానికి కంచె వేయాలనుకున్న రైతుకు, తాను తెచ్చిన ముళ్ల కొమ్మల కట్ట (కంచె తోడుగు) ఒక చోట ఆగిపోవడం, ఎన్ని ఎద్దులతో లాగించినా అది ఇంచు కూడా కదలకపోవడం వెనుక పెద్ద దైవ రహస్యమే ఉంది. రాత్రంతా నిద్రాహారాలు మాని ప్రయత్నించిన రైతుకు, స్వప్నంలో గంగమ్మ తల్లి సాక్షాత్కరించి.. "నేను సామాన్యమైన కట్టెను కాదు, అనంతపురం నుండి వచ్చిన గంగమ్మను.. నాకు ఇక్కడే నిలయం నిర్మించు" అని ఆదేశించడం ఈ క్షేత్ర పుట్టుకకు పునాది. మరుసటి రోజు ఉదయం గ్రామస్థులంతా కలిసి పూజలు చేయగానే, అప్పటివరకు కదలని ఆ కట్టెలు సులువుగా తొలగిపోయి, అక్కడ అమ్మవారు శిలా రూపంలో దర్శనమివ్వడం భక్తులను ఇప్పటికీ అబ్బురపరుస్తుంది.




సంతాన లక్ష్మిగా.. భక్తుల కొంగు బంగారంగా..ఈ జాతరలోని మరో విశేషం 'సంతాన ప్రాప్తి'. పూర్వం చాగలగుట్టపల్లెకు చెందిన యాదవులు (గొల్లపల్లె చెల్లోళ్లు) తమకు సంతానం లేదని ఆ తల్లిని వేడుకోగా, అమ్మవారి దయతో వారికి వంశాభివృద్ధి కలిగిందని స్థల పురాణం చెబుతోంది. అందుకే నేటికీ వేలాది మంది దంపతులు సంతానం కోసం ఈ జాతరలో అమ్మవారికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకుంటారు.

జాతర వైశిష్ట్యం – భక్తుల మొక్కులుఅనంతపురం గంగమ్మ జాతరలో భక్తులు చెల్లించే మొక్కులు విలక్షణంగా ఉంటాయి. అమ్మవారి ఉగ్రరూపాన్ని శాంతింపజేస్తూ, తమను చల్లగా చూడాలని వెండి కండ్లు, కోరలను సమర్పిస్తారు.ముత్తైదువులు భక్తిశ్రద్ధలతో వండిన బోనాన్ని అమ్మవారికి నైవేద్యంగా పెట్టి మొక్కులు తీర్చుకుంటారు. రంగు రంగులతో అలంకరించిన బండ్లను ఊరేగిస్తూ గ్రామం నుండి ఆలయం వరకు రావడం జాతరకే ప్రధాన ఆకర్షణ.కేవలం లక్కిరెడ్డిపల్లి లేదా అన్నమయ్య జిల్లా వాసులే కాకుండా.. కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల నుండి, అటు కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి కూడా భక్తులు ఈ జాతర కోసం తరలివస్తారు. "అమ్మవారిని ఒక్కసారి దర్శించుకుంటే చాలు, ఏదారి పొడవునా కష్టాలు దరిచేరవు" అనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం.శివరాత్రి వెళ్లిన మరుసటి రోజు నుండే ఈ ప్రాంతం ఆధ్యాత్మిక జైత్రయాత్రకు వేదికవుతుంది. పాల్గుణ శుద్ధ పాడ్యమి నాటి నుండి జరిగే ఈ సంబరాలకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అనంతపురం గంగమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటూ.. జాతరకు తరలిరండి!

## ప్రత్తిపాడులో కార్మికుల సమ్మె జయప్రదం



కాకినాడ జిల్లా :ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రత్తిపాడు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి అల్లూరి సీతారామరాజు సెంటర్లో మానవహారం చేసి అనంతరం మెయిన్ రోడ్డు మీదగా పాత ఎమ్మార్వో ఆఫీస్ వద్ద బహిరంగ సభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగల ఈశ్వరరావు,ఈ సమ్మెకు మద్దతుగా యుటిఎఫ్ జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ ఆర్.రామలింగేశ్వరరావు,మండల గౌరవ అధ్యక్షులు జి.ఎస్ ప్రసాద్ బాబు,ప్రధాన కార్యదర్శి ఎం.వి రమణ,ఎపివిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.సత్యనారాయణ,మండల తాలూకా నాయకులు ఆర్.రాంబాబు మాట్లాడుతూ కేంద్రం బిజెపి ప్రభుత్వం కార్మికులకు తీరని అన్యాయం చేసిందని,కార్మికులకు సమస్యలు పరిష్కరించే విధంగా చట్టాలు ఉండాలని అంతే తప్పితే కార్మికుల పొట్ట కొట్టే విధానాలు కాదని ఈ సందర్భంగా వారు అన్నారు.జాతీయ కనీస వేతనం 178/-రూపాయలు నిర్ణయించడం అంటే కార్మికుల శ్రమ దోపిడీ చేయడమే అన్నారు.ఏ రంగంలో పనిచేసిన కార్మికులకైనా కనీస వేతనం 30 వేల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా అన్నారు.అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని,సొంత గనులు కేటాయించాలని,అలాగే రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి చట్టం చేయాలని,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబి-జీరాంజీ బిల్లును రద్దుచేసి 2005లోని తీసుకొచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి రోజుకి కూలి 600 రూపాయలు ఇవ్వాలని,ప్రతి కుటుంబానికి రెండు వందల రోజుల ఉపాధి కల్పించాలని సందర్భంగా అన్నారు.కార్మికుల లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ డిమాండ్లతో ఈ సమ్మె నెరవేర్చడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.బ్రిటిష్ నాటి కాలంలో పోరాడి సాధించుకున్న 8 గంటల పని చట్టాన్ని పోరాడి సాధించుకున్నామని కానీ ఈరోజు ఈ లేబర్ కోడ్స్ వల్ల 12 గంటలు చేయవలసి వస్తుందని కార్మికులకి ఎటువంటి పని భద్రత లేకుండా పోతుందని సందర్భంగా వారు అన్నారు.ఈ విధానాన్ని కూటమి ప్రభుత్వం తక్షణమే కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి లేబర్ కోడ్లు నిలుపుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పోరాటం మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు నిట్ల శ్రీను,శీరం సత్తిబాబు,పోసపల్లి రమణ ,బి.రాంబాబు,క సతీష్ కుమార్,జి.కా మేశ్వరరావు,పి.రాజు,మరియా,సిహెచ్ భవాని, జి.శ్రీవెంకటలక్ష్మి,పద్మ ,అచ్చిరాజు,జ్యోతి,అను,దుర్గ మంగ,పార్వతి,సావిత్రి,వరలక్ష్మి,అనంతలక్ష్మి పాల్గొన్నారు.

## జాతీయ వెయిట్ లిఫ్టింగ్‌లో దువ్వూరు మండలవాసి రవిశంకర్‌కు స్వర్ణ పతకం




దువ్వూరు,ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి ) మండల పరిధిలోని భీమునిపాడు గ్రామానికి చెందిన గొడ్డవీటి రవిశంకర్ జాతీయ స్థాయిలో తన సత్తా చాటారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఘజియాబాద్ జిల్లా మోదీనగర్‌లో ఈ నెల 4 నుండి 14 వరకు జరిగిన నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆయన అద్భుత ప్రదర్శన కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు.?ఈ పోటీల్లో రవిశంకర్ స్నాచ్ విభాగంలో 140 కేజీలు, క్లీన్ అండ్ జెర్క్ విభాగంలో 182 కేజీలు ఎత్తి జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. పతక ప్రదానోత్సవంలో పోటీ నిర్వాహకులు రవిశంకర్ ప్రతిభను కొనియాడుతూ గోల్డ్ మెడల్‌ను అందజేశారు.భీమునిపాడు గ్రామానికి చెందిన గొడ్డవీటి సుబ్బరాయుడు, నారాయణమ్మ దంపతుల కుమారుడైన రవిశంకర్ గతంలో కూడా అనేక పతకాలు సాధించారని గ్రామస్తులు గర్వంగా చెబుతున్నారు. రవిశంకర్ సాధించిన ఈ ఘనతతో దువ్వూరు మండల వ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. పలువురు రాజకీయ నాయకులు, మేధావులు మరియు గ్రామ ప్రజలు ఆయనను అభినందిస్తూ, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## పాండురంగ మూర్తి పరామర్శ

మాల మహానాడు నేతల సన్మానం

త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

హలుకూరు గ్రామంలో పరామర్శ




అమరాపురం, (ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12: సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మడకశిర తాలూకా మాల మహానాడు అధ్యక్షులు పాండు రంగ మూర్తి గత నెల రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిసి, మడకశిర మాల మహానాడు అధ్యక్షులు నాగరాజు , ప్రధాన కార్యదర్శి గంగాధర్ , మాజీ ప్రధానోపాధ్యాయులు మరియు న్యాయవాది వసంతప్ప ఈరోజు హలుకూరు గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.పాండురంగ మూర్తి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, నిర్లక్ష్యం చేయకుండా వైద్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయనను దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ, "పాండురంగ మూర్తి గారు త్వరగా ఆరోగ్యవంతులై మళ్లీ ప్రజాసేవలో పాల్గొనాలని మనసారా కోరుకుంటున్నాం" అని తెలిపారు .

# మహాశివరాత్రి సందర్భంగా శ్రీ కమల మల్లేశ్వర స్వామి ఆలయం వద్ద,ముందస్తుగా ఎస్.ఐ.లోకేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు..

కంబదూరు ఫిబ్రవరి 12,(ప్రజా జ్యోతి) రిపోర్టర్ ఖాన్. : కంబదూరు మండల కేంద్రం నందు ఉన్న అతి పురాతనమైన క్షేత్రం,ఎంతో శక్తివంతమైన క్షేత్రం,చుట్టూ ప్రక్కల ప్రాంతాలకి ప్రసిద్ధి గాంచిన గొప్ప చరిత్ర కలిగిన ఆలయం.శ్రీ కమల మల్లేశ్వర స్వామి దేవస్థానం.ఈ ఆలయంలో మల్లేశ్వర స్వామిగా సాక్షాత్తు ఆ మహా శివుడే ఈ ఆలయంలో స్వయంగా కొలువై ఉన్నాడని భక్తుల నమ్మకం.విశేషం ఏమనగా మాఘమాస సందర్భంగా,వచ్చే మహా శివరాత్రిలో భాగంగా జరిగే బ్రహ్మోత్సవాలలో భక్తి శ్రద్ధలతో పూజించి,ఎ0తో ఘనంగా శ్రీ కమల మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు మహోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుంది .ఇందులో భాగంగా,మహిమాన్విత చరిత్ర కలిగిన ఈ మల్లేశ్వర స్వామి ఆలయానికి దర్శనం చేసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరుగుతుంది.కావున ఈ మహోత్సవాల్లో ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా,ఇబ్బందులు



కలగకుండా,ముందస్తు జాగ్రత్తగా నేడు కంబదూరు ఎస్.ఐ. లోకేష్ ఆధ్వర్యంలో, ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆలయ ప్రాంగణంలో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా,వాహనాలు పార్కింగ్ చేయడానికి,మ రియు వచ్చి వెళ్లే భక్తులకు సౌకర్యాలు పనులు ఏర్పాటు చేసి గట్టి బందోబస్తును నిర్వహించడం జరిగింది.ఈ బందోబస్తు పట్ల మండల పోలీస్ అధికారులు ప్రజలపై చూపుతున్న శ్రద్ధ పట్ల స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,